Vol VI
No 3

24th June, 1974
(Monday)
3rd Ashadh, 1896, S E

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | 1 |
| Sl No 603—(Postponed for further Supplementaries) | |
| Written Answers to Questions. | 73 |
| (Unstarred Questions) | |
| Announcement | |
| re Time for receipt of cut-motions on the Budget for 1974-75 | 88 |
| Matter under Rule 341 | |
| re Increase in Bus Fares. | 89 |
| Calling Attention to Matters of Urgent Public Importance | |
| re Tragic death of several persons in Guntur District due to consumption of adulterated arrack | 100 |
| re Government's decision for the Voluntary surrender of surplus lands as a consequence of enforcement of Land Ceiling Act | 100 |
| re Beating of an employee of the Secretariat while in Police custody | 105 |
| Papers laid on the Table | |
| 1 Amendments to the A P Bhoodan and Gramdan Rules 1965 (G O Ms No 931, Revenue, dated 17-9-1971) | 106 |
| 2 A P Chloral Hydrate (Chloral) Rules, 1973, under A P Excise Act, 1968 | 106 |
| 3 Amendment to Rules under A P Bhoodan and Gramdan Act, 1965 (G O Ms. No 199, Revenue (B) dated 21-3 1973) | 107 |
| 4 Notification under G O. Ms No 352, General Administration (Services-A) Department, dated 4-7-1973 .. | 107 |
| 5 Amendment to A P Public Service Commission Regulations 1963 (G. O. Ms No 400, General Administration (Services-A) Department, dated 26-7-1973) | 107 |
| Papers Placed on the Table | |
| Decisions of the Business Advisory Committee of its meeting dated 21-6-1974 | 107 |
| General discussion on the Annual Financial Statement (Budget) for 1974-75 | 108 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker** Sri P Ranga Reddy

**Deputy Speaker** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1 Sri Kaza Ramanadham
2 Sri Baddam Yella Reddy
3 Smt D Indira
4 Sri M Yellappa

**Secretary :** Sri A Shanker Reddy,
B A , LL B

**Assistant Secretaries:**
1 Sri K Ramanadha Sastry
2 Sri P Ranga Rao
3 Sri E Sadasiva Reddy
4 Sri V K Viswanath
5 Sri S Purnananda Sastry
6 Sri K. Satyanarayana Rao
7. Sri R N. Sarma

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Twenty sixth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 24th June, 1974

The House met at Half-Past Eight of the Clock

(Mr Speaker Sri P Ranga Reddy in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

8 30 a m

Mr Speaker —Now the questions Mr. Krishna Reddy

Sri C. V K Rao (Kakinada) —Sir, at the outset

Mr Speaker —I have gone to the question You can raise, if there is any point, afterwards Meanwhile, the question will be answerd

Sri C V K Rao —There are Ministers with portfolios. Certain subjects have been distributed this way and that way You have made the observation some time back that this kind of thing should not be done What is the Chief Minister going to do ? Is he going to distribute this way and that way ? This is a funny way of the functioning of democracy Therefore, I am asking whether the Chief Minister has got anything to say about this kind of allocating the subjects here and there and everywhere He owes a responsibility to the House

Mr Speaker —The Chief Minister is going to answer the question now

Sri C V K Rao —What is his answer, Sir ?

శ్రీ జె వెంగళరావు (ముఖ్యమంత్రి) —తమ పర్మిషన్‌తో సుబ్బారాయుడు గారికి అలాట్ చేశాను కనుక వారు చెప్పుతారు

శ్రీ సి వి కె రావు —తమరు పర్మిషన్ ఇచ్చారని అంటున్నారు అట్లయితే తమరినే అడగవలసియుంటుంది అట్లా పర్మిషన్ ఇస్తే ఎట్లాగండి ? మీ లిబర్టీని వారు అబ్యూజ్ చేస్తున్నారు అని చెప్పవలసి వస్తుంది ఆయన క్వెశ్చన్సు ఆయననే ఆన్సర్ చేయమనండి

---

* An asterisk before the name indicates correction by the Member

## SUPPLY OF POOR QUALITY COMMODITIES IN THE FAIR PRICE SHOPS IN TWIN CITIES

600—

*4339 Q -Sri D Krishna Reddy (Narasaraopet) — Will hon the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the commodities supplied in the Fair Price Shop in the Twin Cities are poorer in quality than the commodities supplied from the Super Bazar Ration Shop Counters,

(b) whether it is also a fact that the Fair Price Shops situated in Twin Cities are not supplying 'Ravva Maida' etc to people even though the Super Bazaar Ration Shop Counters are supplying the same, and

(c) if so, the reasons therefor?

The Minister for Municipal Administration deputised for the Chief Minister (Sri Challa Subbarayudu) — (a) No Sir The scheduled commodities supplied through Fair Price Shops and Super Bazar branches are one and the same They are being issued from the same Food Corporation of India Godowns and co-operative institutions, and the quality of the commodities is generally good

(b) and (c) —Yes, Sir The wheat products are not being supplied on supply cards from Fair Price Shops run by the private dealers as the quantity available for distribution is not adequate even to meet the requirements of bulk consumers in the twin cities

*Sri A Sriramulu (Eluru) —Sir, the Minister says that the quantities are not sufficient to meet even the needs of bulk consumers So, I want to know from the Minister how ravva and maida have been supplied to the small consumers like the ordinary people?

Sri Ch Subbarayudu —It is only to meet the needs of the individual consumers, whatever is available is being issued through Super Bazaars in addition to the allotment to the bulk consumers

Sri A Sriramulu —The Minister says that it is not available for other consumers How is the distribution being made for other consumers and are the ordinary people getting ravva and maida in the City?

Sri Ch Subbarayudu -The general public are given maida, atta and ravva through the Super Bazaar and its branches

Mr Speaker —It does not give that meaning It says wheat products are not being supplied, etc as the quantity available for distribution is not adequate even to meet the requirements of bulk consumers

Sri Ch Subbarayudu —So far as identity cards are concerned, there are 4 lakhs of identity cards in the twin cities These identity cards are allotted to individual fair price shops But it is not being issued on identity cards These items are being given through the Super Bazaar and its branches

Sri A Sriramulu —On what basis is it being issued, because there is a lot of difficulty in securing ravva and maida in Hyderabad City Even we are not able to get them Therefore, I want to know from the Minister, what exactly is the procedure adopted to distribute *ravva* and *maida* to the people and how they are being supplied?

Sri Ch Subbarayudu --Basing on the allotments, they are being supplied It is not being distributed on the basis of identity cards

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) —సూపర్ బజార్‌లో ఈ స్టాకు వచ్చినప్పుడు రూ 1 98 పైసలకు అమ్ముతున్నారు మార్కెట్‌లో రూ 3 90 పైసలు అమ్ముతున్నారు ఈవిధంగా సూపర్ బజారుకు యాక్సెస్ ఉన్నవాళ్లకు రూ 1 98 పైసలకు ఇచ్చి, అక్కడ యాక్సెస్ లేనివాళ్లకు మార్కెట్‌లో 3 90 కి అమ్మడం అనేది గవర్నమెంటు పాలసీగా నిర్ణయించుకున్నారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —మిగతావాళ్లకు ఎవరికి కూడ అలాట్ చేయడం లేదండి

శ్రీ వి శ్రీకృష్ణ —ఎందుకు చేయడం లేదు ? మరి పూర్ క్లాసెస్‌కు అందజేయడానికి ఏమి ఏర్పాటుచేస్తారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —సఫిషియంట్ స్టాక్సు లేనిదానివల్ల, అలాట్‌మెంట్ లేని కారణంచేత, సూపర్ బజార్సుకు మాత్రం ఇవ్వడం జరిగింది కావలసినవారు సూపర్ బజార్సు, వాటి బ్రాంచెస్‌లోను తీసుకోవచ్చును వేరే ఏర్పాట్లుచేయడానికి వీలులేదు.

శ్రీ సి వి కె రావు —ఇప్పుడు ఈ ట్విన్ సిటీసులో ఈ కమోడిటీస్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నదని కంప్లెయింటు ఉన్నది, ఈ విషయంగురించి మంత్రిగారు ఏ షాప్సుకైనా వెళ్లి ఎక్కడైనా తనిఖీచేశారా ? చేస్తే వారి అబ్జర్వేషన్సు ఏమిటి ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —టీడైనా స్పెసిఫిక్‌గా ఫలానాచోట, ఫలానప్పుడు బాగులేదని చెప్పితే చూడవచ్చును కాని, జనరల్‌గా శాటిస్‌ఫాక్టరీగా ఉన్నది It is procured by the Food Corporation of India as per the Specifications and that is being issued by the Super Bazaar as well as the

Fair Price Shops As such, the quality is generally good If they give specific instance, then we will certainly go through them

Sri C V K Rao —The good quality is going to the black market and the rotten quality is being distributed Has he seen that ?

Sri Ch Subbarayudu —It is not so, Sir

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) — ఇప్పుడు మంత్రిగారు చెప్పారు, మైదా అవన్నీ కూడ అవెయిలబుల్ లేదని మరి ఇవన్నీ హోటల్సుకు ఎట్లా సప్లయి అవుతున్నవి ? బయట అయితే ఈ మైదా మొదలైనవి మందుకు కూడ దొరకడంలేదు కాని బ్లాకులో అయితే కావలసినంత దొరుకుతున్నది కనుక దానిని ఆపివేసి ఇవి సూపర్ బజార్సులో దొరికేటట్లు చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఈ హోటల్సుకు, ఈ బిస్కట్ మాన్యుఫాక్చరర్సుకు మొదలైనవారికి బల్క్ అలాట్‌మెంటు ఉన్నది

శ్రీ ఎ హనుమంతరావు (కొవ్వూరు) — ప్రస్తుతము ఉన్న రోజులలో, ఫుడ్ కార్పొరేషన్ గోడవున్సులో చాలా ఎక్కువ నిలువలు ఉన్నాయి, రైస్ అవి ముక్కిపోయే అవకాశాలు ఉన్నాయి మళ్లీ బాగా పంట కూడ రాబోతుంది కనుక తాత్కాలికంగా ఆ ఫుడ్ కార్పొరేషన్ గోడవున్సులో ఉన్న బియ్యపు నిలువలనుంచి తీసుకొని మన స్టేట్ గవర్నమెంటు ఇతర ప్రాంతాలకు, పల్లెటూళ్లకు అందించే అవకాశము కల్పించవచ్చు అది మంత్రిగారు పరిశీలిస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — అదే చూస్తున్నాము ప్రొక్యూర్‌మెంటు చేసినది మూడు లక్షల టన్నులు సెంట్రల్ పూల్‌లో ఉంచుకొని, it is being distributed in the entire State through Fair Price Shops and it will be continued

8 40 a m శ్రీ ఎం. నాగిరెడ్డి (గురజాల) — మంత్రిగారు సమాధానం చెబుతూ ఎక్కడైనా బాగా లేవని కంప్లెయింట్ వస్తే దానిని గురించి పరిశీలిస్తామని అంటున్నారు అసలు బాగా ఉన్నవి లేనేలేవు నూటికి 99 దాకా బాగా లేవు, మంత్రిగారు పరిశీలించి దానికి ఏమైనా చర్య తీసుకొంటారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఫుడ్ కార్పొరేషన్ స్పెసిఫికేషన్ ప్రకారం లేకపోతే రిజక్టు చేయటం జరుగుతుంది చెడు క్వాలిటీ ప్రొక్యూర్ చేయటంలేదని మనవి చేస్తున్నాను

Sri A Sreeramulu —I did not get an answer to my question at all I want to know what exactly is the total quantity that the Super Bazaar got last month, the quantity that was released to bulk consumers, the balance that was left over and how that balance was disposed of Is it for everybody that comes in the queue or is there any other method by which this is being distributed ? Because this is a scarce commodity, I understand that merchants are sending men by paying ten paise each so that they go and stand in the queues Whoever stands in the queue is getting it and the genuine consumers are not getting it That is the point and I want an answer

శ్రీ చల్లా సుబ్బారాయుడు — సూపర్ బజారులో కన్‌జూమర్స్ ఐడెంటిటీ కార్డ్ తీసుకుపోయి క్యూలో నిలబడి తీసుకోవచ్చును అయితే కొంతమంది డబ్బు ఇచ్చి పిల్లలను పంపించి తీసుకొనేదానిని గురించి సూపర్ బజార్ చెక్ చేయవలసిఉంది అంతకుమించి చేయటానికి అవకాశం లేదు సూపర్ బజార్‌కు ఎలాట్‌మెంట్ జనవరిలో మైదా 50 బాగ్స్, రవ్వ 200 బాగ్స్, ఫిబ్రవరిలో మైదా 100 బాగ్స్ రవ్వ 200 బాగ్స్, మార్చిలో మైదా 150 బాగ్స్, రవ్వ 150 బాగ్స్, ఏప్రియల్‌లో మైదా 150 బాగ్స్ రవ్వ 150 బాగ్స్, మేలో మైదా 150 బాగ్స్, రవ్వ 250 బాగ్స్ June లో Maida 116, Ravva 114 and Atta 2 6, బాగ్స్ మన్త్‌లీవైజ్ ఎలాట్ చేయటం జరిగింది In addition to this the Hyderabad Co-operative Central Trading Society is being allotted 100 to 160 bags month-wise

శ్రీ ఎ శ్రీరాములు —బల్క్ కన్‌జూమర్స్‌కు ఎంత ఇచ్చారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —నేను టోటల్ ఎలాట్‌మెంట్ చెబుతున్నాను Total allotment for Twin Cities, Maida, 8,500, Ravva 1,200, Atta 2,000 for January for February it is 8,500, 900 and 2,000 ఆ రకంగా మన్త్‌లీవైజ్ ఎలాట్ చేశారు అందులో సూపర్ బజారుకు పోను మిగిలింది bulk consumers are being allotted 17,000 Maida, 6,000 Ravva and 9,000 and odd Atta

Sri A Sreeramulu —Sir, he has confused us The whole issue is worst confounded now Previously he said 100 bags, 200 bags, 140 bags,-like this

Mr Speaker —That is for Super Bazaar

Sri A Sreeramulu —What is the figure that is being given now Sir ?

Sri Ch Subbarayudu — It is only bags, I am sorry, Sir

Sri A Sreeramulu —I want to know from the quantities that is allotted to the Super Bazaar, the quantity that is given to the bulk consumers

Sri Ch Subbarayudu —No, it is not given, Sir

Sri A Sreeramulu —This itself is misleading

Sri Ch Subbarayudu —No No This is the total allotment both for the bulk consumers and for daily consumption of householder for the twin cities

Sri A Sreeramulu The question is about Super Bazaar and not about the entire city We want to know the quantity that is received by the Super Bazaar and how it is being disposed of And the Minister said it is being given to consumers

Sri Ch Subbarayudu —No, I did not say that The allotment is made for the twin cities So also, for other districts Out of the

total quantity allotted to the State, the bulk consumers are allotted separately So far as the consumers are concerned, it is allotted through Super Bazaars That is exactly what I said

Sri C V K Rao —Mr Sreeramulu wanted the quantity that was allotted to bulk consumers and that answer is not given at all He is confusing us and confusing himself

Mr Speaker —Ultimately I am getting confused Please go to the next question, Mr Rao

### ABOLITION OF FOOD ZONES

601—

*3834 Q—Sri C V K Rao —Will hon the Chief Minister be pleased to state

(a) whether the zonal system for movement of food grains in the state is abolished , and

(b) if so, what are the reasons and whether it has improved the food position in the state ?

*Sri Ch Subbarayudu —(a) No, Sir

(b) Does not arise

శ్రీ సి వి కె రావు —ఇపుడు జోనల్ సిస్టమ్ ఎబాలిష్ చేయలేదు అలాగే ఉంది అయినా ఆహారపరిస్థితి అధ్వాన్నంగా ఉంది బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్ పరిస్థితి తీవ్రంగా ఉంది జోనల్ సిస్టమ్ ఉన్నా, లేకపోయినా జరిగేది ఒకటే అటువంటి సందర్భంలో హోర్డింగ్ లేకుండా చేయటానికి బ్లాక్ మార్కెటింగు తొలగించటానికి ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకొంటుంది

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ప్రొక్యూర్‌మెంటు ద్వారా మిల్ లేవీ, ప్రొడ్యూసర్స్ లేవీ ద్వారా ఆహార ధాన్యాలు సేకరించటం జరుగుతున్నది హోర్డింగ్ ఉంటే రిక్విజిషను చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది

శ్రీ సి వి కె రావు —జోనల్ సిస్టమ్ ముఖ్యమంత్రిగారు ఎబాలిష్ చేశామన్నారు సివిల్ సప్లయీస్ మినిస్టర్‌గారు లేదంటున్నారు

శ్రీ జె వెంగళరావు —చక్‌పోస్టులు ఎబాలిష్ చేశామని చెప్పానుగాని జోనల్ సిస్టమ్ ఎబాలిష్ చేశామని నేను చెప్పలేదు

శ్రీ ఎం నాగిరెడ్డి —ఆంధ్రప్రదేశ్ అంతను ఒకటే మండలంగా చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినట్లు పత్రికలలో వచ్చింది ఆ ప్రకటనను ముఖ్యమంత్రి గారు ఖండించలేదు ఇక్కడ ప్రశ్నకు సమాధానం ఇంకొక రూపంలో ఉంది ఒక జిల్లానుండి ఇంకొక జిల్లాకు పట్టుకుపోతే పట్టుకొంటున్నారు రాష్ట్రమంతటిని ఒకే మండలంగా చేస్తామని ప్రకటించారుకదా దానిని గురించి ముఖ్యమంత్రి గారు ఏమి సమాధానం చెబుతారు ? సదరన్ స్టేట్సు అన్నింటిని కలిపి ఒకటే జోన్‌గా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది దానికి మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకొన్నదా ?

శ్రీ జె వెంగళరావు —సదరన్ స్టేట్సును ఒకటే జోన్ చేయటానికి మేము ఎప్పుడూ అనుకూలం కాదు దానికి మేము వ్యతిరేకము అట్లా ఒకటే జోన్ చేస్తే ఇప్పటికంటె రేట్సు రెండు రేట్లు పెరుగుతాయి కాబట్టి సదరన్ స్టేట్సును ఒకటే జోన్ చేయటమును మనం డైరక్టుగా గాని, ఇండైరక్టుగా ఒప్పుకోవటం మంచిదికాదు చక్‌పోస్టులు రిమూవ్ చేశాము మిల్లర్స్ లెవీ లేవీ చేసిన తర్వాత పర్మిట్ మీద స్టేట్‌లోపల ఎక్కడకు అయినా తీసుకుపోవచ్చును

శ్రీ ఎం నాగిరెడ్డి —ముఖ్యమంత్రిగారు అదికారంలోకి రాగానే చక్‌పోస్టులు రద్దుచేయటం ద్వారా ఆహారధాన్యాల ధరలు తగ్గించటానికి మేము కృషి చేస్తామని, ధరలు తగ్గుతాయని చెప్పారు ఇంకా 5 నెలలు సీజన్ ఉండగానే హైదరాబాదులో కిలో 3 రు. పల్లెటూళ్లలో కిలో 1 75 పైలకు బియ్యం దొరుకుతున్నది అటు వంటప్పుడు వారు ఆశించిన దానికి భిన్నంగా జరిగిందా ? లేదా ? ధరలు పెరుగుతుంటే అరికట్టటానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ?

శ్రీ జె వెంగళరావు —ధరలు పెరగటానికి చక్‌పోస్టులు రిమూవ్ చేయటానికి సంబంధం లేదు ధరలు పెరగటానికి అనేక కారణాలు ఉన్నాయి చక్‌పోస్టులు రిమూవ్ చేయటం ద్వారా కన్‌జూమర్స్‌కు ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పాను, ఫ్రీ మూవ్‌మెంటు ఎలా చేయటంవల్ల కన్‌జ్యూమర్స్‌కు ఇబ్బంది లేకుండా పోతుందని చెప్పాము

శ్రీ ఎం నాగిరెడ్డి —మామూలుగా కన్‌జూమర్స్‌కు ఇబ్బంది లేకుండా చేస్తామంటే ధరలు పెరగకుండా చేస్తామని అర్థం కాదా ? ధరలు పెరగకుండా ఏమి చేస్తున్నారు ?

(No Answer)

PROCUREMENT OF FOOD GRAINS

602—

*3601 Q—Sri M Nagi Reddy —Will hon the Chief Minister be pleased to state

(a) the district wise targets fixed for the procurement of Food-grains for the year 1974—75,

(b) the district-wise procurement already made ,

(c) whether the Government are aware of the fact that the food Corporation of India are not procuring the food grains directly from the ryots ,

(d) whether the Government are aware of the fact that the agents of the Food Corporation of India are refusing to purchase Hybrid varieties of Paddy from the ryots towards levy notices and

(e) if so, the action taken by the Government ?

*Sri Ch Subbaryudu — (a & b) The district-wise details of targets fixed for 1973—74 and procurement made are furnished in the statement laid on the table The 1974—75 crop year commences from November, 1974

(c) Yes

(d) No

(e) Does not arise

[State next]

STATEMENT SHOWING THE PROCUREMENT TARGET AND ACHIEVEMENT DURING KHARIF 1973-74

*(Figures in Rice Tonnes)*

| S No | District | Target for Kharif season | | | Achievement upto 11-3-1974 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Mill levy | Paddy levy | Total | Mill levy | Paddy levy | Total |
| 1 | Adilabad | 1 000 | 2,333 | 3 333 | 1,006 | 2 134 | 3,140 |
| 2 | Hyderabad | 2 000 | 1 286 | 3 286 | 1,125 | 608 | 1,833 |
| 3 | Karimnagar | 6 000 | 5 143 | 11,143 | 3,112 | 2,402 | 5,515 |
| 4 | Khammam | 7,000 | 7,612 | 14,612 | 7,026 | 2,991 | 10 017 |
| 5 | Mahaboobnagar | 6,000 | 5,318 | 11,318 | 734 | 2,034 | 2,768 |
| 6 | Medak | 7,000 | 3 000 | 10,000 | 2,077 | 2,184 | 4,261 |
| 7 | Nalgonda | 20,000 | 18,497 | 38 497 | 12,723 | 11,581 | 24,304 |
| 8 | Nizamabad | 26,000 | 9 201 | 35,201 | 14,725 | 6 899 | 21 624 |
| 9 | Warangal | 12,000 | 6,560 | 18,560 | 12,331 | 3,444 | 15,675 |
| 10 | Anantapur | | 6,650 | 6,650 | | 1,418 | 1,418 |
| 11 | Chittoor | 500 | 1,333 | 1,833 | | 584 | 584 |
| 12 | Cuddapah | 3,000 | 2,654 | 5,654 | 1 451 | 2,185 | 3,636 |
| 13 | Kurnool | 7,500 | 8 427 | 15 927 | 4,921 | 6,476 | 11,397 |
| 14 | East Godavari | 55,000 | 29,742 | 84,742 | 31,683 | 17,855 | 49,538 |
| 15 | Guntur | 75,000 | 40, 6 | 1,15,161 | 57,009 | 15,316 | 72,325 |
| 16 | Krishna | 1,25,000 | 67 707 | 1,92,707 | 97 481 | 45,106 | 1,45,087 |
| 17 | Nellore | 13,000 | 29,039 | 42 039 | 5,548 | 3,292 | 8,840 |
| 18 | Prakasam | 6,000 | 8,000 | 14,000 | 9,346 | 3,541 | 12,887 |
| 19 | Srikakulam | 20,000 | 19,421 | 39,421 | 1,047 | 7,006 | 8,053 |
| 20 | Visakhapatnam | 5,000 | 3,333 | 8,333 | 864 | 16 | 880 |
| 21 | West Godavari | 1,50,000 | 54,308 | 2,04,308 | 73,747 | 33,075 | 1,06,822 |
| | Total | 5,47,000 | 3,29,725 | 8,76,725 | 3,38,556 | 1,70,049 | 5,08,605 |

శ్రీ ఎం. నాగిరెడ్డి :— ఇక్కడ టేబుల్ మీద పెట్టిన స్టేట్ మెంట్ లో పేడీ (paddy) లెవీ 3 లక్షల 29 వేల టన్నులు సేకరించాలని టార్గెట్ ఉంటే లక్ష 70 వేల టన్నులు మాత్రమే సేకరించినట్లు చూపించారు. ఎందువల్ల తగ్గింది ? అందుకు కారణం ఏమిటి ? తమకు అందిన లెవీ నోటీసు ప్రకారం యివ్వటానికి రైతాంగం సిద్ధంగా ఉంటే - వారినుండి ఆ రోజు ధాన్యం తీసుకోలేదు. దానికి కారణం చెబుతారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— అటువంటి సంఘటన ఎక్కడా జరగలేదు. ఇస్తామంటే తీసుకోకుండా పోయే దౌర్భాగ్యస్థితి ఎక్కడా లేదు. ప్రతి చోట తీసుకొంటున్నాము. ఏకరేజ్ బట్టి అక్కడ పండిన పంట బట్టి ఎఛీవ్ మెంటు ఉంటుంది. మిల్లర్స్ లెవీక్రింద టార్గెట్ 10 లక్షలు ప్రొక్యూర్ చేయాలనుకొంటే దానిలో అక్కడ పండిన పంట బట్టి 70 పర్సెంట్, 80 పర్సెంట్ ఎఛీవ్ మెంట్ ఉంటుంది.

8-50 a.m. శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇది తప్పుతో కూడినటువంటి సమాధానం. చాల విచారిస్తున్నాము. డి. కి. లేదు అని సమాధానం చెప్పారు. హైబ్రిడ్ ధాన్యం పండించమని ప్రోత్సాహం యిస్తే రత్న, జయ వంటి రకములు మేము యిస్తామంటే ఫుడ్ కార్పొరేషన్ తీసుకోలేము, మిల్లర్స్ కూడ తీసుకోమంటే మేము ప్రభుత్వానికి కలెక్టరులకు, తాసిల్దారులకు నోటీసు యిచ్చాము. ఆవేళ ధాన్యం యిస్తామంటే తీసుకోకుండా, తీసుకోడానికి మేము వెనుకాడడం అబద్ధం అంటే—మంత్రిగారు ప్రపంచంతో సంబంధం లెకుండా ఉన్నారని అనుకోవలసి వస్తుంది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— ఫుడ్ కార్పొరేషన్ తీసుకోవడం లేదంటే ... The District Collectors are given option to appoint agents whether they are millers or anybody and the producer's levy is being collected from them. హై యీల్డింగ్ వెరైటీ కావచ్చు, ఆర్డినరి వెరైటీ కావచ్చు యిస్తామన్నది తీసుకోలేదంటున్నారు. ఆ యిన్ఫర్మేషను సభ్యులు యిస్తే certainly, we will take action against the concerned people.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) :— నాగిరెడ్డిగారు చెప్పినదే మరొక ఉదాహరణ. నెల్లూరు జిల్లా తీసుకుంటే మొలకొలకుల వరకే ప్రొక్యూర్ చేస్తున్నారు. మిగిలినవి చేయడం లేదు, ఫర్టిలైజర్ విషయం వచ్చేటప్పటికి మొలకొలకులకు యివ్వడం లేదు. అధికారులు గ్రామాలకు వెళ్ళినప్పుడు ఆసామి లేకుండా ఉన్నప్పుడు దుర్భాషలాడడం, అసామి లేనప్పుడు బలవంతంగా ధాన్యం కొలుచుకోవడం జరుగుతోంది. కందుకూరు తాలూకా అరగాలి గ్రామంలో జరిగింది. ఈ విధంగా దుర్భాషలాడి ధాన్యం కొలుచుకొని కక్ష సాధించడం మంచిది అంటారా ? వారి సలహా ఏమిటి ?

Sri Challa Subbarayudu :—If anybody mis-behaves we do not hesitate to take action against him.

*శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :- మంత్రిగారు టేబిల్ మీద పెట్టిన సమాచారం ప్రకారం చూసినట్లయితే ప్రొడ్యూసర్ లెవి ఒక పద్ధతి అనేది లేకుండా

జరుగుతోంది పుడ్ కార్పొరేషన్ తీసుకొనేది క్వింటాల్ 109 రూపాయలు వారు తిరిగి యిచ్చేది 149 రూపాయిలు 40 రూపాయలపైన అదనమైన భారం పడు తున్నది గ్రామాలలో అసలు బియ్యం లేని పరిస్థితి యున్నది అసలు గ్రామాలలో లేకుండా మొత్తం సేకరించబడుతున్నాయి కూలి రెటు రెండు రూపాయలు గ్రామాలలో చౌక డిపోలు పెట్టే అవసరం ఉన్నది పెట్టే ఆలోచన చేస్తున్నారా? చాల గ్రామాలలో తిండిలేక అల్లాడి పోతున్నారు దానిమీద ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకొన్నది ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టె ఆలోచన యున్నది సర్ప్లస్ డిస్ట్రిక్ట్సులో కూడ పెట్టే ఆలోచన యున్నది

శ్రీ ఎం ఓంకార్ (నర్సంపేట) —గతి అసెంబ్లి ప్రొసిడింగ్ పరిశీలించి నట్లయితే ఒక విషయం చాల స్పష్టంగా యున్నది రైతుల ధాన్యం తీసుకువచ్చి రోజుల తరబడి బండ్లు అక్కడ పెట్టుకొన్నారు తీసుకోవడం లేదు మెషినరి సరిగా లేదు రైతులు వాపసు తీసుకువెళ్లారు అనే విషయం మంత్రిగారి దృష్టికి నేను స్వయంగా తీసుకువచ్చాను 50 60 మంది రైతులు తీసుకువచ్చి వాపస్ తీసుకు వెళ్లారు తాసిల్దారుకు, డిస్ట్రిక్టు రెవెన్యూ ఆఫీసరుకు రిప్రజంటు చేశాము రెండు మూడు రోజుల తరువాత కొన్ని తీసుకోబడినాయి అప్పుడు ఆ రకంగా తీసుకోకుండా వాపస్ తీసుకొన్నటువంటివి యిప్పుడు యిండ్లమీద పడి లెవి యిమ్మం టున్నారు ఆర్ సుశీలాదేవి, నర్సంపేట రామవరం, అనే ఆమెమీద కేసు పెట్ట బడింది ఇప్పటికి ఉపసంహరించుకోలేదు

శ్రీ చల్లా సుబ్బారాయుడు —కొన్నిచోట్ల తీసుకోకుండా రిజక్టు చేయబడింది స్పెసిఫిక్‌గా లేనటువంటి కారణంచేత రిజక్టు చేయబడింది స్పెసిఫిక్‌గా ఉండి తీసు కోకుండా ఉన్నటువంటి సంఘటనలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వారు చెప్పినట్లు—we will take that information and enquire into it and take necessary action

శ్రీమతి జె ఈశ్వరీబాయి —స్పెసిఫిక్ యిన్‌ఫరుమేషన్ కావాలి అంటున్నారు బాధ్యతగర మెంబరు చెపుతున్నారు దీనిపైన ఏమి ఏక్షన్ తీసుకోబోతున్నారు

శ్రీ చల్లా సుబ్బారాయుడు —న్యాయం చేయకపోతే కఠినమైన చర్య తీసుకో బడుతుంది

శ్రీ పి జనార్దనరెడ్డి (కమలాపూర్) —ప్రొక్యూర్‌మెంట్ రేట్ 85 రూపాయలు ఉంటే మార్కెట్ రేట్ 140 రూపాయలు ఉంటున్నది 60 రూపాయలు తేడా ఉన్నది ప్రొక్యూర్‌మెంట్ రేట్ రైతులకు పెంచే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —స్టేట్ గవర్నమెంట్ చేతులలో లేదు గవర్నమెంట్ ఆఫ్ యిండియా డిసైడ్ చేయవలసి యున్నది

శ్రీ కె రంగదాస్ (కొల్లాపూర్) —స్పెసిఫిక్ కేసెస్ అనేది మంత్రులకు అలవాటు అయిపోయింది లాస్టు సెషన్‌లో కూడ స్పెసిఫిక్ కేసెస్ చెప్పాము వ్రాసి యిచ్చాము లెవి చెల్లించిన వాడికి ఒక రైతు దగ్గర 60 క్వింటాల్స్ ధాన్యం

ఉంటె యిప్పటికి జప్తులో ఉంచారు అసెంబ్లి జరిగిపోయి ఎన్నాళ్లో అయింది ఈనాటివరకు విచారించలేదు డిసైడ్ చేయలేదు ఆహార ధాన్యాలు, వడ్లు రాళ్ళతో తాలుతో యిమ్మంటే యిస్తాము కాని ఫర్టిలైజర్ సక్రమంగా సప్లయి చేయించి, జప్తులు లేకుండ చేస్తే బాగా ఉంటుంది గదా ?

మిస్టర్ స్పీకర్ —బలే బాగుంటుంది

శ్రీ సి వి కె రావు —మిల్లర్స్ దగ్గర నుంచి లెవి టార్గెట్ ఫిక్స్ చేశారు ఆ లెవి టార్గెట్ ఎక్కడా కూడ సక్రమంగా తీసుకోవడంలేదు తూర్పు గోదావరి జిల్లాలో 55,000 క్వింటాల్స్ లెవి టార్గెట్ అయితే 31000 చేశారు గుంటూరులో 75 వేలు అయితే 55 వేలు కృష్ణా జిల్లాలో 125 వేలు అయితే 90 వేలు మిల్లర్ బ్లాక్ మార్కెట్ చేసుకోడానికి తగిన సరుకు వారి దగ్గర ఉంచి ప్రభుత్వం ఫిక్స్ చేసిన లెవి టార్గెట్ కూడ ఈ పద్ధతిలో వసూలు చేయడంలో ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటి ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ఒక జిల్లాలో యింత అని టార్గెట్ ఫిక్స్ చేసుకుంటాము వారు మిల్ చేసిన దానిలో సర్టెన్ పర్సంటేజ్ కొన్ని చోట్ల 50 పర్సెంట్ 75 పర్సెంట్ యివ్వవలసి యున్నది అగ్రికల్చర్ కమీషనర్ యింత అని ఫిక్స్ చేస్తారు ఆరు లక్షలు అంటే – We have achieved even by today 7½ lakhs tonnes

శ్రీ యం ఆదినారాయణరెడ్డి (కందుకూర్) — స్పెసిఫికేషన్ ప్రకారం ధాన్యం లేకపోతేఆ రైతు దగ్గర ఉండే ధాన్యం అంతా రిటర్న్ పెడుతున్నారు ఆ లెవిని రద్దు చేస్తారా ? గోధుమకు పూర్వం లెవి ఉన్న రేటు ఎంత ? ఇప్పుడు పెంచిన రేటు ఎంత ? వడ్లకు పూర్వం ఉన్న రేటు ఎంత ? ఇప్పుడు పెంచిన రేటు ఎంత ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — స్పెసిఫికేషన్ ప్రకారం లేకపోతే క్రాప్ దెబ్బతిని ఉంటే మా నోటీసుకు వస్తే ఎగ్జామిన్ చేసి రిలాక్సేషన్ యివ్వబడుతుంది రేట్స్ విషయంలో ఫిగర్స్ లేవు

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) ప్రొక్యూర్ చేస్తున్న ఏజెంట్, 65 రూపాయలు ధర నిర్ణయం చేస్తే తాలు ఉన్నదని, రాళ్ళు ఉన్నాయని ఎంత నష్టం వస్తుందో యావరేజ్ మీద ఆ నష్టం నిర్ణయించి ధర తగ్గించి రైతు మీద విధిస్తున్నారు ఆ కట్ ఏజెంటుకు చెందుతుందా ? రైతుకు చెందుతుందా ? ప్రభుత్వానికి చెందుతుందా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —మట్టి మొదలైనదంతా ఉన్నప్పుడు ప్రొడ్యూసర్స్‌కు అప్లయి అవుతుందా, మిల్లర్స్‌కు అప్లయి అవుతుందా, ఎవరికి చెందుతున్నటువంటిది కాదు వారు యిచ్చేటటువంటిది వారే భరించుకోవలసి వస్తుంది కనుక ఎవరికి చెందుతుందనే విషయం కాదు

9 00 a m శ్రీ యం నాగిరెడ్డి -అప్పుడేమో తీసుకోలేదు ఇప్పుడు మిల్లర్సును వెంటబెట్టుకుని రెవిన్యూ అధికారులు గ్రామాలపైబడి వసూలు చేస్తున్నారు అట్లా వసూలుచేయడం అక్రమం, అది అట్లా వుండగా, ఆ ధాన్యాన్ని ఎక్కడికో తీసుకువెడుతున్నారుగాని

ఆ గ్రామాలలో ప్రొక్యూర్ చేసిన ధాన్యం అక్కడ సగం ధాన్యమైనా పేదవారికి పంచ దానికి వుంచకుండా మొత్తం మేము తీసుకుపెడతాం అంటున్నారు. నేను స్పెసిఫిక్‌గా చెబుతాను మంత్రిగారు గనక విచారణకు ముందుకువస్తే, నేను విచారణకు నిలబడతాను దాచేపల్లి, రాలపాడు సడికూడె, యిరికేపల్లి ఈ నాలుగు గ్రామాల పేర్లు ముందు వ్రాసుకోమనండి నేను రుజువు చేస్తాను అందుచేత యిప్పుడు ప్రభుత్వం ఎట్లా ప్రొక్యూర్‌మెంట్ చేయాలనుకుంటున్నది? భూస్వాములదగ్గర వున్న ధాన్యం ఏ గ్రామాలలో అయితే ప్రొక్యూర్ చేస్తారో అక్కడ ఆ గ్రామాలలోని పేదలకు పంచ దానికి ఏ పర్సంటేజిలో వుంచుతారు? అక్కడే ఏమైనా వుంచుతారా?

శ్రీ జె వెంగళరావు —ఇప్పుడు ప్రొక్యూర్ చేసిన ధాన్యమంతా ఆ డిస్ట్రిక్టులోనే, సపరేట్ బఫర్‌గా వుంచి, ఆ ధాన్యాన్ని అక్కడ ఫెయిర్ ప్రయిస్ షాప్స్‌కు యఫ్ సి ఐ రేటు ప్రకారంగా అక్కడే మిల్లర్సుద్వారా యిప్పిస్తున్నాం అందుల్ల ఆ జిల్లాలో ఫెయిర్ ప్రయిస్ షాప్స్ పెట్టడానికి, ఆ స్టాక్సు పంపించడం జరుగుతున్నది

శ్రీ యం నాగిరెడ్డి —ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఎప్పటినుంచి పెడతారు?

శ్రీ జె వెంగళరావు —ఈ నెలనుంచే పెడుతున్నారు

శ్రీ వి శ్రీకృష్ణ —ఏడున్నర లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశారు ఇంకో 50 వేల టన్నులు మళ్లీ దాళవాలో చేస్తారు అంటున్నారు ఈ ఎనిమిది లక్షలటన్నులు చీప్ గ్రెయిన్ షాప్సుద్వారా విలేజెస్‌లో ట్విన్ సిటీస్‌లో, వైజాక్ యితర డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సు టౌన్స్‌లో ప్రజలకు సంసమైన ధరకు అందజేయడానికి ఎంత రిక్వైర్‌మెంట్ కావాలని ప్రభుత్వం అంచనా?

శ్రీ జె వెంగళరావు —ఈ నాలుగు నెలలు మనకు లీన్‌మన్త్స్—జూలై ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, ఈనాలుగు నెలలకూ సరిపడా స్టాక్సు వున్నాయి నాలుగు నెలలకూ సరిపడా స్టాక్సు రిలీజ్ చేయడానికి ఆర్డర్సు యిచ్చాము ఎక్కడ అవసరమైతే అక్కడ ఫెయిర్ ప్రైస్ షాప్స్—యిప్పుడు ఉదాహరణకు—వెస్టు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో, డెల్టాస్‌లోకూడా వున్నవి హోర్డింగ్‌కూడా చాల ఎక్కువగా వున్నది రైతులదగ్గర కొన్నివేల క్వింటాల్సు వున్నాయి అటువంటిచోట్లకూడా రిక్విజిషన్ తీసుకుని అక్కడ ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టడానికి గవర్నమెంటు ప్రయత్నం చేస్తుంది

శ్రీ వి శ్రీకృష్ణ —నేను అడిగిన ప్రశ్న — ఈ నాలుగు నెలల లీన్ మన్త్స్ అయినా, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా ఫంక్షన్ చేయాలంటే మన రిక్వయిర్‌మెంట్ ఎంతో అంచనా వుందా?

శ్రీ జె వెంగళరావు —అంచనా వుంది సరిపోతుంది

## RAIDING OF GODWNS AT GUNDUGOLANU VILLAGE

603—

* 4056 Q —Sarvasri A Sreeramulu, V Srikrishna and Vanka Sathyanarayana —Will hon the Chief Minister be pleased to state

(a) whether the officials of the Vigilance Cell raided recently the godowns of Sri Laksminarasimharaju and others at Gundugolanu village of Eluru taluk ,

(b) if so, the quantity of paddy and rice seized ,

(c) the action taken against the hoarders , and

(d) whether it is a fact that the Special Revenue Inspector who gave information about this hoarding has been transfered as a measure of punishment?

Sri Ch Subbarayudu —

(a) Yes, Sir

(b) 4712 Quintals

(c) Three partners of the firm who were present at the time of the search were arrested and later released on bail Proceedings before the District Revenue Officer for confiscation of the seized goods for violation of the Food Grains Dealers Licensing Order have been completed The seized goods were released and the security deposit of Rs 500/- was forfeited

(d) No Sir His transfer was in the normal course

*Sri A Sreeramulu —4712 quintals of paddy was seized and the Minister has stated that proceedings have been launched and a case has been filed before the District Revenue Officer What is the result ? What is the action taken by the District Revenue Officer in the case filed before him ? How was it that such a huge quantity was released on a security of Rs 500-?

Sri Challa Subbarayudu —He is a licensed dealer As such he is entitled to have those stocks He sold it to three mills in Tadepalligudem in contravention of Food Grains Dealers Act Action was taken and his deposit was forfeited

Sri A Sreeramulu —Two points are there. One is that there is a clear contravention of the Foodgrains Dealers Licensing Order, because 5000 quintals were held by these gentlemen The Minister himself stated that these people explained that the stocks do not belong to them I want to know what exactly is the explanation offered by these people who held the stocks The second point is that the Inspector was not transferred for that reason It is not correct The Revenue Inspector went from pillar to the post i e , even to the Tahsildar even to the R D O Nobody took any action Finally he went to the Superintendent of Police and through the S P , vigilence was informed He was posted as a Despatching Clerk We want confirmation because it is not a correct answer that he is not transferred He was certainly transferred and posted as a Despatching Clerk.

Sri Challa Subbarayudu —Not only for him, but, after the procurement operations were over, even for others also retrenchment has taken place As such others are also affected and he is one amongst them

Sri A Sreeramulu —It is a totally wrong answer There was no retrenchment and he was not covered by retrenchment at all It is a highly misleading answer

శ్రీ వి శ్రీకృష్ణ —ఈ కాంట్రవెన్షన్ ఆఫ్ ఫుడ్ గ్రెయిన్స్ కంట్రోల్స్ ఆర్డర్ గురించి ఒప్పుకున్నారు మళ్లీ ఒకప్రక్కన ఆయనకు లైసెన్సు వుంది, హియీజ్ ఎంటైటిల్డ్ టు సెండ్ దీజ్ స్టాక్సు టు అదర్ మిల్స్ అంటున్నారు ఈ రెంటిలో ఏది కరెక్టు ? శ్రీరాములు గారు వేసిన ప్రశ్న ప్రకారం, అయిదువేల క్వింటాల్స్ వున్న పాడీపైన రు 500 లు తీసుకుని ఎట్లా వదిలిపెట్టారు ?

Mr Speaker —అది కాదు I am also a little confused I will tell you After search they were seized Proceedings before the District Revnnue Officer for confiscation of the seized goods for violation of the Foodgrains Dealers Licensing order have been completed Then the seized goods were released When they were meant for confiscation why were they released ?

Sri V Srikrishna —Why were they released ?

Sri Challa Subbarayudu ,—As per the information available to me, the stocks, as per their sale bills, were sold to three mills at Tadepalligudem The bills were there The stock was with these people in their godowns They were checked up at Tadepalligudem also

Sri V Srikrishna — That is not a satisfactory answer They were seized because they have violated the Foodgrains Control Order At the same time they were released The question is why they were seized and why they were released When they were seized because of contravention, why were they released ?

Sri Challa Subbarayudu —The stocks were with the concerned people But when records were checked ap, thre are sale bills with these people That was verified The concerned mills at Tadepalligudem did not enter these stocks These people have evidently sold

Sri V Srikrishna ,—This is a case for investigation They have violated the orders At the same time, a person was victimised for detecting the person responsidle for blackmarketing This is a clear case for investigation The Chief Minister should intervene and tell us something in this matter

శ్రీ ఎ శ్రీరాములు — మీరు అడిగిన ప్రశ్నకు అన్సర్ రాలేదు కాన్ఫిస్కేషన్ ప్రొసీడింగ్స్ డి ఆర్ ఒ ముందు ఫైల్ చేశారు కాన్ఫికేషన్ ప్రొసీడింగ్స్ ఫైల్ చేసి స్టాక్స్ ఎట్లా రిలీజ్ చేశారు ? అది చాలా పెర్టినెంట్ పాయింట్ ఆ పాయింట్ కు అన్సర్ రావాలి కాన్ఫిస్కేషన్ ప్రొసీడింగ్స్ డి ఆర్ ఒ ఎదుట ఫైల్ చేసిన తరువాత రిలీజ్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? ఆ స్టాక్సు ఎందుకు కాన్ఫిస్కేట్ చేయలేదు ? అందులో ఏమి జరిగింది గూడుపుఠాణి ?

Sri Challa Subbarayudu —I don't have the necessary information We will probe into the matter and then take necessary action

Sri A Sreeramlu —The hon Minister is not conversant with this subject He has been temporarily asked to answer this question in the Assembly If he is looking into the files everyday, he will be in a position to give a satisfactory reply This adhoc arrangement is no good It is not the way the Minister should come to the House and plead inability to answer the question It is a very pertinent question When the proceedings for confiscating the stocks were launched, where was the need for the D R O, or the Government to release the stock ?

Sri C V K Rao —He had violated the law and the stock was seized He was also fined There is some 'golemal' in this thing Kindly permit some discussion on this

శ్రీ జె వెంగళరావు — ఈ ప్రశ్నమీద నేను పూర్తి సమాచారం తెప్పించి తరువాత చెబుతాను

Mr Speaker —I will take up the question later

Sri A Sriramulu —That has to be checked up

శ్రీ జె వెంగళరావు —అట్లా ఏదైనా అన్యాయం జరిగితే తప్పకుండా చూస్తాము

(Question postponed for futher Supplementaries)

SPOT ENQUIRY IN THE CASE OF BLACK-MARKETING OF ESSENTIAL COMMODITIES

604—

*3827 Q—Sri M Nagi Reddy —Will the hon Chief Minister be pleased to state

(a) whether the Government propose to introduce a Bill making provision to conduct spot enquiry and convict the hoarders, black-marketeers and illegal transporters of food grains, chemical fertilizers and other essential commodities in our State as is done in Uttar Pradesh, and

(b) if so, when the Bill will be introduced ?

*Sri Challa Subbarayudu —

(a) No, Sir

(b) Does not arise

శ్రీ ఎం. నాగిరెడ్డి —స్పాట్ ఎంక్వయిరీ కండక్ట్ చేయడానికిలేదు అంటున్నారు లారీలలో సరుకు దొంగరవాణా అవుతుంటే అవి పట్టుకున్నప్పుడు వెంటనే పంపిణీ చేయడం కాకుండా కాన్ఫిస్కేట్ చేసి ఎక్కడో పెదతాము అంటే యీలోపున

పోలీసువారికి లంచాలు బాక్ డేట్ వెసి బిల్లులు వ్రాసుకోవడం జరుగుతోంది ఈ కాన్ఫిస్కేషను పద్ధతివలన ప్రయోజనం ఉండడంలేదు కాబట్టి వెంటనే చర్య తీసుకొనే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — మనకు ఎసెన్షియల్ కమ్మోడిటీస్ యాక్టు ఉన్నది దాని ప్రకారం — కాన్ఫిస్కేటు చేసిన తరువాతనే ఏమైనా చర్య తీసుకో డానికి అధికారమున్నది కాన్ఫిస్కేటు చెయకుండా వేరే ఏమీ చేయడానికిలేదు

శ్రీ ఎం నాగిరెడ్డి — క్రిందటి సంవత్సరం డీహోర్డింగ్ కాంపెయిన్ జరిగి నప్పుడు మేము పది లారీల ఎరువులను పట్టుకున్నాము కానీ పోలీసు డి ఆర్ ఒ, డి ఎ ఒ — వీరందరికి ఎంక్వయిరీ అయ్యేటప్పటికి బాక్ డేట్ వేసి సంతకాలు సృష్టించుకొని వారివి వారికి యిచ్చేశాము అనడం జరిగింది దీనివల్ల దొంగ సరుకు రవాణా జరగకుండా ప్రజలు ప్రభుత్వానికి సహాయపడాలంటే వీలులేకుండా ఉన్నది అందువల్ల సరుకు పట్టుకోగానే వారి దగ్గర సరైన రికార్డు లేకపోతే వెంటనే కేసు పెడతారా ? లైము యిచ్చి వారు దొంగరసీదులు సృష్టించుకోడానికి వీలులెకుండా చేస్తారా ?

శ్రీ జె వెంగళరావు — కోర్టుకు వెళ్ళడం, విచారణ జరగడం — ఈ ప్రొసీజరు అంతా కావాలికదా పట్టుకోవడంకూడా తప్పు అని కేసులు పెట్టి తరువాత విత్‌డ్రా చేయడంకూడా జరిగింది, అదంతా ఎందుకు ? కోర్టుల విచారణ జరగవలసిందే

శ్రీ సి వి కె రావు — విజిలెన్సు సెల్ యీ హోర్డర్సుమీద, బ్లాకు మార్కెటీర్సుమీద, ఇల్లీగల్ ట్రాన్సుపోర్టుమీద శాంప్లింగ్ బెసిస్‌లో కేసులు పెట్టడం జరుగుతున్నది దీనివల్ల కేసులు ఎక్కువవుతున్నాయేగాని తగ్గడంలేదు అందువల్ల స్పాట్ ఎంక్వయిరీవేసి చర్యలు తీసుకుంటే వారిలో కొంత భయభక్తులేర్పడి యిది అదుపులోనికి రావడానికి అవకాశమేర్పడుతుంది స్పాట్ ఎంక్వయిరీ కాకపోతే — బాక్‌డోర్ ఎంక్వయిరీ చేస్తారా ? అదే ప్రభుత్వానికి అలవాటా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఎంక్వయిరీ చేయడానికి డి ఆర్ ఒ కు అధికార మున్నది D R O is the competent local authority of judicial authority Nothing can be taken without his disposal

శ్రీ వి శ్రీకృష్ణ — దొంగరవాణా జరిగేటప్పుడు పట్టుబడితే రికార్డ్సు టాంపర్ చేయడానికి వీలుగా యీ బ్లాక్‌మార్కెటీర్సు వ్రాసిపెట్టుకుంటారు పట్టుకున్న తరువాత కొంత లైము తీసుకొని పోలీసువారు వీరూ కాల్యూడ్ అయి కేసులు లేకుండా చేసుకొంటున్నారు ఇదే పద్ధతి అయితేమాత్రం ఎవరు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ ఒక్క కేసుకూడా బయటకు రాదు అందువల్ల వారికి లైము యివ్వకుండా, స్పాట్ ఎంక్వయిరీ పెట్టించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఒక కేసు జరిగిన తరువాత ఇన్వెస్టిగేషను, ఎంక్వయిరీ లేకుండా డిక్టేటోరియల్‌గా చేయడానికి ఎట్లా వీలవుతుంది We are going by certain Act and Statute

Sri V Srikrishna — I will personally narrate one incident Four lorries of fertilisers were seiz d in Guntur I was there I was

personally present on the spot We handed them over to the Circle Inspector He drove the vehicles to the Police Station పోలీసు స్టేషనుకు వెళ్ళిన తరువాత — మేము బయట చాలామందిని కాపలా పెట్టాము గ్రెయిన్ ఎక్స్చేంజిగు ఆఫీసరు డి ఆర్ ఒ అగ్రికల్చరు డిపార్టుమెంటు వారు — వీరందరితో నేను ఫోనుమీద కాంటాక్టులో ఉన్నాను నేను అక్కడ వుండగానే ఒక లారీకి రికార్డ్సు దొరికాయి, పాస్‌బుక్సు లేవు ఒకటి పట్టుకున్నాము, కేసు లాంచ్ చేయబోతున్నాము అని చెప్పారు నేను రేపల్లెకు కాంపు వెడుతున్నాను స్టాక్సు సీజ్ చేసి పెడుతున్నాము అని నాకు ఫోనులో చెప్పి ఆయన కాంపుకు వెళ్ళకుండా రెండున్నర — మూడు రోజుల టైము తీసుకొని పట్టుబడిన వారిమీద ఏమీ కేసు లేకుండా వెళ్ళిపోనివ్వడం జరిగింది కేసు మాఫీ అయిపోయింది ఇది గుంటూరులో నా కళ్ళ ఎదుట జరిగిన విషయం దీనిని గురించి ఏమి చెబుతారు ?

శ్రీ జె వెంగళరావు — విచారిస్తాము

శ్రీ ఎ శ్రీరాములు — సెంట్రలు గవర్నమెంటు వారు యీ హోర్డర్సు, బ్లాక్ మార్కెటీర్సుపై సమ్మరీ ట్రయల్‌కు గాను ఒక ఆర్డినెన్సు జారీ చేశారు దాని యింపాక్టు మన ప్రభుత్వం వారు స్టడీ చేశారా ? ఇటువంటి కేసులు ఆ ఆర్డినెన్సు క్రిందకు వస్తాయేమో ఆలోచిస్తారా ? I am convinced that the Ordinance covers this particular case also The Central Government had introduced this Why not the State Government also adopt the same measure to avoid certain complications ?

శ్రీ జె వెంగళరావు — పరిశీలన చేస్తాము దానిని మనం కూడా ఉపయోగించుకోడానికి వీలవుతుందేమో చూస్తాము

## CASES UNDER FOOD OFFENCES

605—

*3327 Q —Smt J Eshwari Bai —Will hon the Chief Minister be pleased to state

(a) the number of persons arrested charge-sheeted and sentenced for food offences like black-marketing and smuggling during the year 1973 and how many of them were detained under MISA ,

(b) how many of them were released by the orders of the Government and what are their names ,

(c) how many are still under detention and where are they lodged ?

Sri Challa Subbarayudu —

| | |
|---|---|
| (a) Persons arrested | 2,737 |
| Persons chargesheeted | 288 |
| Persons convicted | 219 |
| Detained under MISA | 36 |

(b) 22, A list of persons released by Government, Advisory Board, High Court or whose detension was revoked by Government is placed on the table of the House

(c) Two 2 -at Central Jail Warangal

Statement showing the names of the persons detained/ released under MISA

| Sl No | Name of the persons | District | Authority by whom released |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1 | P Venkataraju | East Godavari | Government |
| 2 | P Subba Rao | Visakhapatnam | Government |
| 3 | P Motilal | Hyderabad | Government |
| 4 | G Venkatesam | Hyderabad | Government |
| 5 | P V Subba Rao | Krishna | Advisory Board |
| 6 | V Veerachari | Ananthapur | Advisory Board |
| 7 | Bankatlal | Nizamabad | High Court |
| 8 | Mahboob | Nizamabad | Government |
| 9 | Mamidi Bajanna | Nizamabad | Government |
| 10 | V K Subramanyam | Chittoor | Government |
| 11 | P Krishna Murthy | Chittoor | Government |
| 12 | V R Rama Murthy | Not apprehended | Order revoked |
| 13 | P Subramaniyam Chetty | Chittoor | Advisory Board |
| 14 | P Ramachandra Chetty | Chittoor | Government |
| 15 | O Gopal Krishna | Chittoor | Advisory Board |
| 16 | V K Satyanarayana | Chittoor | Advisory Board |
| 17 | Pandurangiah Chetty | Chittoor Absconding | Order revoked |
| 18 | Champalal | Hyderabad | Government |
| 19 | Mirangi | Hyderabad | Government |
| 20 | R K , Sarma | Hyderabad | Government |
| 21 | S D Vyasa | Hyderabad | Government |
| 22 | Zainullabuddin Khan | Hyderabad | Government |
| 23 | A Vithal | Medak | Government |
| 24 | D Pitchaiah | Nalgonda | Government |
| 25 | G Ramanna | Warangal | Government |
| 26 | P Krishnamurthy | Warangal | Advisory Board |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 27 | P Laxminarayana | Warangal | Government |
| 28 | Karmalli Khan | Hyderabad | Government |
| 29 | Y Marri Reddi | Warangal | Government |
| 30 | Gunda Ramanna | Warangal | |
| 31 | K Markandaiah | Warangal | |
| 32 | D Venkateshwarloo | Ongole | Advisory Board |
| 33 | D Ramaiah | Ongole | Advisory Board |
| 34 | P Sudershan Reddy | Warangal | Government |
| 35 | K V Narasimha Rao | Warangal | Government |
| 36 | D Venkateshwara Rao | Warangal | Advisory Board |

శ్రీమతి జె ఈశ్వరీబాయి — దొంగ రవాణా చేసినవారిని పట్టుకొని వదిలి పెట్టేస్తున్నారు — కోర్టులలో ఏమవుతుందో కాని రివల్యూషనరీ రైటప్సు పట్టుకొని జైల్లో పెడుతున్నారు ఓపెన్‌గా వారు దొంగరవాణా చేస్తున్నప్పుడు వదిలి వెయడానికి కారణం ఏమిటి ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఎడ్వయిజరీ బోర్డు కొన్ని చేసింది కోర్టులు కొన్ని చేశాయి 22 కేసుల విషయంలో మాత్రం గవర్నమెంటు చేసింది ప్రాసెక్యూషను లీగల్ ప్రొసీడింగ్సు కూడా సాగుతూ ఉంటాయి

శ్రీ ఎన్ అమరనాథరెడ్డి (వాయల్పాడు) — చిత్తూరు జిల్లాలో 7 మందిని ఎం ఐ ఎన్ ఎ. క్రింద అరెస్టు చేసిన తరువాత వారిలో నాలుగుమందిని ఎడ్వయిజరీ బోర్డు విడుదల చేయడం జరిగింది ముగ్గురిని ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది ఎబ్స్కాండ్‌లో వున్నవారిపైనకూడా — ఒకరిమీద కేసు రివోక్ చేసిన సందర్భం ఒకటి తెలియపర్చడం జరిగింది నేరారోపణ లేకుండా ప్రభుత్వం అరెస్టు చేయదు కదా అరెస్టు చేసిన తరువాత విడుదల చేయడానికిగల బలమైన కారణాలేమిటి?

శ్రీ జె వెంగళరావు — ఆయా కేసులలో పరిస్థితులను బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది

శ్రీ ఎన్ అమరనాథరెడ్డి — 17 ఏ ఐటములో వున్నదానిని గురించి — ఎబ్స్కాండింగ్ ఆర్డరును కూడా రివోక్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఏమి వచ్చింది?

శ్రీ జె వెంగళరావు — కేసునుబట్టి, సందర్భాన్ని బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది

శ్రీ ఎన్ అమరనాథరెడ్డి — బ్లాక్‌మార్కెటీర్సును రిలీజు చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఏమి వచ్చింది?

శ్రీ జె వెంగళరావు —పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకొనే అధికారం ప్రభుత్వానికి వున్నది అవసరం వచ్చినప్పుడు అరెస్టు చేయడానికీ, లేనప్పుడు విడుదల చేయడానికి కూడా ప్రభుత్వానికి అధికారమున్నది

శ్రీ ఎన్ అమరనాధరెడ్డి —బలమైన కారణాలుంటేనే అధికారులు వారిని అరెస్టు చేయడం జరుగుతుంది వారు అరెస్టు చేసిన తరువాత పైన ప్రభుత్వంవారు వారిని విడుదల చేస్తే క్రింది అధికారులు సరిగా పని చేయలేకుండాపోవడం — బ్లాక్ మార్కెటీర్సును ప్రభుత్వం ప్రోత్సాహం చేసినట్లవుతోందనే భావం కూడా కలుగుతోంది ఎబ్స్కాండింగులో వున్నప్పుడుకూడా యిట్లా రివోక్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ప్రభుత్వానికి?

శ్రీ జె వెంగళరావు —అక్కడ వున్న పరిస్థితులను బట్టి కలెక్టరులు అరెస్టు చేసి వుంటారు రెండుమూడు నెలల తరువాత వారిని అరెస్టులో ఉంచవలసిన పరిస్థితులు లేవని ప్రభుత్వ దృష్టికి వచ్చి వారికి విడుదల చేయవచ్చు ప్రభుత్వానికి పరిస్థితులనుబట్టి చేసే అధికారమున్నది

(a) Provision of facilities to tourists including construction of Tourist Bungalows or Guest Houses is considered by the Government depending upon the importance of any place in the State as a place of tourist importance and depending upon the availability of resources As regards Hotels, the State Government or the Central Government are not directly concerned with construction of Hotels for Tourists which is looked after by the India Tourism Development Corporation or private enterprise whose applications for assistance in the shape of loans are recommended by the State Tourism Department to the Government of India Department of Tourism

(b) No, Sir

(c) Does not arise

## ANNOUNCEMENT

9-50 a m. re TIME FOR RECEIPT OF CUT-MOTIONS OF THE BUDGET 1974-75

Mr Speaker —I am to announce to the House that Cut motions for the Budget for the year 1974 75 will be received upto 3 00 P M on 27th June, 1974

శ్రీ వి శ్రీకృష్ణ —29 వ తేదీవరకూ టైమ్ ఇవ్వండి

శ్రీ జె వెంగళరావు —29 వ తేదీన రిప్లయి ఇవ్వాలి కట్ మోషన్స్ ఇవ్వటానికి 29 వరకూ సమయం యిస్తే సమాధానం ఎలా చెప్పాలి.

శ్రీ వి శ్రీకృష్ణ -డిమాండ్స్‌పై కట్ మోషన్స్ వచ్చినప్పుడు ఆ మంత్రులు సమాధానం చెప్పవచ్చు

శ్రీ జె వెంగళరావు —అటువంటప్పుడు డిమాండ్స్‌కే కట్ మోషన్స్ ఇస్తే సమాధానం క్లియర్‌గా వస్తుందికదా

Mr Speaker.—There is a clear rule

"Notice of motions under sub-rule (2) should reach the Secretary of the Assembly not later than 3 p m on the fourth day of the general discussion of the Budget" I have given four days. Now that is over

## MATTER UNDER RULE 341

### re INCREASE IN BUS FARES

శ్రీ సి వి కె రావు —అధ్యక్షా, ఇప్పుడు బస్ ఫేర్స్ అక్రమంగా అధికం చేసినందుకు ఈ విషయాన్ని రూల్ 341 క్రింద మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను 1972 లో బస్ రేట్స్ పెంచారు ప్రజలు చాల బాధలకు గురి అయ్యారు ఒక ప్రక్క శాసన సభ సమావేశాలు జరుగుతూ వుండగా శాసన సభకు తెలుపకుండా ఈ విధంగా బస్ రేట్స్ పెంచి ప్రజానీకాన్ని సంక్షోభంలో పడవేయడం ఘోరమైన విషయం ఇలా పెంచడంవల్ల సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రజలనుంచి వసూలు చేయటానికి పూనుకుంటున్నారు దీనికి కారణం ట్రాన్స్‌పోర్టు ఖర్చులు పెరిగాయి స్పేర్ పార్ట్స్ ధరలు పెరిగాయి అని చెబుతున్నారు అది వాస్తవం కావచ్చు. కాని ధరలు ఒక్క ప్రభుత్వానికే పెంగలేదు ప్రజలకు కూడా పెరిగాయి ఒక్కసారిగా పెంచడంవల్ల ఆ రోజు సరిగ్గా పదిహేను పైసలు తీసుకువెళ్ళిన పిల్లలు స్కూల్స్‌కు పోకుండా తిరిగివచ్చారు ఒకప్రక్క శాసనసభ సమావేశాలు జరుగుతూవుండగా ఇంత నిరంకుశంగా పెంచడం మంచిది కాదని మనవిచేస్తున్నాను పత్రికలలో వస్తున్న వార్తలు చూస్తుంటే విద్యార్థులు బ్రహ్మాండమైన ఆందోళన లేవదీస్తున్నారు ప్రభుత్వం అవలంబిస్తున్న తెలివితక్కువ పనులవల్ల విద్యార్థులలో అలజడి బయలుదేరింది విద్యార్థులకు హెచ్చించడంలేదని చెబుతున్నారు అటువంటప్పుడు మిగిలినవారికి మాత్రం ఎందుకు హెచ్చించాలి? ఇలా బస్సు రేట్స్ పెంచడంవల్ల ప్రజానీకం చాలా ఇబ్బందులకు గురి అవుతుంది కనుక ప్రభుత్వం దీనిని తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను అలాగే ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఎన్ని బస్సులు మార్కెటులోకి విడుదల చేస్తున్నారు ఎంత ఖర్చు అవుతున్నది ఎంత ఆదాయం వస్తున్నది అనే వివరాలు కూడా ఈ సమావేశాలు ముగిసేలోపు మాకు అందజేయాలని కోరుతూ ప్రభుత్వం తన నిరంకుశ ధోరణిని విడనాడి పెంచిన రేట్లను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

శ్రీ ఎ శ్రీరాములు —అధ్యక్షా, నేను కాల్ ఎటెన్షన్ నోటీసు ఈ సబ్జక్ట్‌పై ఇచ్చాను కనుక నాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి

శ్రీమతి జె ఈశ్వరీబాయి —నేను కూడా కాలెటెన్షన్ ఇచ్చాను మాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి

శ్రీ ఎ శ్రీరాములు —ఇది చాలా ముఖ్యమైన సమస్య మీరు 341 ఎలౌ చేశారు మమ్మల్ని కూడ మాట్లాడనివ్వండి

Mr Speaker —You have ample scope to raise this matter in your speeches Now let us see what the Government will say and then you can come forward with some other thing Since your names are not there, I cannot allow ఈ రోజు ఉదయం ఇస్తే అప్పుడే ఎట్లా వస్తుంది? May be, I have not seen your Call Attention notices so far

Sri A Sreeramulu —To-morrow, it may not come since the Minister will be making a statement now Atleast we may be permitted to seek clarifications on this after the Minister's statement

Mr Speaker —I cannot violate the rules If I permit you now, I will have to permit other Members later

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి —నేను రూలు 341 క్రింద నోటీసు ఇచ్చాను

మిస్టర్ స్పీకర్ —మీరు మాట్లాడండి I am permitting you Mr Reddy Please proceed

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా, ఆర్ టి సి కి నష్టం వస్తున్నది కాబట్టి బస్ రేట్స్ పెంచామని చెబుతున్నారు ఆర్ టి సి కి ఎందుకు నష్టం వస్తున్నదంటే మిస్ మేనేజ్‌మెంటు వల్ల. స్పేర్‌పార్ట్స్ లేకపోవడం వల్ల బస్సులు నిలబడిపోతున్నాయని చెబుతున్నారు మేనేజిమెంటు సరిగా లేదు ఫ్రాడ్ విపరీతంగా జరుగుతున్నది స్పేర్ పార్ట్స్ ఓపెన్ మార్కెట్‌లో కొనడానికి ఆర్ టి సి ఉద్యోగులకు అవకాశం ఇచ్చారు దానివల్ల హెచ్చు ఫ్రాడ్ జరగడానికి అవకాశం ఏర్పడింది ఉద్యోగుల మిస్ మేనేజిమెంటు వల్ల ప్రజలు హెచ్చు పన్నులు భరించవలసివస్తున్నది ప్రతి ఆరు నెలలకు పెంచుకొంటూ పోతే ప్రజలు ఆందోళన చేయకుండా ఎలా వుంటారు? ఎవరో చేసే పాపాన్ని ప్రజలు ఎందుకు భరించాలి? దీనిని సానుభూతితో పరిశీలించి ఈ హెచ్చింపును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

10 00 a m శ్రీ జె చొక్కారావు (రవాణాశాఖమంత్రి) —అధ్యక్షా, 1972 లో బస్సు ఫేర్సు పెంపుదల ప్రభుత్వం ఆమోదించారు తరువాత ఇప్పుడు ప్రభుత్వంకూడా కొంత మాగ్జిమము రేట్సు పెంచడానికి ఆమోదించారు యీ పెంపుదలవలన ప్రజలపైన ఎంతభారం పడుతుందో ఆ బాధ సభ్యులకంటె ప్రభుత్వానికి ఎక్కువగా ఉంది

శ్రీ సి వి కె రావు —ఎంత జాలిగా చెబుతున్నారు

మిస్టర్ స్పీకర్ —వారు చెప్పేది వినండి

శ్రీమతి జె ఈశ్వరీబాయి —రెండునెలలలో పెంచారు ఇప్పుడు తిరిగి పెంచారు

శ్రీ జె చొక్కారావు —రెండు నెలలలో పెంచలేదు 1972 లో పెంచారు ఇప్పుడు 1974 లో యీ మధ్య పెంచారు

శ్రీ వి శ్రీకృష్ణ —క్రితంసారి నేను యీ విషయంపైన హవుసులో ప్రెస్ చేస్తూ ప్రశ్నవేస్తే మంత్రిగారు మేము రేట్సు పెంచడంలేదు మేము రేట్సు పెంచకుండా మా ఉద్దేశం నెరవేర్చడానికి భగవంతుడు రక్షించాలన్నారు.

మిస్టర్ స్పీకర్ —వారు ఎంతో బాధగా చెబుతున్నారుకదా, వినండి

శ్రీ జె చొక్కారావు —సభ్యులకు తెలుసు యీ నాడు ప్రతివస్తువు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది

శ్రీమతి జె ఈశ్వరీబాయి — మేము బస్సు చార్జీల పెంపుదల గురించి అడుగుతుంటే మంత్రిగారు వస్తువులధరలగురించి చెబుతున్నారు

మిస్టర్ స్పీకర్ —ఇంటరప్టు చేయవద్దు వారు చెప్పేది వినండి

శ్రీ జె చొక్కారావు — యీ భారం నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో యీ సమస్య పరిష్కరించాలి అందుకని మనమంతా కలసి యీ బాధ్యత నిర్వర్తించాలి యీ బస్సు ఫేర్సు పెంచడానికి బస్సు ఆపరేటర్సుతో బాటుగా రోడ్డురవాణా సంస్థవారు ఎంతో వత్తిడి చేశారు ధరలు పెరిగినందువలన వారు నిర్వహించలేమని వారి ఇబ్బందులు పదే పదే ప్రభుత్వముకు తెలిపినందువలన ప్రభుత్వం అన్ని అంశాలను బస్సు ఆపరేటర్సునే కాకుండా సభ్యులను నేను వ్యక్తిగతంగా కలిసినప్పుడు ఇతర రంగాలలోని వారితోనూ చర్చించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

శ్రీ సి వి కె రావు —ఏ ఏ సభ్యులతో కలిసి చర్చించారు ?

మిస్టర్ స్పీకర్ —మీరు ఇటు అటు చూడవద్దు మీరు చెప్పండి

శ్రీ జె చొక్కారావు —నేను వివరాలన్నీ చెబుతాను సభ్యులకు అనుమాన ముంటే అడగవచ్చు ఇప్పుడున్న ఇబ్బందులు తొలగించడానికి మీరు ఏమి సూచనలు చేసినా ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది శాసనసభలోనే కాకుండా కేంద్రంలో అయినప్పటికి సభ్యులు ఇంతకంటె వేరొక మార్గం చెబితే మీ సమక్షంలో అన్ని విషయాలూ చర్చించి ప్రజలకు మేలు చేయడానికి ప్రభుత్వం వెనుకాడదని మీ సహకారం కావాలని మనవిచేస్తున్నాను ఈనాడు ప్రయివేటు ఆపరేటర్సు లెక్కలు చూస్తే కొన్ని తప్పులుండవచ్చును కాని రోడ్డు ట్రాన్స్‌పోర్టు లెక్కలు శంకించే అవసరంలేదు ఆ లెక్కలు చూస్తె డీసెల్ ఆయిల్ ధర లీటరుకు 15 పైసలు పెరిగింది ఒక ఆర్ టి సి వారు నిర్వహించే బస్సులపైన యీ ఖర్చు రూ 1,13 00 000 ఎక్కువ అవుతున్నది అట్లాగే లూబ్రికేట్ ఆయిల్ లీటరుకు రూ 3 40 పైసలు పెరిగింది దీనివలన ఆర్ టి సి కి రూ 1,07 00,000 లు ఖర్చు ఎక్కువగుతున్నది తరువాత టైరుల కొరత ఎక్కువగా ఉంది యీ ధర మాన్యుఫాక్చరర్సు రేటు కేంద్రప్రభుత్వం 50 శాతం వరకూ పెంచారు దీనివలన ఆర్ టి సి కి ఒక కోటి రూపాయలకంటే ఎక్కువగా ఖర్చు అవుతున్నది విడిభాగాలు 20 శాతం వరకు ప్రయిస్ లిస్టు ప్రకారంగా పెంచారు ఇప్పుడె సభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు, విడిభాగాలు ప్రయిస్ లిస్టు పైనకూడా దొరకడం లేదు ఇప్పుడు ఏ ధరకయినా సరే కొని, బస్సులు నిలిచిపోకుండా నడిపే పరిస్థితి ఉందని ఆర్ టి సి అధికారులు అంటున్నారు

శ్రీ కె రంగదాసు —అయితే మీరు బ్లాకుమార్కెటులో కొంటున్నారా ?

శ్రీ యం నాగిరెడ్డి —బ్లాకుమార్కెటులో ప్రభుత్వం కొంటున్నారంటే ఎట్లాగ ?

శ్రీ జె చొక్కారావు —ఈనాడు బస్సులు నిలిచిపోయే పరిస్థితి వచ్చింది ఈ విడిభాగాలు ప్రయిస్ లిస్టు అని అన్నాను కదా

10 10 a m బ్లాక్ మార్కెట్లో అమ్ముతూ ఉండేవారిని జైలులో కూర్చోబెడతాము లిస్టు ప్రయిస్కు కంట్రోలు ఆర్డరులో ఈ ఐటమ్ ఉందా లేదా అని ఆలోచించకుండా మాటలు అంటే ఏలాగ? కంట్రోలు ఆర్డరులో ఉన్నటువంటి ఏ వస్తువునైనా కాని బ్లాక్ మార్కెటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వారిపైన కఠిన చర్యలు తీసుకొనడానికి వెనుకంజవేయడం లేదని మనవిచేస్తున్నాను బాడీ నిర్మాణంలో ఛెసిస్ దొరకడం లేదు అవి దొరికినా బాడీ నిర్మాణంలో 10% ధర పెరుగుతున్నది గవర్నమెంటు ఎన్ జి ఓ లకు ఏ రకంగా వేతనాలు ఇవ్వడం జరిగిందో ఆలాగ ఇక్కడ కూడా డి ఎ పెంచడంవల్ల ఒక కోటి 20 లక్షలు వరకు పోతున్నది ఈ రకంగా కార్పొరేషనుకు 6 కోట్ల 99 లక్షల వరకు ఖర్చు పెరగడం జరుగుచున్నది ఇటువంటి విషయాలన్ని ఉన్నప్పుడు ఈ నాడు బస్సు రేట్లు పెంచవద్దు అంటే నాకు బాధ కలిగింది రేట్లు పెంచకపోతే ఈ కార్పోరేషను కూలిపోతుంది రేట్లు పెంచకపోతే రాష్ట్రప్రభుత్వం దిక్కు నుంచి అయినా నిధి ఏమైనా ఇచ్చి ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి ఇటువంటి పరిస్థితులలో మన రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో గౌరవ సభ్యులకు తెలుసు ఈ నాడు బడ్జెటు అంతా కూడా శాసనసభ చర్చిస్తున్నది ప్రభుత్వం నుంచి ఈ రోడ్డు కార్పొరేషనుకు కొంత సబ్సిడీ మంజూరు చేయడానికి ఎక్కడ అవకాశం ఉందో గౌరవ సభ్యులు చెప్పాలి

శ్రీ సి వి కె రావు —శాసనసభ చర్చించినప్పుడు ఎందుకు పెంచారు?

శ్రీ జె చొక్కారావు —మోటారు వెహికిల్సు యాక్టు ప్రకారం ఎప్పుడయినా రేట్లు పెంచాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియా

Sri C.V K Rao —What is that to do with this thing? How does the Government of India Act permit you to increase the rates, Sir

శ్రీ జె చొక్కారావు —అట్లా అడిగితే ఏమి చెప్పాలి యాక్టు లేకుండా, రూల్సు లేకుండా మేము చేస్తున్నామా

శ్రీ సి వి కె రావు —బుద్ధి లేకుండా నడుస్తున్నారు

శ్రీ జె చొక్కారావు —6–5–1974 వ తేదీన ఒక నోటిఫికేషను ద్వారా అందరినీ అబ్జక్షన్సు అడిగారు దానికి 30 రోజులు టైము ఇచ్చారు ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలపాలని ప్రకటన చేయడం జరిగింది

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఏ పేపర్లలో వచ్చింది?

శ్రీ జె చొక్కారావు —శాసనసభ్యులకు గెజిట్ పంపుతారు

శ్రీ కె రంగదాసు —ఏ గెజిట్‌లో వచ్చింది?

శ్రీ జె. చొక్కారావు —మీరు ఆ రకంగా చేయాలని శాసనసభ్యులు చెబితే చిత్తశుద్ధితో చేస్తాము

శ్రీ కె రంగదాసు —గెజిట్‌లో వచ్చిందని చెబుతున్నారు ఏ డేట్‌న వచ్చింది?

శ్రీమతి జె ఈశ్వరీబాయి —పేపర్లలో ఏ రోజున వచ్చిందో ఆ రోజు నుంచే పెరిగి పోయాయి బస్ రేట్సు 15 పైసలకు 20 పైసలు అయింది బడి పిల్లలు తిరిగి ఏచ్చారు ప్రజాస్వామ్యంలో చేయడం ఈ విధంగానేనా

Mr Speaker —If you are going to interrupt like this it is very difficult

శ్రీ కె రంగదాసు —అన్ని సత్య దూరాలు శాసనసభకు తెలియకుండా చేయడం ఏమిటి ?

Mr Speaker —If you begin to interrupt it is difficult Let him finish Otherwise, I will close this matter if that is so Let us follow the rules

Sri C V K Rao —It is a serious matter, Sir

శ్రీ వి శ్రీకృష్ణ —ఇప్పుడు అనేక విషయాలు వస్తున్నాయి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీకు తెలుసు కదా అంటున్నారు వారు ఆర్థిక పరిస్థితి ఘోరంగా ఉందని అంటున్నారు

శ్రీ జె వెంగళరావు —నేను రికవరీ చేయాలి అన్నాను

(Some members rose)

Mr Speaker —Please hear the statement

శ్రీ జె చొక్కారావు —ప్రకటనలు చేసిన తరువాత వచ్చిన ఆక్షేపణలు విని ప్రభుత్వం ఒక నిర్ణయం చేసినది 1972 లో నిర్ణయించిన మార్గిమం ఫేర్ పెంచి దానిని ప్రకటించడం జరిగింది ఈనాడు పట్టణానికి సంబంధించిన విషయం మన రాష్ట్రంలోనే కాదు అన్ని రాష్ట్రాలలో కూడా ఈ ఫేర్సు పెంచుతున్నారు 3, 4 మాసాల క్రితం పెంచినవారుకూడా తిరిగి కొంత పెంచాలని అనుకొంటున్నారు ఇప్పుడు ఫస్టు స్టేజి రెండు కిలో మీటర్సు వరకు 20 పైసలు చేయడం జరిగింది 2వ స్టేజికి 10 పైసలు, 3వ స్టేజికి 10 పైసలు 4వ స్టేజి తరువాత ఎన్ని స్టేజిలు వచ్చినా ఇదివరకు ఉన్నటువంటి 5 పైసలే పెంచడం జరిగింది ఫస్టు స్టేజికి 5 పైసలు, మిగిలిన 2వ స్టేజినుంచి ఏ స్టేజికి వెళ్ళినా 15 పైసలే భారం ఎక్కువ పడుతున్నది ఎక్కడైనా ఒక బస్ దిగి ఇంకొక బస్ ఛేంజి అయినప్పుడు కొంచెము ఎక్కువ భారం పడుతున్నది దానిని ఆపడానికి డైరక్టు బస్‌లు వేసి వారికి ఉన్నటువంటి ఇబ్బందిని తొలగించడానికి ఆలోచన చేయమని కార్పొరేషనుకు చెప్పడం జరుగుతున్నది కార్పొరేషనువారు ఆలోచన చేస్తున్నారు ఈ మార్గిమం ఫేర్ పెంచినప్పటికి ప్రభుత్వం, కార్పొరేషనను ఎక్కడెక్కడ ఏఏ సెక్షన్సుకు ఇబ్బంది కలుగుతున్నదో చూసి వారికి ఇబ్బందులు తగ్గించాలని కోరడం జరిగింది ఇప్పుడు ఒక విద్యార్థుల విషయం నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను 1972 లో ఛార్జీలు పెంచడం జరిగింది 1972 లో విద్యార్థులకు ఏ మాత్రం ఛార్జి పెరగలేదు అంతకుముందు ఉన్నటువంటి కన్సెషన్సు ఆ రూపకంగానే ఉంచాలి 10 20 a m
అనేటటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది ఒకవేళ గౌరవసభ్యులు దీనినేమైనా పెంచి ఇతరులకు తగ్గించాలి అనే ఆలోచన ఉంటే, అటువంటి ఆలోచనకూడ మనము చూడవచ్చు కాని, ప్రభుత్వముగాని, కార్పొరేషనుగాని విద్యార్థులమీద ఎక్కువ

భారము పడకుండా చూడాలని. ఒక కుటుంబములో 2, 3గురు విద్యార్థులు ఉన్నా, అంతవరకు భారము తగ్గి మిగతా ఇద్దరు ముగ్గురుపైన కొద్దిగా ఎక్కువ పడినా, కొంతైనా లాభము ఉంటుంది అనే ఆలోచనతో ఆ పద్ధతి ఆలోచించడం జరిగింది ఇప్పుడు విద్యార్థుల విషయం చూడండి ఉదాహరణకు చార్‌మినార్ నుండి ఉస్మానియా యూనివర్శిటీకి పోవడానికి 12 సం ల కంటె తక్కువ వయసు ఉండే విద్యార్థికి రు 5 20 పై లు ఉంటే, 12 సం ల కంటె హెచ్చు వయస్సు గలవారికి రూ 7 80 పై లు ఉన్నది కాని ఇప్పుడు రివైజు చేసినటువంటి దానిని బట్టి చూస్తే 5 రూ ల దగ్గర 13 రూ. లు 7 రూ. ల దగ్గర 26 రూ లు భారీ అవుతుంది తిరువాత, దూరముగా ఉండే ఉదాహరణ తీసుకొందాము కోటినుంచి అగ్రికల్చర్ యూనివర్శిటీకి వెళ్ళే విద్యార్థులు 12 సం ల కంటె తక్కువ ఉన్న వారికి రు 7-00, 12 సం ల కంటే ఎక్కువ ఉండేవారికి రు 10-40 పై లు కాని ఈనాడు నిజంగా ఈ ఫేర్ ప్రకారంగా చూస్తే అవి రు 31-20 పై లు అవుతుంది ఈనాడు పాసస్ ఉన్నటువంటి విద్యార్థులకు ఏమీ పెంచడం జరగలేదు ఇదివరకు పట్టణములో 20, 30 లక్షల వరకే విద్యార్థులు పాసస్ తీసుకొంటున్నారు ఇంకా ఎక్కువమంది విద్యార్థులకు అవకాశము కలిగించి ఇంకా ఎక్కువమంది పాసస్ తీసుకోవడంలో ఇబ్బందులు కలగకుండా వారిందరికి పాసస్ ఇప్పించి కొంత వారికి సహాయము చేయాలి అనే ప్రయత్నంకూడ ఉన్నది ఇంతవరకు ఏపాసస్ అయితే మనము ఇస్తున్నామో అవి ఈనాడు రివైజు చేసినటువంటి రేట్లు కాదు. పూర్వము రేట్లు, వాటివల్ల సంవత్సరానికి 30 లక్షల రూపాయల నష్టము వస్తున్నది అంతే కాదు, ప్రభుత్వోద్యోగులకు ఎన్. జి ఓ లకు కూడ దీని ప్రభావము పడదు ఇప్పటివరకు వారికి మినిమం ఏమి చార్జు చేస్తున్నామో, దానిని పెంచడంలేదు వారికి ఇది వర్తించదు తరువాత ఈనాడు ప్రత్యేకంగా ఉన్నటువంటి ఉద్యోగులు, ఒక హోటల్‌లో పనిచేసేవారుగాని ఒక దుకాణములో పనిచేసేవారు గాని, రెగ్యులర్‌గా రోజూ ఉదయము పనికిపోయి సాయంత్రము తిరిగి ఇంటికి వచ్చేటటువంటివారిపైన ఏదో ఒక రకమైన పాస్ ఏర్పాటుచేసి అతనిపైన 5 పర్సెంటు మాత్రమే భారము వేయాలనే ఒక ఆలోచన ఉన్నది ఇటువంటివి ఏమీ ఆలోచించకుండా మీరు జనరల్‌గా తగ్గించాలంటే, మరి పెంచకుండా ఉండకపోవడం అనేది సాధ్యముకాదు ఏదైనా ఒక సూచన అంటారా, ఇప్పుడు వర్కింగ్ క్లాసు ఉన్నది దాంట్లో కొంత బలహీన వర్గాలవారు రోజు తమ పనిమీద పోవచ్చు, మరి వారందరికి చేయాలంటే, కొంత కష్టమైన పని, అదికూడ ఆలోచనలో ఉన్నది తరువాత నాన్-పీక్ అవర్సులో ఒక ఫ్యామిలీలో ఎవరైనా షాపింగుకుగాని మరింకోదానికి గాను ఒక రోజు నిర్ణయించి పోవడానికి కూడ కొంత కన్సెషన్ ఇచ్చేటటువంటి ఆలోచనకూడా చేయడం జరుగుతున్నది ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతివారు మోయాలనేటటువంటిదికాదు నిన్ననే కార్పొరేషన్ నిజంగా ప్రకటన చేయవలసి ఉండెను ఈ రేట్లు పెరిగిన మూలంగా అందరికీ తెలియకుండా ప్రయాణము చేసేటప్పుడు, కొంత పైసలు తక్కువబడి ఇబ్బంది పడే పరిస్థితి ఉంటే, వారి వద్ద డబ్బులు తక్కువగా ఉన్నా ఒక రోజు బలవంతము చేయకూడదని ఇన్‌స్ట్రక్షన్సు వారికి అందజేయడం జరిగింది

ఈనాడు మన గౌరవ సభ్యులకు మనవిచేసేది మన ట్రాన్స్‌పోర్టు ఇండస్ట్రీ ఈ రాష్ట్రములో సుస్థిరము అయినది ఇతర రాష్ట్రాలలో కూడా కొంత సిటీలో

నష్టము వస్తున్నటువంటిది ఎక్కడనుంచో భరించడం జరుగుతున్నది ప్రభుత్వము
కూడ కొంత ఇవ్వడం జరుగుతున్నది ఇప్పుడు మన పట్టణాలలో కూడ ఒకటిన్నర
కోట్లు సంవత్సరానికి నష్టం వస్తున్నది గత 3, 4 మాసాల నుంచి ఈ డిపార్టుమెంటు
ఏపిఎస్ఆర్టీసీని పెంచాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేసినప్పుడు, కొన్ని లక్షల
ఆదాయం పెరిగిన మాట వాస్తవమే కాని అదే సమయంలో ధరలు చూస్తే
అంతకంటే ఎక్కువగా పెరిగిపోయి నష్టానికి గురి అవుతున్నాము ఈనాడు బొంబే
గాని కలకత్తా గాని ఇతర పట్టణాలలో కేంద్ర ప్రభుత్వము నుంచి సిటీ ట్రాన్సుపోర్టు
కొరకు ఏ నిధులైతే ఇచ్చారో అది ఇవ్వాలనేటటువంటి వొత్తిడి రాష్ట్ర ప్రభుత్వము
నుంచి కేంద్ర ప్రభుత్వము మీద తేవడం జరుగుతున్నది నిన్న పూజ్యులు
కమలాపతి త్రిపాఠి ఇక్కడ సమావేశములో నేను తప్పకుండా సానుభూతితో చూసి
హైదరాబాదు పట్టణమునకు కనీసము 2, 3 కోట్లయినా ఇప్పిస్తాను అనే మాట
ఇచ్చారు అది ఎంతో సంతోషమైన విషయము తొందరగా ఆ నిధి వచ్చినట్లయితే
తప్పకుండా కొంత ప్రజలకు సహకారము చేయడంలో ఉపయోగపడుతుందని మనవి
చేస్తున్నాను ఈ సందర్భంలో ఈ పెరుగుదలవల్ల బాధపడుతున్నటువంటిది నాకు
అర్థం కాదని కాదు ఇతర పరిశ్రమల విషయంలో అన్నీ పెంచి ఈనాడు ఈ
ట్రాన్సుపోర్టులో ఏమీ పెంచకపోతే ఈ ఇండస్ట్రీ కూలిపోతే ఏమవుతుంది ఇప్పుడు
సిటీలో 500 బస్సులు నడుపుతున్నా, ఇంకా ఎక్కువ కాలనీసు నుంచి గాని మిగతా
చోట్ల గాని ఇంకా బస్సులు పెరగకుండా బాధపడుతున్నారు ఇంకొక 200 బస్సు
లైనా ఈ సిటీలో నడపాలి ఈ సిటీలో ఎన్ని బస్సులు నడిపితే అంత నష్టము
ఒక్క మన సిటీనే కాదు దేశములో ప్రపంచములో ఉన్న ఏ పట్టణాలలో గాని ఈ
బస్సులవల్ల నష్టము జరుగుతున్నది సి వి కె రావుగారు లైబ్రరీలోకి వెళ్ళి,
ఇతర దేశాలలో పట్టణాలలో ఏ రకంగా దీనివల్ల నష్టము వస్తున్నదో దానిని ఒకసారి
పరిశీలించాలని ఆ తరువాత నాకు సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను
ఈ రకంగా కొంత పెరిగిన మాట వాస్తవమే ఈ విషయంలో శాసనసభ్యులు ఎన్ని 10 30a m
సూచనలు ఇచ్చినా ప్రభుత్వం ఆలోచిస్తుంది అధ్యక్షా, ఇక్కడ శాసనసభలోనేకాదు
మీ ఛాంబర్‌లో కూడా శాసనసభ్యులను పిలచి చర్చించి, యీ ట్రాన్స్‌పోర్ట్ ఇండస్ట్రీ
నడిచేటట్లు ప్రజలపైన భారం తగ్గించటానికి ఎన్ని సూచనలు చేసినా ప్రభుత్వం
తప్పకుండా స్వీకరిస్తుందని మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో ఆందోళన చేయటం
సరైనదికాదు ఈ పట్టణంలో యీనాడు విద్యార్థులకు ఇంత సౌకర్యం కలిగించినపుడు
వారు ఆందోళన ప్రకటించటం నాకు విచారంగా ఉంది ప్రజలపైన ఉన్న భారం
తగ్గించటానికి మనం మాట్లాడుకొని చర్చించుకొని ఒక మార్గం కనుగొనటం
మంచిదిగాని ఆందోళనలవల్ల లాభం లేదని అది మంచిది కాదని నేను అందరికి
సవినయంగా మనవిచేస్తున్నాను ఈ సమస్యకు సంబంధించి — మనమందరం భాగ
స్వాములమై ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలనేది చిత్తశుద్ధితో ఆలోచించి
అందుకు ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను ఈనాడు సిటీలోనే కాకుండా,
డిస్ట్రిక్టులో 4 పైసల నుండి 5 పైసల వరకు — ఒకపైస — పెంచటం జరిగింది

శ్రీ మాహమ్మద్ రజబ్ ఆలీ — షేమ్, షేమ్

శ్రీ జె చొక్కారావు — తమిళనాడులో ఒక పైస పెంచారు కర్నాటకలో
ఒక పైస పెంచారు కర్నాటకలో సిటీబస్సులకు సిటీలో మధ్య 8 కిలోమీటర్స్

వరకు 15 పైసలు మినిమమ్ పెట్టి అదే సిటీలో దూరము ప్రయాణానికి 25 పైసలు మినిమమ్ పెట్టడం జరిగింది తక్కువదూరం — 2 కిలోమీటర్స్, 4 కిలోమీటర్స్ దూరం ఉన్న ప్రాంతాలకు పేదవాడు నడిచి అయినా పోవచ్చును ఎక్కువ దూరము వెళ్లవలసిన వాడికి తక్కువరేటు ఉండాలనే ఆలోచన నేను చేశాను మీరు కర్నాటకలో ఉన్న పద్ధతే బాగున్నదని అంటే — దానిని గురించి ఆలోచించవచ్చును బొంబాయి సిటిలో 5 పైసలు పెంచటమే కాదు, 5 పైసలు పెంచుతూ, అక్కడ సిటీబస్సులకు కూడ ఎక్స్‌ప్రెస్ సర్వీసు అని పెట్టి దానికి కూడ సుమారు 25 పైసలు పెంచటం జరిగింది వారు ఆ రకంగా ఆలోచించారు ఇక్కడ మేము విద్యార్థులమీద బరువు పడకుండా, ఇతర ప్రయివేటు ఎంప్లాయీస్‌కు, గుమాస్తాలకు హోటల్‌బాయిస్‌కు కూడ కన్‌సెషన్ ఇచ్చి వారికి సౌకర్యం కలుగజేయాలని — నాన్ పీక్ అవర్స్‌లో ప్రతి ఫామిలీలో వానికి ఒక జనరల్ పాస్ ఇచ్చి, భారం తగ్గించాలనే ఆలోచనతో ఇక్కడ చేయటం జరిగింది ఏది సరైనదో మీరు ఆలోచించి సరైన సూచనలు ఇవ్వండి అంతేగాని యీ పెరుగుదల గురించి ఆందోళన చెందవద్దు ఆందోళనా విధానాన్ని గురించి ఆలోచించవద్దు అని పదేపదే మీద్వారా గౌ సభ్యులతో మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం ఓంకార్ —అధ్యక్షా మంత్రిగారు పెంచిన రేట్లు తగ్గించటానికి సిద్ధంగా లేరు ఈ పరిస్థితిలో నేను యీ సభలో ఉండటం గౌరవం కాదని భావిస్తూ యీ సభనుండి వాకౌట్ చేస్తున్నాను

(శ్రీ ఎం ఓంకార్ సభనుంచి వాకౌట్ చేశారు )

Sri C V K Rao —Sir, I have given notice on this under Rule 341 The Minister has just made a statement Please permit me to seek certain clarifications

Mr Speaker —If you have decided to walk out, please do so I will allow Sri C V K Rao and one or two others, but not more, to seek clarifications

శ్రీ సి వి కె రావు —అధ్యక్షా, ఇపుడు మంత్రిగారి సమాధానం చూస్తే— అసలు మేము వారిని అడిగింది ఏమిటో వారు సరిగా అర్థం చేసుకొన్నారో లేదో అనే అనుమానం వస్తున్నది ఇప్పుడు సిటీలో మొత్తం దూర ప్రాంత ప్రయాణీకులకు రేట్లు పెంచటంవల్ల ప్రజలకు భారం ఎక్కువ అవుంది కాబట్టి యీ పెంపుదలను విత్‌డ్రా చేసుకొంటారా అని అడిగాము ఈ శాసనసభ సమావేశం అయినపుడు— యీ విధంగా ప్రజలపైన నిరంకుశంగా భారం రుద్దటం తప్పు — దానిని ఆపమని చెప్పాము అది చర్చించుదాము — అన్నారు చర్చించటానికి మేము సిద్ధంగా ఉన్నాము ముందు మంత్రిగారిని యీ పెంచిన రేట్స్‌ను విత్‌డ్రా చేయమనండి విత్‌డ్రా చేసిన తరువాత మేము నిర్మాణాత్మకమైన చర్చలకు సిద్ధంగా ఉన్నాము, మంత్రిగారిని ముగ్ధులను చేసే ఇన్‌స్ట్రక్టివ్ సజషన్స్ చేయటానికి సిద్ధంగా ఉన్నాము ఇపుడు యీ విధంగా ప్రజలపైన అదనపు రేట్స్ రుద్దటం మంచిదికాదు. ఇది ప్రజలను ఆగ్రహానికి గురిచేసే సమస్య కాబట్టి మంత్రిగారు స్పష్టంగా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను ఈ పెంచిన రేట్లను విత్‌డ్రా చేసుకోదలచుకొన్నారా ? లేదా ? లేని పక్షంలో ప్రజలు ఆగ్రహము, ఆందోళన చెందక తప్పదు ఈ విషయంలో ఇక్కడకూడ ఆందోళన చేయక తప్పదు అని వారికి విన్నవించుకొంటున్నాను.

Mr Speaker —I fail to understand when the notice is given under Rule 341, how can there be a discussion

سری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) ۔ منسٹر صاحب کو جو کرنا تھا وہ تو کردیئے ۔ اگر اتنی طویل تقریر کے بعد ہم کو موقع دیتے تو مناسب تھا ۔ اس پر دو گھنٹے کا ڈسکشن ہونا چاہئے ۔

مسٹر اسپیکر ۔ آپ نوٹس دیجئے ۔

Mr Speaker —How can I allow it under Rule 341 You may ask for two hours' discussion Then that will be considered, and permission given to speak

Sri C V K Rao —Kindly permit us to have two hours 'discussion' in the meantime, the Minister has got to say

Mr Speaker —That is a separate thing My point is let us not discuss the matter in depth under Rule 341

سری سلطان صلاح الدین اویسی ۔ ایسا سب ہونے کے بعد ہم منسٹر صاحب کے جواب سے مطمئن نہیں ہوئے ۔ جتنا بھی اضافہ پٹرول اور آئل کی قیمت میں ہوا ہے وہ سنٹرل گورنمنٹ کے اضافہ کرنے کی وجہ سے ہوا ہے ۔ آپ سنٹرل گورنمنٹ سے نپٹ لیجئے ۔ آپ کی غلط ٹیکسیس پالیسی کی وجہ سے اضافہ ہورہا ہے ۔ سٹی میں بےچینی پیدا ہورہی ہے ۔ کیا آپ تشدد کی زبان ہی سمجھتے ہیں ۔ کیا آپ اجٹیشن ہی چاہتے ہیں ۔ آج لوگ کھانے کیلئے محتاج ہوگئے ہیں ۔ اسپر آپ بسوں کا کرایہ بھی بڑھا رہے ہیں ۔ اس طریقہ کے خلاف جو آپ اپنائے ہیں احتجاج کرتے ہوئے میں واک اوٹ کررہا ہوں ۔

(Sri Sultan Salahuddin Owaisi staged a walkout)

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, ఈనాడు ప్రజలు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు అది మంత్రిగారికి కూడ తెలిసిన విషయమే అసలే తిండి గింజల ధరలు పెరిగి సరైన ఆహారం తినక-ప్రజలు రోగాలు తెచ్చుకొంటున్నారు ప్రజల బాధలు నాకు తెలుసు, నాకు బాధగానే ఉంది, ఏమి చేయాలి పెంచకతప్పదు- అని మంత్రిగారు మొసలి కన్నీళ్లు కారుస్తూ చెప్పారు ఇపుడు బస్సు చార్జీలు పెంచటంవల్ల, కాలేజి విద్యార్థులలో స్కూలు పిల్లలలో ఆందోళనకు తావు ఏర్పడు తున్నది ఇపుడు ఆ పిల్లలతోబాటు అందరూ ఆందోళనచేసే పరిస్థితి ఉంది మంత్రిగారు వెంటనే యీ పెంచిన రేట్స్ విత్‌డ్రా చేసుకోవటం మంచిది ఇపుడు యీ బస్సు చార్జీల పెంపుదలకు నిరసనగా నేను వాకవుట్ చేస్తున్నాను

(శ్రీమతి జె ఈశ్వరీబాయి సభనుండి వాకవుట్ చేశారు)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా, మంత్రిగారు ఎన్. జి ఓస్ 10-40 a m
విద్యార్థులకు కొద్దిగా కన్‌సెషన్ యిచ్చినట్లుగా చెప్పారు కామన్‌మాన్ విషయం ఉపన్యాసంలో కనిపించలేదు నేను అడిగిన ప్రశ్నకు చెప్పలేదు నష్టం వస్తున్నది కాబట్టి పెంచారు అన్నారు నష్టం ఎందుకు వస్తున్నది అంటే స్పేర్‌పార్ట్స్ కొనడానికి

టెండర్స్ కాల్‌ఫర్ చేయకుండా, కొటేషన్స్ కాల్‌ఫర్ చేయకుండా ఎప్పటికి అప్పుడు అధికారులు ఓపెన్ మార్కెటులో కొనడానికి పర్మిషన్ యిచ్చారు అందువలన నష్టం వస్తున్నది చెసెస్ దొరకడంలేదు అన్నారు క్రొత్త రూట్సులో బసెస్ వేసేదానికి అవకాశం లేకుండా యున్నది పాత బస్సులు నడుపుకుంటూఉంటే నష్టం వస్తున్నది. సక్రమంగా ఆర్ టి సి ని నడుపుకోలేకుండా ప్రజలమీద ఎందుకు భారం వేయాలి ?

శ్రీ పి జనార్దనరెడ్డి —కన్‌సెషన్ ఎవరెవరికి యిస్తున్నారో బోధ పడలేదు

శ్రీ జె చొక్కారావు —శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినదానిమీద మొదలే నేను సమాధానం చెప్పాను ఈనాడు ఉన్న యిబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఆ ప్రైస్ లిస్టు ప్రకారంగా డీలర్స్ దగ్గర దొరకకపోవడంవల్ల చేయవలసి వస్తున్నది మన దేశంలో ఉన్న యితర కార్పొరేషన్స్‌కన్న మన కార్పొరేషన్‌లో ఈ స్పేర్ పార్ట్సు, టైర్స్, వీటికి కావలసిన వనరులు సమకూర్చుకొనడంలో మంచి ప్రయత్నం జరుగుతున్నది ఎక్కడైనా ఒకటి, అర లోపాలు ఉండవచ్చు ఆ లోపాలు తెలుసుకొన్నప్పుడు కఠినమైన చర్యలు తీసుకొనడం జరుగుతున్నది ఒకరోజు స్పేర్ పార్ట్సు దొరకక సెంట్రల్ స్టోర్స్ నుంచిపోక, బస్ ఆపకుండా అక్కడ డివిజనల్ మేనేజర్‌గారికి ఆ పవర్ యిచ్చారు అతను ఏదైనా మిస్‌యూజ్‌చేసి ఉంటే కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతుంది ఈ యాక్షన్ కార్పొరేషన్ చేసిన దానివల్ల కొంత మెరుగు ఏమైనా పొరపాట్లు ఉంటే సరిచేస్తాము అది ఏదైనా ఉంటే చెప్పండి ఇది పాలసీ మాటర్ ఇండివిడ్యుయల్‌గా అతను తన పవరు మిస్‌యూజ్ చేస్తే అతనిమీద కఠినమైన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ —గత అసెంబ్లీలో డిస్‌కషన్ వచ్చినప్పుడు ప్రాఫిట్సు వచ్చినాయి అని బ్రైటు పిక్చరు సృష్టించారు అప్పుడు టాక్సేషన్ పెంచుతూ ఉంటే పాసెంజర్సుమీద రేట్సు పెంచుతారా అంటే పెంచము, పెంచకుండా ఉండేటట్లు భగవంతుడు రక్షించుగాక అన్నారు అప్పుడు ప్రాఫిట్సు చూపించారు ఇప్పుడు నష్టం వస్తున్నదని రేట్సు పెంచారు దీనిమీద ప్రివిలేజ్‌మోషన్ యివ్వాలి అనుకుంటున్నాను ప్రాఫిట్సు కోటి 70 లక్షల రూపాయలు వచ్చినాయి ఇకా 25 కోట్ల రూపాయలదాకా ఆశ చూపించి టాక్స్‌వేసి, యిప్పుడు నష్టం వస్తున్నదని చూపించి పాసెంజర్సు రేట్సు ఎందుకు పెంచుతున్నారు ?

శ్రీ జె వెంగళరావు —దాని తరువాత ఆయిల్ రేట్సు, డిసెల్ ఎంత పెరిగింది ? ఆలోచించాలి గదా ? ఆ రోజు ట్రాన్స్‌పోర్టు మినిష్టరు చెప్పినదానికి యిప్పటికి ఎంత పెరిగింది ?

శ్రీ వి శ్రీకృష్ణ -టాక్సేషన్ తీసివేయండి

శ్రీ జె వెంగళరావు —ఎట్లా తీసివేస్తారు ? ప్రాక్టికల్‌గా ఆలోచించండి ట్రాన్స్‌పోర్టు బాగా నడిపించమంటారా ? 7 కోట్ల రూపాయలు ఎక్స్‌ట్రా ఎక్స్‌పెండిచరు కావలసి వస్తున్నది క్రొత్త చేసిస్ తీసుకోవాలి క్రొత్త బసెస్ తీసుకోవాలి ఆయిల్ రేట్సు ఎట్లా ఉన్నాయి ?

శ్రీ సి వి కె రావు —రూ 6 కోట్లు ప్రజలమీద రుద్ది వేస్తున్నారు అంతకు ముందు వచ్చిన లాభాలు ఏమి అయినాయి ?

శ్రీ జె. వెంగళరావు —ఆర్ టి సి ప్రభుత్వ సంస్థ, ఆనాడు ఉన్న పరిస్థితిలో ప్రాఫిట్సు వస్తుందని చెప్పి ఉన్నాము ఇవ్వాళ ఉన్న పరిస్థితులలో నష్టం వస్తున్నది ఉన్న ఫిగర్సు మీముందు పెట్టడానికి తయారుగా ఉన్నాము మా స్వార్థంకోసం గవర్నమెంటు బస్సు రేట్సు పెంచడం లేదు వర్కర్సుకు జీతాలు పెంచాలి అంటారు రెండో ప్రక్కన ఎమినిటీస్ కావాలి అని చెపుతున్నారు ఈ మధ్యన వర్కర్సు డి ఏ పెంచకపోతే పనిచేయము అంటే అది పెంచవలసి వచ్చినది ప్రజాభిప్రాయం తెలుసుకోవాలి అని నోటిఫికేషన్ యివ్వడం జరిగింది అది తీసుకొన్న తరువాత యితర స్టేట్సులో ఎలా ఉన్నాయో ఇదంతా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది కాని తొందరపడి తీసుకోలేదు అని మనవి చేస్తున్నాను

Mr Speaker —This matter is over

Sri C V K Rao —He has not replied me, Sir

శ్రీ జె చొక్కారావు —శాసనసభలో ఏ సబ్జక్టు చేర్చి వచ్చినప్పుడు ఆ సబ్జక్టు మీదనే లిమిటెడ్ అయి మాట్లాడితే దానికి యిబ్బంది రాదు క్రిందటి సారి టాక్సు బిల్ వచ్చినప్పుడు, 1972 లో టాక్సు వేయాలి అప్పుడు ఉన్న ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది మీరు ప్రొసీడింగ్సు చూడండి అప్పుడు పాప్యులర్ గవర్నమెంట్ పోయిన తరువాత ప్రెసిడెంట్ రూల్‌లో కూడ టాక్సు పెంచాలని పార్లమెంట్‌కు పంపి, అది పార్లమెంట్‌లో ఆలస్యం అవడంతో పాప్యులర్ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఆ బిల్లు తేవడం జరిగింది ప్రివియస్‌గా పెంచినప్పుడు దానిని దృష్టిలో పెట్టుకొని పెంచినాము ముందు పెంచరా అని అంటే ప్రభుత్వానికి ఎప్పుడూ పెంచాలని ఉండదు నేను ఆనాడు కూడ చెప్పాను ప్రొసీడింగ్‌లో చూడండి ఈనాడు క్లిష్ట పరిస్థితులలో ఈ యిబ్బందులవల్ల పెరుగుతుంది అటువంటి పరిస్థితి కలిగించకూడదని చెప్పాను ప్రివిలేజ్ మోషన్ రానివ్వండి మీరు ఎగ్జామిన్ చేయండి మాటి మాటికి ప్రివిలేజ్ మోషన్ అంటే హౌస్‌లో నేను మిస్ గైడ్ చేస్తే నాకు తప్పకుండా శిక్ష కావాలి మీరు ప్రొసిడింగ్సు చూడండి మీ ద్వారా శ్రీకృష్ణగారిని పదే పదే కోరుతున్నాను? అది బాగా చూచి దాని మీద ఒక నిర్ణయానికి రండి అని మనవి చేస్తున్నాను శ్రీనివాసులురెడ్డిగారు చెప్పిన దానికి చేసిస్ లేవు దొరకడంలేదు 200 ఎట్లానో కేంద్రప్రభుత్వ మినిస్టర్ పాయ్‌గారితో మాట్లాడి తేవడం జరిగింది మద్రాసు నుంచి అక్కడ సంప్రదింపులుచేసి 200 తీసుకొన్నాము, ఇబ్బంది యున్నది ఇంకా చేసిస్‌లను సంపాదించుకుంటాము రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయం ప్రకారం ప్రజలకు కొంత యిబ్బందులు అయినా మూల సిద్ధాంతమైన నేషనలైజేషనలో ప్రజలు మా వెంట ఉంటారు ఆ సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వం నేషనలైజేషన్‌లో ముందుకుపోతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా శ్రీనివాసులు రెడ్డిగారికి మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను

Sri C V K Rao —This is a callous and indifferent attitude on the part of the Government I have asked if the Minister is prepared for a rational and democratic discussion by this House We

could have it, Sir Let him withdraw the measure The measure has created so much anger and agitation on the part of the people and the Opposition cannot be responsible for that I cannot put up with the negative and callous attitude of the Government So, as a protest I have to walk out

(Sri C V K Rao staged a walk-out)

Sri A Sriramulu —Sir, Two hours discussion may be allowed on this Subject

Mr Speaker —We will separately examine that

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re Tragic death of Several Persons in Guntur district due to Consumption of Adulterated Arrack

10-50 a m శ్రీ వి శ్రీకృష్ణ —అధ్యక్షా, ఇది మంగళగిరివద్ద సారా కల్తీ వలన జరిగిన దుర్ఘటనకు సంబంధించినది ఇంతకుముందుకూడా జగ్గయ్యపేటవద్ద యిటువంటి సంఘటన జరిగింది అలాగే సూర్యాపేటలో 69 మంది చనిపోవడం జరిగింది దానిపై ఎంక్వయిరీ కమిటీ రిపోర్టు కూడా వచ్చింది ఈ సంవత్సరం యీ దుర్ఘటన మంగళగిరివద్ద జరిగింది 33 మంది చనిపోవడం జరిగింది అదంతా ఎంక్వయిరీలో వుంది ఆ డీటెయిల్స్ తరువాత వస్తాయి ఇదంతా ఒకచోట, ఒక కాంట్రాక్టరుకు యివ్వడంవలన అక్కడ కల్తీ జరగడం కల్తీ జరిగినదని యిటువంటి దుర్ఘటన వలన తెలిసిన తరువాత ఏ వస్తువు పదార్థమో కూడా ఒకసారి తెలుసుకున్న తరువాత దానికి సంబంధించి తగిన సమాచారం తక్కినచోట్లకు కూడా పంపించి వెంటనే జాగ్రత్తపడని కారణంచేత యీ చావులు జరుగుతున్నవని నా అభిప్రాయం కారణం యీ మిథైల్ ఆల్కహాల్ కలపడంవలన 24 గంటల తరువాత, 36 గంటల గడిచిన తరువాత, రియాక్షన్ వస్తుంది అది త్రాగిన తరువాత 24 గంటలో 36 గంటలో గడిచిన తరువాత ఒంట్లో బాగుండక పోవడంతో అప్పుడు అమాయికంగా డాక్టరు దగ్గరకు, హాస్పిటల్‌కు వెళ్ళి కళ్ళు తిరుగుతున్నవని చెబితే వాళ్ళు ఒక మాత్ర ఇచ్చి పంపడం ఆ మాత్రతో ఇంటికి వెళ్ళిన తరువాత వాళ్ళు చనిపోవడం జరుగుతున్నది ఇది వెంటనే పనిచేయదు, 24 గంటల తర్వాత చేస్తుంది ఇట్లా ఇంటికివచ్చిన తరువాత చనిపోయినవారు అనేకమంది వున్నారు. మీరు పాత రిపోర్టు ఒకసారిచూస్తే ఈ విషయం తెలుస్తుంది కొంతమందికి కళ్ళుపోయినవి అనేకమంది అనేక విధాలుగా వికలాంగులు కావడం జరిగింది వెంటనే రియాక్షన్ రాని పరిస్థితి వుండడంవలన లెక్కకు అందకుండా అనేకమంది చనిపోతూ వుండడం జరుగుతున్నది వెంటనే రియాక్షన్ వస్తే, వారిని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి వైద్యం చేయడానికి అవకాశం వుంటుంది అందువలన, దీనిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతయినావుంది ఇటువంటి దుర్ఘటనలు ఇంతకుముందు సూర్యాపేటలోను జగ్గయ్యపేటలోను జరిగాయి రెండవది—ఆఫీసర్సు కొల్యూడ్

కాకుండా యీ కల్తీ సారా వ్యాపారం జరుగుతున్నదని నేననుకోవడంలేదు ముఖ్యంగా మంగళగిరిలో రికార్డ్సు సీజ్‌చేసినప్పుడు ఈ ఆఫీసర్సుకు యిచ్చిన లంచాలు, బంగారం, పట్టుచీరెలు మొదలయినవన్నీ ఎకౌంట్ బుక్స్‌వలన కొంత సమాచారం తెలిసింది ఇలాంటి ఇన్‌ఫర్‌మేషన్ దొరికినప్పుడు ఆ ఆఫీసర్సుపై తీవ్రమైన చర్యలు తీసుకుని యికముందు యీ విధంగా జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది ప్రభుత్వం యీ విషయమై సీరియస్‌గా ఆలోచించాలి తరువాత కాంట్రాక్టు పద్ధతిలో కూడా మార్పు రావడంవలన, అదికూడా ఇటువంటి సంఘటనలు జరగడానికి దారితీస్తున్నది ఇదివరకు విలేజ్‌కి ఒకడు వుండెవాడు ఒకచోట జరిగినా, ఒకచోట జాగ్రత్తపడడానికి అవకాశం వుండేది ఇప్పుడు 19 కలిపి యివ్వడం సబ్ కాంట్రాక్టర్లకు రెస్పాన్సిబిలిటీ లేకుండా పోవడంవలన, ఒకచోట కల్తీగనుక జరిగితే మొత్తం ఆ గ్రామాలలో యిటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి ఒక పీపా కాకుండా పది పీపాలలోకూడా కల్తీ జరిగితే అది త్రాగినవారంతా కూడా యిటువంటి దుర్ఘటనలలో చిక్కుకుని వికలాంగులు కావడం చనిపోవడం జరుగుతున్నది మూడుసార్లు యిటువంటి దారుణమైన సంఘటనలు జరిగాయి అడ్మినిస్ట్రేషన్‌లో పైనుంచి క్రిందివరకూ సరిజూసి దీనికి లోపం ఎక్కడ జరుగుతున్నదో విచారించాలి ఈ అడల్టరేషన్ మొత్తం అడ్మినిస్ట్రేషన్ అంతా ప్రాకడంవలన ప్రజల ప్రాణాలు పోతున్నాయి ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని ఆలోచించి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా, గవర్నమెంటు యారక్ షాప్సు కాకుండా దొంగసారా బట్టీలు చాలా ఎక్కువైనవి వీటిని ప్రభుత్వాధికారుల అనుమతితోనే రన్ చేస్తున్నట్లుగా ప్రతిచోటా స్పష్టంగా కనబడుతున్నది ఇందులో సల్ఫేట్ కలపడం జరుగుతున్నది, యీ దొంగసారా బట్టీలలో కొంతమంది ఒక చీపురుపుల్ల ఎండ్రిన్‌లో ముంచి దీనిలో కలపడం జరుగుతున్నది పెద్ద మోతాదు అయితే త్రాగినవాళ్లు చనిపోతారు త్వరగా కైపు ఎక్కడంకొరకు యీ విధంగా చేస్తూ వుంటారు ఇక్కడ ఇంకొక విషయం కూడా వుంది 20, 30 వూళ్లు గ్రూప్‌చేసి గవర్నమెంటు సారాయి అంగళ్ళు పాట పెడుతున్నారు. దీనివల్లకూడా యీ విధంగా జరగడానికి అవకాశం ఏర్పడుతున్నది విడివిడిగా పెడితే యీ విధంగా జరగడానికి అవకాశం వుండదు అధికారుల మద్దతుతో యిప్పుడు కల్తీచేసి అమ్ముతున్నారు సూర్యాపేటలో యిటువంటి సంఘటన జరిగింది, ప్రభుత్వం యిప్పటికీ యీ విషయంలో అజాగ్రత్తగా వుండడం ఘోరమైన విషయం ఇందులో యింకొకటి కూడా వున్నది ఈ సారా త్రాగి చనిపోయినట్లుగా ప్రకటించడానికి యిష్టపడకుండా, అసహ్యంగా వుంటుందని నాచురల్ డెత్ అన్నవారు వున్నారు ఈ విధంగా ఆ అంకెలు కూడా యిందులో చేరని పరిస్థితి వున్నది సూర్యాపేటలో ఎక్స్-ఎం పి ఒకరు ఆ దుర్ఘటనలో చనిపోవడం జరిగింది బయటకు వస్తే అసహ్యంగా వుంటుందని, సంఘంలో ఆ కుటుంబానికి అగౌరవంగా వుంటుందని బయటకు రానివ్వకపోవడం జరిగింది మంగళగిరి సంఘటనలోకూడా

యిటువంటివి జరిగినట్లుగా తెలుస్తున్నది ముఖ్యమంత్రిగారు ఖచ్చితమైన ఆదేశాలు యిచ్చి ఏ పరిస్థితులలోనూ యీ కాపుడు సారాయి అంగళ్ళు లేకుండా చేస్తే బాగుంటుందని, లేకపోతే ప్రజల ఆరోగ్యానికి తప్పకుండా భంగం కలుగుతుందని మనవిజేస్తున్నాను

Sri M Narayana Reddy —Sir, in the Krishnaswamy Enquiry Report two measures were suggested to avoid this kind of incidents in future One is stoppage of unlicensed arrack shops, the other is that the Government supply to individual shops should be taken from Government depots directly to the sale shops in sealed containers If these two recommendations have been implemented perhaps this kind of incident would not have occurred Is there any difficulty for the Government to implement this particularly that the Government-supplied alcohol should be taken in sealed containers directly from Government depots to the sale shops to avoid adulteration of methyl alcohol or any other substance Has this been implemented? If not, is there any difficulty in doing so ?

The Minister for Labour,— Sri L Lakshmana Das, on behalf of the Chief Minister —Kambam Subba Reddy, a resident of Chillepalli, Huzurnagar Taluq and Baireddi Kesavareddi resident of Subbareddigudem of Nalgonda district obtained a licence in an auction held in September 1973 for retail sale of arrack in 22 licenced shops in Mangalagiri group of villages including Pedavadlapudi for the Excise year from 1-10-73 to 30-9-74 Between 18 5-74 to 20-5-74, 29 persons died and 181 persons were affected as a result of consumption of liquor supplied by the contractors

Investigation into this liquor tragedy Cr No 166/74 u/s 120 (B), 304 and 328 IPC was taken up by Cr Branch, CID Investigation disclosed that the contractor Subbareddy brought alcohol unauthorisedly in 12 barrels from Metro Cosmetics and Pharmaceuticals, Hyderabad, mixed water with it and distributed Chemical analysis of the liquor seized in the godown and shops at Mangalagiri, Pedavadlapudi and Tadepalli revealed that the liquor contained Methyl alcohol, a poisonous substance The viscera of the deceased was also found to contain methyl alcohol The contractor Subbareddi and his assistants Uppala Gangadhara Reddi, Tippana Raghavareddi and Vangala Bhiksham Reddi Dawood, Proprietor Metro Cosmetics and Pharmaceuticals and his assistants Jakaraiah and Mohd Hussain were arrested and remanded to judicial custody Efforts are being made to round up the remaining culprits involved in the offence After completion of investigation, charge-sheet will be filed against all the accused

The licences of the contractors were cancelled by the Excise Superintendent, Guntur on 28-5 74 under Sec 31 (b) of A P Excise Act, 1968 read with Rule 10 of A P Excise (Arrack Retail Vend Special Conditions of Licences) Rules 1969 Action is also being taken to forfeit the deposits of the contractors as per rule 39 of A P Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969 The Board of Revenue has also issued orders for re-auctioning of Mangalagiri group of arrack shops under rule 38 of A P Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969

In G O Ms No 1502 G A D, dated 30-5-74 orders have been issued sanctioning an ex-gratia payment upto Rs 500 to each of the families of the deceased and to the other victims who have completely and permanently lost their eye sight or otherwise permanently disabled and who have to incur expenditure for treatment

The Sub Inspector of Excise, Mangalagiri was placed under suspension and the enquiry is being conducted by the Excise Superintendent, Krishna The Circle Inspector of Excise Guntur Circle was transferred The Circle Inspector of Excise incharge of M/s Metro-Cosmetics and Pharmaceuticals Ltd, Hyderabad from where this spurious arrack was transported has been placed under suspension and the Director of Distilleries and Breweries had been appointed as Enquiry Officer The explanations of the Excise Superintendent, and the Asst Excise Superintendent, Guntur are being called for 11-00 a m

In this case Magisterial Enquiry has been ordered by the District Collector and his report is awaited

The following remedial measures are being considered

1 (a) the number of denaturants is proposed to be reduced

(b) Deletion of Methyl Alcohol from the list of denaturants

2 Supply of arrack to contractors from sealed containers and the contractors will be asked to sell only out of these containers

3 The scope for sale of arrack in sealed bottles in cities and towns is being examined

4 Tightening up of check on the functioning of Medical & Toilet preparation units and suspension of bogus licences are under study

5 At present arrack is being manufactured at Government units Narayan guda and Kamareddy in Telangana and in private Distilleries in Andhra region and supplied to the taluk Depots- The transportation of arrack from the Distilleries to the taluk depots involves the transport of large quantities of water It is therefore proposed to

transport only Rectified Spirit required for blending in arrack and depots This will require construction of additional accomodation installation of storage tanks

6 Establishment of Excise stations There are no Excise Stations in any of the 245 ranges of Telangana area No office building is provided to Sub Inspectors of Excise In Andhra area office buildings are available for 236 ranges only For the remaining 102 ranges no office building is provided

7 Compulsory retirement of Excise officials who have put in qualifying service but whose continuance would not be advisable in the public interest is proposed to be considered

8 The question of direct recruitment to the posts of Sub-Inspector to improve the standard of efficiency and integrity is under consideration

9 Kit boxes have been supplied to the Excise officials for testing the arrack stored in the shop

10 An officer in the rank of Deputy Inspector General of Police has been appointed for the purpose of Vigilance and Enforcement An enforcement scheme is being prepared Meanwhile intensity of raids on known illicit Distillation Centres is increased Supply of arack to the shops on demand over and above the Minimum Guaranteed Quantity is also being examined

శ్రీ వి శ్రీకృష్ణ —ఎక్కౌంట్సు సీజ్ చేసినప్పుడు లంచాలు యిచ్చినట్లుగా హైయ్యర్ అఫీషియల్సుకు - రికార్డ్సు దొరికినట్లుగా మాకు సమాచారం అందింది పత్రికలలో కూడా వచ్చింది లంచాల విషయంలో యాక్షను తీసుకున్నారా ? తరువాత ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చాఎన్నారు సూర్యాపేట ఉదంతం అయిన తరువాత వచ్చిన రికమెండేషన్సును అమలు చేస్తున్నారా లేక ఇప్పుడే వాటిని అమలు చేయమని ఆదేశాలిచ్చారా ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు —ఆ రిపోర్టు వచ్చాక అందులో వున్న ముఖ్యమైన రికమెండేషన్సును తీసుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం—డిపార్టుమెంటు ఇప్పుడే ఆలోచన చేసింది

re The Decision of the Government for the voluntary surrender of Surplus Lands as a consequence of Enforcement of land Ceiling Act

Sri M Narayana Reddy —Sir, as a result of the enforcement of the Land Ceiling Laws, surplus lands will be available in various parts of the State Many of the Land-holders who may have to surrender lands under Ceiling Act on payment of compensation are also willing to give voluntarily in favour of institutions of land-less people and Scheduled Caste people without compensation If these persons are allowed to surrender their

lands specified for these persons or institutions, it will be permitting them to sho v a charitable gesture Will the Government consider this aspect at the time of enforcing the Act or framing the rules under the Ceiling Act?

శ్రీ జె వెంగళరావు — ఈ విషయంలో నేనిదివరకు ఒకసారి చెబితే ప్రెస్‌లో కూడా కొంత తప్పుగా ప్రకటించడం జరిగింది సర్‌ప్లస్ లాండ్ హోల్డర్స్ ఎవరైనా వుంటే వారు ప్రభుత్వానికి సరెండర్ చేస్తే అప్పుడు దాని పంపకం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అంతేగాని డైరెక్టుగా వారే యిచ్చే పద్ధతిని ప్రభుత్వం ఆమోదించదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —ముఖ్యమంత్రిగారు చెప్పేది యాక్టుకు భిన్నంగా ఉంది యాక్టులో రైటాఫ్ సరెండర్ రైతుకు యివ్వలేదు—ట్రిబ్యునల్‌కు యిచ్చారు, ఏ సర్‌ప్లస్ లాండు తీసుకోవాలనేది

శ్రీ జె వెంగళరావు —రైటాఫ్ సరెండర్ యాక్టులో కూడా రైతుకే యిచ్చారు పేదవారికి గానీ, యిన్‌స్టిట్యూషన్సుకు గానీ దానం చేయాలంటే కాంపెన్సేషను లేకుండా — అర్బన్ హౌస్ సైట్సు కాంపెన్సేషను అడగకుండా గవర్నమెంటుకు సరెండర్ చేస్తే గవర్నమెంటు తీసుకొని పంపకం చేస్తుంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అట్లా అయితే రైతులు వారి యిష్టం వచ్చిన భూమిని సరెండర్ చేసే అవకాశం వస్తుంది ఆ ప్రొవిజను యాక్టులో లేదు

శ్రీ జె వెంగళరావు —అది వేరు, ఇది వేరు

## re Beating of an employee of the Secretariat while in Police Custody

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా ఇటీవల సెక్రటేరియటులో లా సెక్రటరీగారి స్టెనోగ్రాఫరును పోలీసులు అన్‌లాపుల్ కష్టడీలోకి తీసుకొని అన్‌లాపుల్ కస్టడీలో వుండగానే కొట్టడం జరిగింది సెక్రటేరియటులో ఫైల్ మిస్ అయిందని రిపోర్టు రావడం, పోలీసులు ఆయనను అరెస్టు చేసినట్లు చూపించకుండా నిర్బంధించి—కస్టడీలోకి తీసుకొని కస్టడీలో వున్నప్పుడే కొట్టడం జరిగింది అది బహిరంగం అయిన తరువాత పాత క్రైము వేసుకొని అరెస్టు చేసినట్లు చూపించడం జరిగింది సెక్రటేరియటులో— లా సెక్రటరీగారి స్టెనోగ్రాఫరుగా వున్న ఉద్యోగినే పోలీసులు యీ విధంగా నిర్బంధంలో పెట్టి కొట్టారంటే యిక సామాన్య మానవుని విషయంలో చెప్పవలసిన పనే లేదు ఈ విషయంమీద న్యాయ విచారణ జరుగుతూ వుండవచ్చు, కానీ ఇప్పటికి ఏ ఉద్యోగినైనా సస్పెన్షనులో పెట్టినట్లు కనిపించలేదు పెండింగ్ ఎంక్వయిరీ — ఎవరినైనా సస్పెన్షనులో పెట్టి తరువాత ఎంక్వయిరీ చేస్తే బాగుండేదని సూచన చేస్తున్నాను దీనిమీద స్టేటుమెంటు యివ్వాలని కోరుతున్నాను

Sri J Vengal Rao —On 1-6 1974 the Law Secretary lodged a complaint with the Police about the theft of some important Personal Files in his department The Police registered a case in Cr No 67/74 under section 380 IPC During investigation the Law Secretary expressed suspicion against his Stenographer Sri J Venkateswarlu The Police interrogated Sri Venkateswarlu about the loss of Personal Files in the Law Department and also searched his house on 1-6 1974 Sri Venkateswarlu was not arrested by the Police He was again interrogated by the Deputy Commissioner of Police, Crimes on the 2nd June 1974 He made an allegation that he was ill treated in the Central Crime Station in respect of which a Magistrial Enquiry by the Revenue Divisional Officer, Hyderabad West has been ordered The Enquiry Report of the Magistrate is awaited Further the Government have requested the 1st Member, Board of Revenue to conduct an enquiry and report on the circumstances leading to the loss of the said personal files and also apportion tho responsibility on the concerned

Pending the receipt of the Magisterial Enquiry Report and the Enquiry Report of the 1st Member, Board of Revenue, it may not be desirable to discuss the matter at this stage

11-10 a m శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —రిపోర్టు ఎప్పటిలోగా ఇవ్వాలని అన్నారు ?

శ్రీ జె వెంగళరావు —చాలా తొందరలోనే

## PAPERS LAID ON THE TABLE

### Amendments to the A P Bhoodan and Gramdan Rules, 1965 (G O Ms No 931, Revenue, Date 17-9-71)

Sri J Vengala Rao —Sir, I beg to lay on the Table a copy of the amendments issued to the Andhra Pradesh Bhoodan and Gramdan Rules, 1965 in G O Ms No 931, Revenue dated 17-9-1971, and published at pages 353-354 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 14th October, 1971 as required under sub section (3) of Section 34 of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965

### A P Chloral Hydrate (Chloral) Rules, 1972, under A P Excise Act, 1968

Sir, I further beg to lay on the Table a copy of the Andhra Pradesh Chloral Hydrate (Chloral) Rules 1974 issued under the Andhra Pradesh Excise Act, 1968 which have been published in Rules Supplement to Part II at pages 51-87 of the Andhra Pradesh Gazette, dated 31-1-1974 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968

AMENDMENT TO RULES UNDER A P BHOODAN AND GRAMDAN ACT, 1965 (G O Ms No 199, REVENUE (B) DATE 21-3-75)

Sir, I further beg to lay on the Table a copy of the amendment to the Rules made under the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965 issued with G O Ms No 199, Revenu (B), dated 21-3-1973 and published at page 81 in Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 3-5-74, as required under sub-section (3) of Section 34 of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965

Notification under G O Ms No 352, General Administration (Services-A) Dept, Dt 4 7-1973

Sir, I further beg to lav on the Table in compliance with the requirements of clause (5) of Article 320 of the Contitution of India, the notification issued in G O Ms No 352, General Administration (Services A) Department, dated 4-7-1973 under the proviso to Clause (3) of that article, rescinding the ad-hoc regulation issued with the notification in G O Ms, No 637, General Administration (Services-A) Department, dated 19-7-1967

Amendment to A P Public Service Commission Regulation, 1963 G O Ms No 400, G A (Services A) Dept dt 26-7-73

Sir, I further beg to lay on the Table in compliance with the requirements of Clause (5)of article 320 of the Constitution of India, the amendments made to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 under the proviso to Clause (3) of that article and published in the Notification issued in G O Ms No 400, General Administration (Servicees-A) Department dated 26-7-1973

Mr Speaker —Papers laid on the table

PAPER PLACED ON THE TABLE

Report on the decisions of the Business Advisory Committee Dt 21-6 74

Sri J Vengal Rao —Sir, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 21st June, 1974

Mr Speaker —Paper placed on the Table

## ANDHRA PRADESH LEGISLATIVB ASSEMBLY

### RLPORT ON THE DECISIONS OF THE BUSINESS ADVISOY COMMITTFE TAKEN AT ITS MEETING HELD ON 21st JUNE, 1974

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 21st June, 1974 in regard to the Business to be transacted in the Assembly

| | |
|---|---|
| 24-6-1974 (Monday) | First day of General Discussion on the Budget |
| 25-6-1974 (Tuesday) | Second day of General Discussion on the Budget |
| 26-6-1974 (Wednesday) | Third day of General Discussion on the Budget |
| 27-6-1974 (Thursday ) | Fourth day of General Discussion on the Budget |
| 28-6-1974 (Friday) | Fifth day of General Discussion on the Budget<br>Non-Official Business (Last two hours) |
| 29-6-1974 (Saturday) | Sixth day of General Discussion on the Budget and reply by the Chief Minister |

Hyderabad, J VENGALA RAO,

Dt 21-6-1974 *Leader of the House*

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1974-75, GENERAL DISCUSSION

Mr Speaker —Sri V Srikrishna to initiate the discussion

శ్రీ వి శ్రీకృష్ణ — అధ్యక్షా, నేను ఈ బడ్జెటు మీద మాట్లాడేటప్పుడు సహజంగానే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు కూడా చెప్పవలసి ఉంది వాటి ఇంపాక్టు మన బడ్జెటు మీద, మన ప్లానింగు మీద, మన ఎకానమీ మీద చాల ఉంటుంది, మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా కేంద్ర ప్రభుత్వ పాలసీలతో సంబంధం ఉంది అక్కడ కేంద్రంలోను ఇక్కడ రాష్ట్రంలోను పరిపాలన సాగించేది ఒకే పార్టీ ముఖ్యమంత్రుల సమావేశాలలో సమిష్టిగా చేసిన నిర్ణయాలు ఉన్నాయి వాటిలో మనం కూడా భాగస్వాములమే అన్నీ దృష్టిలో పెట్టుకుంటే మొత్తం ఎకానమీ ఎట్లా ఉంది అందులో మన భాగం ఎంత, మొత్తం ఎకానమీ ఎట్లా ఎఫెక్టు అవుతుంది — ఇవన్నీ కూడా పరస్పర సంబంధం ఉన్నవి 1974 మార్చిలో రాజ్య సభలో బడ్జెటు చర్చ జరిగినప్పుడు ప్రధానమంత్రి ఒక విషయం చెప్పారు We are here to work for Socialism because we believe, in the present circumstances in India, that path and that direction is the only way in which we can reduce inequalities ఈ మాట ఈ రోజున చెప్పింది కాదు ఆవడి నుంచి వరుసగా ప్రతి సంవత్సరం చెబుతున్నారు మరీ మరీ చెబుతున్నారు చెప్పినప్పుడు ప్రతిసారి టాటాలు, బిర్లాలు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు దేశం విరగబడి నవ్వుతోంది 25 సంవత్సరాలైన తరువాత ప్లానింగు ప్రారంభించి ఐదవ ప్రణాళికలోనికి వచ్చిన తర్వాత, మధ్య మూడు సంవత్సరాలు గడచిన తర్వాత అసమానతలు తగ్గుతున్నాయా పెరుగుతున్నాయా? జాతీయ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం నుంచి బయటపడిందా, ఇంకా సంక్షోభంలో మునుగుతున్నదా? మన ఆర్థిక వ్యవస్థ స్వయంపోషకంగా ఉందా లేక ఇతరులకు దాసోహం అయేట్లు ఉందా? ఈ విషయాలు పరిశీలించినప్పుడు చెప్పే మాటలకు వాస్తవంగా జరిగే మాటలకు ఎక్కడా సంబంధం లేదు రోజురోజుకు ఆర్థికంగా స్టాగ్నేట్ అయి సంక్షోభంలో మునిగిపోతున్నాం విదేశీ గుత్త సామ్రాజ్యవాదులకు ఇంకా కన్సెషన్సు ఇస్తున్నాము భారతదేశంలోని గుత్త సంస్థలకు పెట్టుబడిదారులకు లొంగి వారి ఒడిలో పడే ప్రమాదం స్పష్టంగా కన్పిస్తున్నది ఇది జరుగుతున్నంత కాలం భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా సుడిగుండంలో పడిపోతుంది ఇప్పుడు సుడిగుండంలోనే ఉన్నాం నావ ఎప్పుడు మునుగుతుందో తెలియదు రవీంద్రనాథ టాగూరు ఒక పాత్రను ప్రవేశపెట్టి ఈ విధంగా చెప్పారు "I do not solve any problem I take you from one crisis to another That is my leadership ఈ మాటలు అక్షరాలా కేంద్రంలోను రాష్ట్రాలలోను అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వాలకు వర్తిస్తుంది సంక్షోభం అని ఈ రోజున ఎందుకు అనవలసివస్తున్నది? ధరలు మన అదుపులో లేవు ప్రతి బడ్జెటు సమావేశంలోను ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తామని ప్రభుత్వం చెబుతూనే ఉంది డెఫిసిట్ ఫైనాన్సింగ్ తగ్గిస్తామని చెబుతూనే ఉంది ధరలు అదుపులో పెడతామని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని చెబుతూనే ఉంది ఆ విధంగా చెప్పని సందర్భం ఒక్కటి కూడా లేదు చెప్పిన మాటలు జరిగినది కూడా ఎప్పుడూ లేదు అందరికి తెలిసిన విషయమే ధరలు పెరుగుతూనే ఉన్నాయి ఈ గొలుసులో ముఖ్యమైన లింక్ ఆహార పదార్థాల ధరలు. పేదవారికే

కోసం స్టాండర్డ్ క్లాత్ తయారు చేయాలని ప్రభుత్వం అన్నది ప్రభుత్వం దాని ధరను 37 శాతం పెంచింది బ్లాక్ మార్కెటు సంగతి అట్లా ఉంచండి ప్రభుత్వమే వనస్పతిని రూ 2 లు పెంచింది రసాయనిక ఎరువులను 90 శాతం పెంచుతూ ఇటీవలనే ఉత్తరువు చేసింది సిమెంటు, ఇనుము సంగతి అందరికి తెలిసినదే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే— ప్రభుత్వం డిపార్టుమెంటల్‌గా చేసే పనులకు కూడా కంట్రాక్టర్లకు సప్లయి చేయడానికి ఇనుము బ్లాక్‌లో కొనుక్కొనివచ్చి ఇచ్చే దుస్థితి ఉందంటే ఏమనాలి? ఆర్ టి సి కి కావలసిన స్పేర్ పార్ట్సు మార్కెటులో కాని నష్టపడుతున్నాం కనుక రేట్లు పెంచవలసివచ్చిందంటూ మంత్రిగారు చెప్పారంటే ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా ఉందో తెలుస్తుంది ప్రభుత్వానికి ఉత్పత్తిపై కాని పంపిణీ విధానం మీద కాని ఏమైనా అజమాయిషీ ఉందా అని అడుగుతున్నాను ఏమీ కనబడడం లేదు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ విధానం విఫలమైనది ప్రొక్యూర్ మెంటు అనేది పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌లో లైఫ్ లైన్ అని చెప్పాలి 7-8 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేసామని నాలుగైదు నెలల్లో మార్కెటులోనికి రష్ చేస్తామని అంటున్నారు మీరు చేసిన ప్రొక్యూర్మెంటు వల్ల మార్కెటులో జనం కొనుక్కొనే ధరలపై ఏమైనా ప్రభావం ఉందా, లేక ఆకాశాన్ని అంటే ధరలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయా అనేది చూడండి అంకెలు చెబితే సరిపోదు దేశం మొత్తంమీద ధరలు అదుపులో పెట్టడానికి ఏమి చేసారు? ఏమైనా ప్రయోజనం కనిపించిందా? లేక ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల డిస్ట్రిబ్యూషన్ మెకానిజంమీద ఏ రకమైన ప్రభావం లేక అరాజకానికి దారి తీస్తున్నామా అనేది దృష్టిలో పెట్టుకోవాలి,

11 20 a m ధరలను గురించి చెప్పాలంటే 1966-67 లో 15 6 శాతము పెరిగింది అది మొత్తం స్వతంత్రం వచ్చినతరువాత రికార్డురైజు ఆ ఒక్క సంవత్సరంలో, 73-74లో 30 శాతము పెరిగింది అసలు దీన్నిగురించి ఆ దోళన ఏమయినా కనిపిస్తున్నదా? వారికి 30 శాతము పెరిగింది మనకు 29 మాత్రమే అనుకుని తృప్తి పడడంవల్ల ప్రయోజనం లేదు ఒక స్టేటులో కొస్త ఎక్కువ కావచ్చు మరొక స్టేటులో తక్కువ కావచ్చు ఆ తేడాతో సంతృప్తి పడకూడదు మన ఎకానమిలో గేలపింగ్ స్పీడులో పెరిగి ధరలను చూస్తే అవి అసమర్థతవల్ల తప్పుడు విధానాలవల్ల వచ్చింది ఆ లోటును సరిచేసుకోవాలి లేకపోతే ఎకానమీ ఏమవుతుంది? ఇండెక్సు నంబర్ ఆఫ్ హోల్‌సేల్ ప్రయిసెస్ 1961-62లో బేస్ 100 అయితే 71-72 లో 192 3కి పెరిగింది 1973-74 కి 282 0కి పోయింది, 61-62 నుంచి 71-72 వరకు పది సంవత్సరాలలో ఎంత పెరిగిందో ఈ రెండు సంత్సరాలలో అంత పెరిగింది మొత్తం పీరియడు చూసినప్పుడు ఏదో ఇతర రాష్ట్రముల కంటే తక్కువ పెరిగింది, ఆలిండియా యావరేజికంటే తక్కువ పెరిగిందని సమాధానాలు చెప్పడం సరికాదు ఎసెన్సియల్ కమోడిటిస్ ధరలు ఈ విధముగా పెరుగుతూంటే మన ఎకానమీ దివాలా తీస్తుంది అభివృద్ధి కుంటుపడుతుంది, క్రిందటి పర్యాయం యితర దేశాలలో ఎంత పెరిగిందనే దాని మీద సమాధానం యిచ్చారు అప్పుడు నా దగ్గర ఫిగర్సు లేవు ఇప్పుడున్నాయి ఎక్కడ ధరలు పెరిగాయంటే పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాలలో పెరిగాయి కాని సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాలలో ఉత్పత్తి, పంపిణీలను అజమాయిషీలో పెట్టే దేశాలలో ధరలు 26

సంవత్సరాలనుంచి పెరగకుండా ఒకేరేటు దగ్గర నిలబెట్ట గలిగారు అది దృష్టిలో పెట్టుకుని మన ఎకానమీలో ధరలు పెరగకుండా చూడాలి సోషలిజం అని కేవలం కబుర్లు చెప్పడం తగ్గించి సోషలిస్టు దేశాలలోని విధానాలను ఆచరణలో పెట్టాలి వరల్డ్ కాపిటలిస్టు కంట్రీస్‌లో ధరలు పెరిగిన మాట వాస్తవం అమెరికాలో 1960 నుంచి 71 వరకు 41 7 శాతము పెరిగింది బ్రిటనులో 75 1 శాతము పెరిగింది ఫ్రాన్సులో 67 9 శాతము పెరిగింది పశ్చిమజర్మనీలో 45 9 శాతము పెరిగింది జపానులో 93 3 శాతము పెరిగింది అయితే 26-27 సంవత్సరాలనుంచి ధరలు పెరగకుండా అదుపులో పెట్టే మెకానిజమును ఆచరణలో పెట్టిన దేశాలున్నాయి మన ఆర్థిక వ్యవస్థలో మనం ఫారిన్ ట్రేడును ఫారిన్ యిండెబెడ్‌నెస్‌తో అత్యధిక భాగం సంక్షోభం ఉన్న దేశాలతో లింక్ అప్ చేసుకుని బ్రహ్మముడి వేసుకుని కూర్చున్నాం. ఇన్ని సంవత్సరాలనుంచి ఏమైనా పాఠాలు నేర్చుకున్నామా అంటే లేదు మళ్లీ కన్సెషన్సు మొదలు పెట్టాం కార్సు మాన్యుఫ్యాక్చరింగు హిందుస్థాన్ జనరల్ మోటార్స్‌కి 30% యిచ్చాము.

బొంబాయిలో ఆయిల్ ఎక్స్‌ప్లొరేషనులో అమెరికాకు కంట్రాక్టుయిచ్చి సగం ఆయిల్ యిచ్చి తక్కినది వరల్డు మార్కెట్టు రేటుకి కొనడానికి ఏర్పాట్లు చేయబోతున్నాం ఇ సి ఐ ఎల్‌లో డాక్టర్సుకి పనికివచ్చే మెడికల్ యిన్‌స్ట్రుమెంట్సును అక్కడ వర్కర్సు తయారు చేస్తామంటే వారిని ఎన్‌కరేజీ చేయకుండా ఫిలిప్స్‌కి యిస్తున్నారు కోల్ యిండస్ట్రీలో జపాన్ పార్టిసిపేషన్ తీసుకురావడానికి ఆలోచన ప్రారంభం అయినది ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించడం లేదు ఇదివరకు ఎంతమంది ఎన్ని సలహాలు చెప్పినా 1966 వ సంవత్సరం జూనులో రూపాయి విలువను తగ్గించి డీవాల్యూ చేశారు మన ఎకానమీని సరియైన పద్ధతులలో, ధరలను అదుపులో పెట్టే పద్ధతిలో, అన్‌ఎంప్లాయిమెంటును సాల్వుచేసే పద్ధతిలో, క్రయిసిస్ గడిచే పద్ధతిలో నడపాలి జీవిత స్థాయి పెరిగే నిర్దుష్టమైన విధానాలను తీసుకోకపోతే సాధ్యం కాదు ఎందుకివన్నీ జరుగుతున్నాయి? మనం ప్రాజెక్టులు కడుతున్నాం ఇది ఒక మనదేకాదు దేశం మొత్తంలో మనం భాగస్థులం నాగార్జున సాగర్ తీసుకోండి లాంగ్ జెస్టేషన్ పీరియడ్ ప్రాజెక్టు మొదలు పెట్టడంవల్ల వందలకొలది కోట్లు ఇన్వెస్టుచేసి రిటర్న్సు తక్కువగా వచ్చి అదొక వైట్ ఎలిఫెంటులాగ తయారైంది వీటికి సంబంధించిన కొంత యిన్‌ఫర్మేషన్ యిస్తున్నాను. దేశం మొత్తంమీద 230 యిరిగేషను ప్రాజెక్టులున్నాయి వాటిలో 155 మేజరు ప్రాజెక్టులు 75 మైనరు ప్రాజెక్టులు వాటిమీద ఖర్చు రూ 1722 కోట్లు అవుతున్నదనుకుంటే తరువాత అది రూ 1911 కోట్లు అయి యిప్పుడు రూ 3633 కోట్లవరకు పెరిగింది వీటివల్ల 48 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం ఉంటుందనుకుంటే అది 17 లక్షలకు మాత్రమే సాధ్యమని తేలింది పెట్టుబడి మూడు రెట్లు పెరిగింది కాని దాని యిరిగేషన్ పొటెన్షియల్ 48 లక్షలనుంచి 17 లక్షలకు తగ్గింది మన ఎకానమీ యిట్లా ఉంటున్నది కనుక యికనుంచి సోషలిజం అనే మాట మాట్లాడవద్దు

ఒక ప్లానుంది కొన్ని టార్గెట్సు ఉన్నాయి పెట్టుబడి మూడురెట్లు పెరిగి టార్గెట్సులో మూడవవంతు కూడా రిటర్న్సు రాకపోతే అదేమి ప్లాను ? మన ప్రాజెక్ట్సు చూడండి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ రూ 283 కోట్లకు పెరిగింది పోచంపాడు రూ 40 కోట్ల నుంచి రూ 116 కోట్లకు పెరిగింది శ్రీశైలం ప్రాజెక్టు పదిరెట్లు పెరిగింది ఈ విధముగా ప్రాజెక్ట్సు జెస్టేషను పీరియడులో రిటర్న్సు లేక ఆర్థికంగా దెబ్బ తింటున్నాం నాగార్జునసాగర్‌కు 15 కోట్లులో 5 కోట్లు తగ్గింది అందులో కేంద్రం ఔట్‌సైడ్ ది ప్లాన్ యివ్వవలసినది ప్రామిస్ చేసినది ఖచ్చితంగా తెచ్చుకోడానికి ప్రయత్నం చేయకపోతే ఈలోగా కాస్టు పెరిగి వైట్ ఎలిఫెంటుగా తయారవుతుంది ఇక డిఫిసిటు ఫైనాన్సింగ్ మనకు లోటు బడ్జెటు రాగానే ఏమి చేస్తున్నాం, ద్రవ్యోల్బణం అసలు ఈ ధరలు పెరగడానికి ప్రధానమైన కారణం ద్రవ్యోల్బణమే కేశవ్ అయ్యంగారు ఏమి చెప్పారంటే Inflation is a mistress which divorces its own lover ఎవరు యిన్‌ప్లేషనును కౌగలించుకుంటారో వారినే మ్రింగేసే ప్రియురాలు అన్నారు ద్రవ్యోల్బణం విడిచిపెట్టి ధరలను ఎంతకాలం అదుపులో పెట్టలేరో అంతకాలం ఎనార్కీ తప్పదు రెండవది రిసోర్సెస్‌ను మొబిలైజు చేసుకోడానికి ప్రయత్నం జరగాలి దీనికిగాను ప్లానుకు పెట్టే పెట్టుబడిని ఆపనవసరంలేదు దానికి కావలసిన పెట్టుబడిని రాబట్టుకునే పద్ధతులలో తెచ్చుకోవాలి గట్టిగా మాట్లాడితే రూరల్ సెక్టారులో రాబట్టుకోండంటే రాజు కమిటీ రిపోర్టు అమలుచేయాలంటే దాని మీద కేంద్రం అడిగిన దానికి సమాధానాలు 6 రాష్ట్రాలు మాత్రమే యిచ్చినవి ఏమని? రూరల్ సెక్టారులో లెక్కలు తయారుచేయలేక కన్‌ఫ్యూజన్ వస్తుంది చేయడానికి మెకానిజం ఉండదని రూరల్ సెక్టారులో రాబట్టే అవకాశం లేదని సమాధానాలు యిచ్చినవి ఆరు రాష్ట్రాలు తక్కిన రాష్ట్రాలు మూగనోము పట్టుకుని కూర్చున్నవి.

11 30 a m ఎక్కువ లాభాలు ఆర్జించే రూరల్ సెక్టారు లాండ్‌లార్డ్ వత్తిడి రాష్ట్ర ప్రభుత్వము పైన ఎక్కువగా వుంటున్నది ఆ వత్తిడివల్ల అమలుజరుపలేక డెఫిసిట్ ఫైనాన్సింగ్‌కి ధరలు పెరిగేదానికి కారణమవుతున్నారు ఆ రకముగా చేస్తే రీసోర్సెస్‌ని మోబిలైజ్ చేయడానికి వీలుకాదు బ్లాక్ మనీని బయటకు తీయడానికి ఎందుకు ప్రయత్నము చేయరు? వాంఛూ కమిటీ రిపోర్టు వుంది అనేక కమీషన్స్ వేశారు కమిటీ ఇచ్చిన రిపోర్టుపైన చర్య తీసుకోనపుడు ఆ కమిటీలు వేయడమెందుకు? కేంద్రప్రభుత్వము చేయవలసిన పని అది చేయకుండా, కేంద్రము సూచించిన ~~~ రాష్ట్ర ప్రభుత్వాలు చేయకుండా రీసోర్సెస్‌ని మోబిలైజ్ చేయక డెఫిసిట్ ఫైనాన్సింగ్‌తో పోతే ఈ క్రైసిస్ తప్పగనేది దృష్టిలో పెట్టుకోవాలి ప్రైవేటు సెక్టారు కూడ మంచి వనరులను కనిపెట్టినది వారు బ్యాంక్సునుంచి అప్పులు తీసుకొంటున్నారు మోనోపలీకి గవర్నమెంటు లిస్టు ఔట్ చేసిన 75 కుటుంబాలే బ్యాంక్సునుంచి రూ 556 కోట్ల వరకు అప్పులు తీసుకొన్నవి కోట్లకు కోట్ల రూపాయల పెట్టుబడి పెరిగిన వారి కుటుంబాలకు జాతీయ బ్యాంక్సు నుంచి అప్పులు యివ్వవలసిన అవసరము ఏమి వచ్చినది ? వారు సంపాదించిన లాభమును తిరిగి పెట్టుబడి పెడుతున్నారా అంటే ప్రాఫిట్ అకౌంటునే చూపించరు అది అంతా బ్లాక్ లోకి పోతున్నది ఇన్వెస్టిమెంటుకి రావడము లేదు ప్రజలకు కావలసిన అవసర వస్తువుల మీద ఇన్వెస్టు చేయకుండా అన్ని పన్నులు ఎగగొట్టి సంపాదించిన లాభములను స్పెక్యులేషన్

మీద ఉపయోగపెడుతున్నారు ప్రైవేటు సెక్టారు అది చేస్తున్నది దేశములో ఉత్పత్తి అయ్యే వస్తువుల కంటె ద్రవ్యోల్బణము డబ్బు ఎక్కువగా పెరుగుతున్నది Money supply has gone faster than real output. Average compound rate of growth in money supply over the last 20 years being 8 6% compared to 3 3% for production ఉత్పత్తి పెరిగినది 3 3 శాతము కాని మనీ సప్లయి పెరిగినది 8 6 శాతము దీనిని ఎట్లా పెంచారో లెక్కలు యిస్తాను 1950-51 లో మని సప్లయి రూ 2,016 కోట్లు, 1958-59 కి 2,217 కోట్లు అయినది 1960-61 లో 2,268 కోట్లు, 65-66 నాటికి 4,529 కోట్లు 70-71 నాటికి 7,140 కోట్లు, 71-72 కి 8,138 కోట్లు, 72-73 కి 9,231 కోట్లు, జులై 73 నాటికి 9,283 కోట్లు, జులై 1974 నాటికి 9,794 కోట్లు అంటే రెండు వేల కోట్లనుంచి పది వేల కోట్లకు పెరిగినది దేశములో ద్రవ్యోల్బణము ఈ రకముగా పెంచుతూ పోతే, ఉత్పత్తి పెరగకుండా వున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వాలు ఏదో చేస్తామనడము తప్ప ఏమీ చేయలేరు మనవల్ల సాధ్యముకాదు ధరలను ఈ రకముగా పెరగనిస్తే దేశములో అరాచకము వస్తున్నది కమర్షియల్ బ్యాంకునుంచి డబ్బు తీసుకునే పద్ధతి సాగినన్నాళ్లు సాగినది రాష్ట్ర ప్రభుత్వాలు ఓవర్‌డ్రాఫ్టుతో నడిచినవి 1972 లో కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాల రెస్క్యూకి వచ్చి వాటిని ఒక ఒడ్డుకి ఎక్కించినది చీట్లపేక ఆడే తండ్రి చేసిన అప్పులన్నింటిని తన కొడుకు తీసివేస్తే బాకీలు ఏమీ లేవుకదా అని మరల తండ్రి ప్రామిసరీ నోట్లు వ్రాసినట్లు, మరొక రూపములో షెడ్యూల్డు బ్యాంక్సునుంచి అప్పులు తీసుకొనే ప్రయత్నము చేసి అప్పులు పెంచడానికి ప్రయత్నము చేస్తున్నారు ఉత్పత్తిని పెంచడానికి ఉపయోగపడే దానిపైన వినియోగించకపోతే మన మొత్తము ఆర్థిక వ్యవస్థ కూలిపోయే ప్రమాదము ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను నాన్ ప్లాన్ డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ ప్లాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ కంటె డిస్‌ప్రొపోర్షనేట్‌గా పెరుగుతున్నది దీనిని ఎనలైజు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ నాన్ ప్లాన్ డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచరును తగ్గించడానికి ప్రయత్నము చేయాలి డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచరును మిస్ మేనేజ్ చేస్తున్నాము సరియైన పద్ధతిలో ఉపయోగిస్తున్నామా లేదా అనే దానికి అనేక ఉదాహరణలు చెప్పవచ్చును ఇచ్చిన ప్రతి పైసా సరిగా వినియోగపడుతున్నదా? అనుకొన్న ప్రయోజనము కోసము ఉపయోగపడుతున్నదా, దుర్వినియోగమవుతున్నదా అనేదానిపైన అజమాయిషీ వుండవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను మొత్తము ఎక్స్‌పెండిచర్‌లో మన షేరు 1965-66 లో 59 4 శాతము వుంటే 73-74 వచ్చేటప్పటికి 46 4 శాతానికి వచ్చినది ప్రొపోర్షన్ తగ్గుతోందనడానికి ఉదాహరణ చెబుతున్నాను ఇది తగ్గినంతకాలము మన ఎకానమీ క్రైసిస్‌లో వుండక తప్పదు ధరలు పెరగకతప్పదు దీనినుంచి బయటపడలేము దీనిని సరిచేసుకొనలేకపోతే నష్టము కలిగే ప్రమాదము వుంది ప్లాన్ టార్గెట్స్ నాలుగవ ప్రణాళికలో 20 శాతము తగ్గినది ప్లాన్ ఔట్ లే పబ్లిక్ సెక్టారులో రూ 15 902 కోట్ల నుంచి 16,200 కోట్లు అయినది ఔట్‌లే పెరుగుతున్నది టార్గెట్స్ తగ్గుతున్నవి ప్రణాళికలను జయప్రదము చేయాలి, అందరూ

సహకరించాలి అని చెబుతూ వుంటాము కాని ప్లాన్ ఎకానమీలో కొన్ని టార్గెట్స్ పెట్టుకొన్నప్పుడు కొన్ని ఎస్టిమేట్స్ వేసుకొన్నప్పుడు కొద్ది తేడాలతో వాటిని సాధించడానికి ప్రయత్నము చేయాలి క్రమశ్వము ప్లాను అనగానే మేము సంతృప్తి పడి వారి వెనుకనే రావాలా అందువల్ల వారు తమ పద్ధతులను సరిచేసుకొనకుంటా ఏమి చేసినా మన ఆర్థిక విధానము సంక్షోభములో పడడము తప్ప ఏ సమస్య పరిష్కారము కాదనే చెప్పాలి మన ప్లాన్ సైట్‌లే పెరుగుతున్నది రిటన్స్‌యొక్క ప్రొపోర్షన్ తగ్గుతున్నది ప్రైవేటు బిజినెస్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి 1971–72 లో రూ 931 కోట్లు, 72–73 లో 1123 కోట్లు, 1973–74 లో 1386 కోట్లు యిచ్చారు వాటికి బ్యాంక్ యిచ్చే అడ్వాన్సుల ప్రొపోర్షన్ పెరుగుతున్నది వారు ఆర్జించిన లాభాలను పెట్టుబడిగా పెట్టినది 1972–73 లో 90 కోట్లు వుంటే 73–74 లో 70 కోట్లకు తగ్గినది అంటే వచ్చిన లాభాలను దేశానికి ఖర్చు పెట్టకుండా భోజనము చేస్తున్నారన్నమాట ఒక లక్ష్యము ప్రకారము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు పోవడానికి ప్రయత్నము చేయబోతే కొన్ని అరాచక శక్తులు అడ్డు పడుతూ వుంటాయి వారికి ప్రోత్సాహము ఇస్తున్నామనేది దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త పడకపోతే ఈ ప్లాన్ ఎకానమీలో మనము ముందుకు వెళ్ళలేమని చెప్పవలసి వుంటుంది

దేశంలో వస్తువుల ధరలు ఎప్పుడు పెరుగుతాయి ? వస్తూత్పత్తి తగ్గినప్పుడు

11 40a m పెరుగుతాయి దేశంలో సరుకుతక్కువగా ఉత్పత్తి అయి కావాలన్న డిమాండ్ ఎక్కువగా వున్నప్పుడు ఆ సరుకు ధర పెరుగుతుంది అలా పెరిగినప్పుడు కాస్త అర్థం వుంది, కాని దేశంలో ఉత్పత్తి బాగా పెరిగినప్పటికి ధరలు పెరుగుతున్నాయి అంటే అర్థం ఏమిటి ? ముఖ్యమంత్రిగారు ఫుడ్‌గ్రెయిన్స్ ప్రొడక్షన్ 31 పర్సెంట్ పెరిగిందన్నారు దేశంలో ఆహారపదార్థాల ఉత్పత్తి ముఖ్యంగా రైస్ ఉత్పత్తి 41 లక్షల టన్నులనుండి 52 లక్షల టన్నులకు పెరిగిన తరువాత అదే సమయంలో 55 రూపాయలున్న ధాన్యం బస్తా 100, 110 రూపాయలు అయింది కనుక ఉత్పత్తితో నిమిత్తం లేకుండా ధరలను విపరీతంగా పెంచుతున్నారు ధరలను అదుపులో పెట్టకపోతే ప్రయోజనం లేదు చెక్‌పోస్టులు ఎత్తేశాము కాబట్టి ధరలు తగ్గుతాయని ముఖ్యమంత్రి గారు హైదరాబాదులో ప్రతి పేటలో వారికి సన్మానం చేసినప్పుడు చెప్పారు ఈనాడు బజారులో బ్లాకు మార్కెటు రేటు, సూపరుబజారులో రేటు చూస్తే ఎంత ధర పెరిగింది తెలుస్తుంది ధరలు పెరుగుదలను అరికట్టకుండా కేవలం అంకెలు చూపినంతమాత్రాన ప్రయోజనం ఏమీ వుండదు, రైస్ ధర 73–74 లో 35 2 పర్సెంటు పెరిగింది కాటన్ 72 3 పర్సెంట్ పెరిగింది కాటన్ ప్రొడక్షన్ చూస్తే 65 లక్షల బేళ్లు తయారవుతున్నది ఆయిల్ సీడ్స్ 2 7 మిలియన్ టన్స్ పెరిగాయి ధర 41 4 పర్సెంటు పెరిగింది గ్రౌండ్‌నట్ 3 9 మిలియన్ టన్నుల నుండి 5 6 మిలియను టన్నులకు పెరిగింది. ధర 88 4 పర్సెంటు పెరిగింది పెరిగిన ధర అంతా కన్స్యూమరు మీద పడుతున్నది ఈ దుర్మార్గం ఎక్కడ వున్నదో, ఏ శక్తులు ఇలా ధరలను పెంచుతున్నాయో పరిశీలించి అరికట్టించాలి బడ్జెటు స్పీచ్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పారు "substantial recovery of the State economy " but at another place we find "some what disturbing trend in regard to

rising prices'' అని, ఇలా చెప్పి సంతృప్తిపడితే మాత్రం మనం ప్రమాద స్థితిలో పడతాము వాతావరణం వాగుంది కాబట్టి పంటలు పెరిగాయి అని అనుకుంటున్నాము వాతావరణ పరిస్థితులమీదే ఆధారపడితే మనకు ప్రమాదం తప్పదు బేసిక్‌గా మన విధానంలో మార్పు రావాలి క్వాలిటేటివ్‌గా మార్పులు తీసుకురావటానికి ప్రయత్నం చెయ్యాలి నేచురల్ కెలామిటీస్ అని ఆనందభైరవి బదులు ముఖారి రాగం పాడితే ప్రయోజనం లేదు ఒకసారి గోపాలరెడ్డిగారు ఈ సంవత్సరం ముఖారి రాగం పాడతాను అన్నారు

శ్రీ జె పెంగళరావు —శుభం కోరండి అశుభం ఎందుకు కోరతారు ?

శ్రీ వి శ్రీకృష్ణ —శుభం కోరే చెబుతున్నాము కాని ప్రభుత్వం మన ఆర్థిక విధానాన్ని దిగజార్చే విధానం అవలంబిస్తున్నది మేమిచ్చే సలహాలు వినండి ఆచరణలో పెట్టండి ఎంతవరకు మేము చెప్పేది సాధ్యమో అర్థమవుతుంది చదివో వినో నేర్చుకోండి సోషలిజం వ్యవస్థకు మీరు చేస్తున్నది ఏమిటి ? దేశంలోని ఆర్థిక వ్యవస్థను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టటమా ? టాటాలు, బిర్లాల చేతుల్లో పెట్టటమా ? సామాన్యుని జీవితం దినదినానికి దిగజార్చటమా ? ప్రజలలో వ్యత్యాసాలను ఇంకా పెంచటమా ? సోషలిజం అంటే కష్టాలు, చాకిరీ కొందరికి డబ్బు సుఖం కొందరికి అని అర్థమా ? ప్రొక్యూరుమెంట్ లెవి అన్నారు వరంగల్లు జిల్లాలో ఒక రైతును పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లి చితకబాదారు ఎక్కడైనా ధనికుడు మిల్లరు తప్పు చేస్తే అరెస్టు చేసినా జైలుకు పంపినా ఉగాది కానుక అని విడుదల చేస్తున్నారు ఒక ప్రక్క టాటాలకూ బిర్లాలకూ సేవ చేద్దాం, మరోప్రక్క కామన్ మ్యాన్‌కు సేవ చేద్దాం అంటే అది కుదరదు వుయ్ కాన్‌ట్ ప్లీజ్ బోత్, పెద్ద భూస్వాములను కళ్ళెంలో బిగించండి కామన్ మ్యాన్‌కు సేవ చేయండి ప్రభుత్వం ఆ ధైర్యం వహించకపోతే ఏదీ సాధ్యంకాదని మనవి చేస్తున్నాను సూపరుబజారులో 73 జూన్‌నాటకి 74 జూన్ నాటికి ధరలు చూడండి, ఎంతగా పెరిగాయో తెలుస్తుంది 73 జూన్‌లో ముతక బియ్యం రూ 1 34 పైలు వుంటే ఇప్పుడు 1 85 అయింది మసూరి బియ్యం అప్పుడు 1 60 వుంటే ఇప్పుడు 2 05 అయింది కాస్త నాణ్యమైన బియ్యం అప్పుడు 1 75 వున్నది ఇప్పుడు 2 10 అయింది గోధుమలు అప్పుడు 98 పైసలు వుంటే ఇప్పుడు రెండు రూపాయలు, రెండు రూపాయల పది పైసలకు పెరిగింది శనగపప్పు అప్పుడు రూ 1 83 వుంటే ఇప్పుడు 3 85 అయింది చింతపండు అప్పుడు రూ 2 65 వుంటే ఇప్పుడు 4 90 అయింది ధరలు ఈ విధంగా పెరుగుతున్నప్పుడు మేము శుభం పలకాలో అశుభం పలకాలో మీరే ఆలోచించండి ధరలను ఇంకా పెంచండి ప్రజలను పీక్కు తినండి ప్రభుత్వ విధానంలో మౌలికమైన మార్పు తీసుకురాకపోతే ఈ పద్ధతి పోదు ఈనాడు బజారుకు పోతే పంచదార ధర పెరిగింది సిమెంటు ధర పెరిగింది సబ్బుల ధర పెరిగింది ఎరువులు, ఇనుము, బటలు అలా ప్రతి వస్తువు ధర పెరిగింది ఇలా ధరలు పెరుగుతూవుంటే ప్రజలు ఎలా జీవించాలి ? So not only is the commonman but the Government also is a victim of it ఇప్పుడు ఎకానమిస్ట్స్ అంచనా డిఫిసిట్ రూ 800 కోట్లు, అది లేకుండా చేయాలంటే ప్లానును స్కాటిల్ చేయాలి, లేదా ద్రవ్యోల్బణం పెంచాలి, ప్లాన్ ఎట్లా 11-50 a m

స్కాటిల్ చేస్తారు? క్రిందటి సంవత్సరము లోటుబడ్జెటు 15 కోట్లు, యిప్పుడు 3 కోట్లు పెంచారు. డెఫిసిట్ ఫైనాన్స్ పెంచుతున్నారు. 20 కోట్లు వుండదు, యింకా ఎక్కువ కాబోతుంది. మీరు వేసే అంచనుబట్టి బడ్జెటు పెట్టిన తరువాత ధరలు ఎట్లా వుంటున్నాయి? ఇనుము ధర ఏమి వుంది. సిమెంటు ధరను మీరే స్వయంగా పెంచారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి, కూలిరేటు పెంచుతప్పదు ఏమి చేస్తారు? ధరల పెరుగుదలవల్ల కాస్టు ఆఫ్ ది కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ప్రాజక్ట్సు పెరిగిపోతున్నది. రెండవ పైపు ఎన్‌హాన్సుమెంటు ఆఫ్ డి ఎ మీకు కొలకరాని రొయ్యగా తయారు అయింది. ఇదివరకు సంవత్సరానికి మూడుసార్లు పెంచుతుంటే యిప్పుడు ప్రతి రెండు నెలకు పెంచి తీరాలి. దానివల్ల నాన్‌ప్లాను ఖర్చులు, ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు పెరుగుతున్నవి, 20 కోట్లు యింక ఎక్కువ కాబోతుంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వము కలసి దేశాన్ని ముంచబోతున్నాయని చెబుతున్నాను. ఎందుకంటే యివి, ఫ్యాక్ట్సు కావంటే చెప్పండి. గత అనుభవాన్నిబట్టి చెప్పండి. ఈ డిఫిసిట్ పెరగడమువల్ల వున్నటువంటి ప్లానును కత్తిరించవలసి అవసరం వస్తుంది. ఫస్టు ప్లానులో తీసుకున్నటువంటివి — 17 సంవత్సరములు అయినా యింకా స్పిల్ ఓవర్ వర్క్సు క్రింద యిప్పటికి వస్తున్నాయి. మనము పెట్టె గవర్నమెంటు ప్రతి విషయములోను పూర్తి చేయడానికే సరిపోయేడిగా వుంది. వృద్ధి కూడు పండుగాని తినే లక్షణము లేదు. ముందుకు పోయే అవకాశము లేదు. టాక్సెస్ విషయములో రిసోర్సెస్ అన్నారు. ఎన్నో విషయాలు చెప్పాము, బ్లాకుమనీ బయట పెట్టాలి. పరిశ్రమలు సక్రమంగా నిర్వహణ చేసి వాటి ప్రాఫిట్సు నుండి రాబట్టాలని చెప్పాము. టాప్-హెవీ అడ్మినిస్ట్రేషన్, దుబారా అరికట్టాలని చెప్పాము. ఖరుకు ఒకటి మాత్రం చేయగలిగింది చెయాలి. చేస్తే ప్రభుత్వానికి సహకారముంటుంది. Incidence of direct taxes on agricultural income at less than 1% of domestic production from agriculture వ్యవసాయము నుండి వుత్పత్తి అయ్యే సరుకు మొత్తము విలువ లెక్క కడితే ఒక పర్సెంటు మాత్రము టాక్సు రూపముగా వసూలు చేయడం జరుగుతోంది. Total yield from direct taxes Rs 1.0 crores 1967-68 నుండి 71-72 వరకు అట్లాగే వుంది, కాని పెరుగలేదు. దేశములో యీ టాక్సు పెరుగలేదు. అగ్రికల్చర్ రెవిన్యూ డైరెక్టు టాక్సు ఆన్ అగ్రికల్చర్. ఈ పీరియడ్‌లో ధరలు మాత్రము 30 40 శాతము పెరిగాయి. ఉత్పత్తి అయ్యే సరుకు పెరుగుతోంది. వారు బ్యాంకుల నుండి ఆగ్రో ఇండస్ట్రీస్ నుండి యితర చోట్ల నుండి సౌకర్యాలు, పెట్టుబడులు పొంది అభివృద్ధి అయ్యారు. వంద ఎకరాలు పత్తి యిండస్ట్రీ పెట్టి లక్షాధికారులు అవుతున్నారు. గుంటూరు నుండి వస్తారు, వరంగల్‌లో పొగాకు వేస్తారు, మిర్చి వేస్తారు, కోట్ల రూపాయలు సంపాదించి ధరలు పెరగడానికి కారణము అవుతున్నారు, వారు ప్రభుత్వము నుండి సౌకర్యాలు పొందుతున్నారు, ప్రజల నుండి సౌకర్యాలు పొందుతున్నారు. కాని టాక్సులు చెల్లించడము లేదు, అగ్రికల్చర్ యిన్‌కం మీద యిన్‌కం టాక్సు ఎగ్గొట్టడానికి అన్ని విధాల ప్రయత్నము చేస్తున్నారు. అగ్రికల్చర్, యిండస్ట్రీ, యిన్‌కం టాక్సు కొరకు కలిపి చేయాలి. దానిని విచారణలో పెట్టుకోవాలి. Share of this total tax revenue from agriculture

for the State declined from 12% in 1967-68 to 6.8% in 1971-72 అన్ని స్టేట్సుకు సంబంధించి లెక్క పెస్తే 67-68 నుండి 71-72 వరకు మొత్తము రెవిన్యూలో యీ అగ్రికల్చర్ రెవిన్యూ 12 శాతము నుండి 6 3 శాతముకు దిగింది అందుకని మేము చెప్పేది గ్రేడెడ్ టాక్సేషన్ సిస్టం పెట్టండి కొన్ని కేటగరీ రైతులను ఎగ్జంప్టు చేయండి బెనిఫిట్ పొందే వాళ్ల వసూలు చెయండి, ఓపెన్‌గా నచ్చ చెప్పచేయండి రైతులకు చెప్పాలి, ద్యాంకుల నుండి బెనిఫిట్ పొందినప్పుడు యితర విధాల సౌర్యాలు పొందినప్పుడు వారి నుండి ఆ విధంగా వసూలు చేయడానికి అభ్యంతరము లేదు Because at the cost of the whole exchequer they got that benefit

శ్రీ జె వెంగళరావు - శ్రీకృష్ణగారు మంచి సూచనలు చేస్తున్నారు. అవి దృష్టిలో పెట్టుకొని చేయాలి

శ్రీ వి శ్రీకృష్ణ —ఇప్పటికైనా చేస్తే మంచిదే ఏదైతే ప్రాజక్టు బెనిఫిట్ పొందిందో దాని నుండి తీసుకొని కామన్‌పూల్‌గా చేసి అందులో నుండి యిన్వెస్టు చేస్తూ మిగతావాటిని అభివృద్ధి చేయవచ్చు అలాంటిది జరిగిననాడు చిన్న రైతు దెబ్బ తినదు ప్రభుత్వము నుండి డబ్బు తీసుకొని లాభాలు పొందినవారి మీద పెస్తే అభ్యంతరం లేదు పోతే భూసంస్కరణలు, దానధర్మాలు చేసుకుంటాము మాకు యివ్వండి మేమె చేస్తాము అంటున్నారు. ఫ్రీగా యిష్టమువచ్చినట్లు తమ బంధువుల పేర చేసో లేక పాలెరుకు బినామి దఖలు చేయడము, అనుభవించడం మాత్రము వీరి వంతే అవుతుంది గాలిలో పేల పిండి పెట్టి కృష్ణార్పణం అంటున్నారు ట్రస్టీ అని లేక యింకేదో పేరు పెట్టి మొత్తము దిగమ్రింగడం జరుగుతుంది మాకు యిస్తే మేము యిస్తామంటారు, అందుకని నేను చెప్పేది, లేనివాడికి పోవాలి, అది చేయాలి గ్రేడెడ్ టాక్సేషన్ వుండాలి బ్లాకు మార్కెటు లేకుండా చూస్తానని ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు, ఆ మాట వారు నిలుపుకోవాలి, ఆహార పదార్థాల విషయములో, డిస్ట్రిబ్యూషన్ సిస్టం ప్రకారముగా చాలకపోతే అవసరమైన స్టాకును ఎక్కడికక్కడ వెంటనే డిస్ట్రిబ్యూట్ చేయిస్తామన్నారు అటువంటి దానికి మా కమ్యూనిస్టుపార్టీ సహకారం యిస్తుందని మనవి చేస్తున్నాను. మేము వాలంటరీగా పని చేయడానికి సిద్ధంగా వున్నాము కాని ఎవరినైనా పట్టుకుంటే ఆ పట్టుకున్నతనిని ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుండదు దానిని ఏ మాత్రము సహించలేము అది జరగకుండా చేయండి They are trading on human misery and creating conditions of lawlessness and sapping the very morale of the people ఈ బ్లాకుమార్కెటుదారులను నిర్దాక్షిణ్యంగా టాకిల్ చేయకపోతే దేశాన్ని ముంచివేస్తారు ఈ బ్లాకుమార్కెటుదారులే గుజరాత్‌లో మిమ్ములను ముంచారు, బిహార్‌లో మిమ్ములను ముంచారు కండిషన్సునుబట్టి పోతారు, ముంచితే ముంచలారు, ఎక్కిస్తే ఎక్కిస్తారు, డబ్బులు ఖర్చు పెడతారు అందుకని యిలాంటి బ్లాకుమార్కెటుదారులను అదుపులో పెట్టడానికి కమొడిటీస్ యిండస్ట్రీస్‌ను ప్రభుత్వము తన చేతుల్లోకి తీసుకోవాలి పంచదార ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని యిక్కడ ఏకగ్రీవంగా తీర్మానము చేయడం జరిగింది దాని రెవిన్యూ మన

ప్రభుత్వానికి వస్తుందా ? స్టాకు యిక్కడి నుండి పంపిస్తున్నారు కేసులు వున్నవి రాష్ట్రములో బ్లాకు మార్కెటులో అమ్మకొని 20 లక్షలు ఎగ్గొట్టిన విషయము మీకు తెలుసు అలాంటి షుగర్ యిండస్ట్రీస్‌ను, ఎక్సయిజ్, యితర రకాల కమొడిటీస్ చేసే యిండస్ట్రీస్‌ను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకోవాలి ఫర్టిలైజర్సులో 60 పర్సంటు ప్రయివేటు డీలరుకు అన్నందుకు కోర్టుకు పోతున్నాడు బ్లాకులో రూ 250 చొప్పున అమ్ముతూ ప్రభుత్వాన్ని ఆటలాడిస్తున్నాడు, మొత్తం కమొడిటీస్ యిండస్ట్రీస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్ననాడే ధరలను అదుపులో

12-00 Noon పెట్టడానికి వీలుంటుంది ఆఖరుకు మనం ఇతర దేశాలనుంచి ధాన్యం దిగుమతి చెసుకుంటున్నాము నాలుగున్నర మిలియన్ టన్నులు తేవాలని అంటున్నారు సుమారు 600 కోట్ల రూ. ఒ కడుతున్నారు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కూడ రత్నగర్భలాంటి మనదేశం స్వయంపోషకం కావలసిన మనకు అగ్రికల్చరు మీద ఇతరదేశాలకు 650 కోట్ల రూపాయలవంకూ ఁట్టవలసివస్తూంది ఇప్పుడు నాగార్జునసాగరు ప్రాజెక్టు పూర్తిచేద్దామంటే డబ్బులేదంటారు కాని ఇంపోర్టు చేసుకోవడానికి మాత్రం డబ్బు ఉంది సుబ్రహ్మణ్యంగారు ఒక సారి టాక్సు డ్రయివింగు అమెరికాలో మాదిరి నిర్వహించాలన్నారు అశోక మెహతాగారు ఫుడ్ మినిస్టరుగా ఉండగా కూడ అలాగే అన్నారు 650 కోట్ల రూ. లు ఇతర దేశాలకు ధారాదత్తం చేస్తున్నారే కాని మనకుకావలసిన ప్రాజెక్టులగురించి ఏమీ శ్రద్ధ వహించడంలేదు ముందుగా పూర్తికానున్న ప్రాజెక్టులు పూర్తిచేయాలి స్పెక్యులేషను ఉండకుండా కేంద్రప్రభుత్వంవారు తగిన చర్యలుతీసుకోవాలి

బియ్యం 105 పైసలకు ప్రొక్యూరుచేస్తున్నారు ఇప్పుడు 145 పైసలకు అమ్ముతున్నారు కావాలంటే ఏ పది పైసలో లాభం తీసుకోవచ్చు కాని అంత ఎక్కువకు అమ్మితే ఎలాగ బ్లాకు మార్కెటీర్సును అరికట్టడము ఇది ఆలోచించి ప్రొక్యూరుచేసిన బియ్యం 115 పైసలకు ప్రజలకు అందచేయాలి కాబట్టి వెంటనే నాలుగు నెలల్లో రష్ చేసి నాట్లు అయినతరువాత లీన్ సీజను కాబట్టి ప్రజలకు డిపార్టుమెంటులద్వారా బియ్యం పంపిణీచేయించాలి మేము కావాలంటె మీకు ధాన్యం ఎక్కడ ఉన్నది చూపిస్తాము ఫుడ్ డిస్ట్రిబ్యూషను సక్రమంగా చేయాలని కోరుతున్నాను ఇక అగ్రికల్చరల్ లాబరుకు వేజెస్ విషయంలో చూస్తే వారికి 3 రూ. లు చాలదు ఇప్పుడు రూపాయికి ఒక అణా చొప్పున ధాన్యం ధర పెరిగింది ఈ రోజు అవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి కూలి రేటు కనీసం ఆరున్నర నుంచి ఏడు రూపాయలవరకూ ఉండాలి రోజుకు

తరువాత లాండు లెజిస్లేషను విషయంలో నైన్త్ షెడ్యూలులో చేరేలాగ మనం తీర్మానం చేయాలి భూకామందులకు అవకాశం ఇవ్వరాదు తరువాత దేవస్థానం క్రింద నాలుగు లక్షల 65 వేల ఎకరాలున్న భూస్వామి రాజుగారు, పెద్దపెద్ద మీసాలున్న వారిక్రింద నాలుగు లక్షల 65 వేల ఎకరాలు ఉంటే అది మార్కెటులో వేలం వేస్తామంటున్నారు 30 సంవత్సరాలనుంచి సాగుచేసుకుంటుంటే ఆ భూమి వేలం వేస్తామంటున్నారు అది వెంటనే మానిపించి లీజుకు అయినాసరే న్యాయమైన రేటుకు పేదలకు ఆ భూమి పంచాలి. చల్లపల్లి రాజాగారి వద్ద ఉన్న పది వేల

ఎకరాలు భూమి పేదలకు పంచకుండా ఏవో పరిశ్రమలు పెట్టాలని చూస్తున్నారు, అట్లాగ కాకుండా ఆ భూమి పేదలకు పంచాలి

కృష్ణా వాటరు విషయం రాయలసీమకు శ్రీశైలం ప్రాజెక్టుతోపాటు కె సి కెనాల్ త్రవ్వకంకూడా ప్రారంభిస్తే వారికి బెనిఫిట్ అవుతుంది రాయలసీమకు కృష్ణా పెన్నారు కాలవ త్రవ్వకమునకు ప్రయారిటి ఇచ్చి వారికి నీరు అందివ్వాలి వారికి పవరు సప్లయికి మనం శ్రద్ధవహించాలి ఇప్పుడు మెషినరి భారత్ హెవి ఎలక్ట్రికల్స్ మెషనరి భోపాలులో తయారయినది, ఇక్కడ తయారయినది సుమారు వెయ్యి కోట్ల రూపాయల మెషనరీ తుప్పుపట్టిపోతున్నది సమారు 450 కోట్ల రూ ల మెషనరి దిగుమతి చేసుకున్నది తుప్పుపట్టి పోతున్నది కింగ్ పిన్ ఆఫ్ ఆల్ డిపార్టుమెంట్సులాగ పవరు ఉంటె ఎంతయినా అభివృద్ధి సాధించవచ్చు వ్యవసాయానికి పరిశ్రమలకు ఇంప్రూవ్‌మెంటు కావాలంటే పవరు ముఖ్యంగా కావాలి ఇప్పుడు రామగుండం సూపర్ థర్మల్ స్టేషను ఏ స్టేజిలొ ఉందో తెలియదు కొత్తగూడెంకాని, విజయవాడకాని త్వరగా పూర్తిచేయాలి సీలేరు కూడా పూర్తి చేయాలి వీటికి మన ప్లానులో డబ్బు అలాట్‌మెంటు చేసుకోవాలి. ఇప్పుడు సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద ఇంకా యూనివర్శిటి రాలేదు ఎప్పటికి వస్తుందో తెలియదు సెపరేషనుకు ఆజిటేషను వచ్చినప్పుడు 300 కోట్లు రూపాయలు సహాయం వస్తుందన్నారు తరువాత బసిరెడ్డిగారు 100 కోట్లు అని అంటే మేమంతా వారిని ఆక్షేపించాము కాని ఇప్పుడు 90 కోట్ల రూ లు మాత్రం వస్తూంది సంవత్సరానికి 18 కోట్లు రూ లు అంటే బోర్డుకు ఆఫీసర్సుకు సిబ్బందికి జీతాలకు కూడా చాలదు అది చాలా తక్కువ డబ్బు కాబట్టి 300 కోట్లు రూ లు మనకు కావాలి గతంలో జరిగిన అన్యాయాలు భర్తీ చేయటానికికూడా యీ 90 కోట్లు చాలదు కాబట్టి మనకు న్యాయంగా రావలసిన 300 కోట్లు ఇవ్వాలి ఈ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపైన వత్తిడితెచ్చి గట్టిగా ప్రయత్నం చేయాలి

కరప్షను, మిస్‌ఎప్రోప్రియేషను గురించి ఒకటి, రెండు అంశాలు చెప్పాలి 12-10 p m
గుంటూరు డి సి ఎమ్ ఎస్ లో లక్షలు లక్షలు తింటున్నారని కంప్లయింటు వచ్చింది ఎంక్వయిరీ వేశారు విచారణ జరిగింది 1971 లో రిపోర్టు ఇచ్చారు అప్పటినుంచి కలెక్టరు త్రొక్కిపెట్టి ఉంచారు ఆయన దగ్గరే ఉన్నది వాళ్ల పీరియడ్ అయిన తరువాత సూపర్‌సీడ్ చేస్తున్నామని ఇచ్చారు ఆయన కోర్టుకు వెళ్లాడు. అవన్నీ ఫొటో స్టాట్ కాపీలు ఉన్నాయి అవి మీద్వారా ప్రభుత్వానికి ఇస్తున్నాను (అధ్యక్షుల వారికి అందజేసెను) ఇటువంటి డి సి ఎమ్.ఎస్ లు చాల ఉన్నాయి వాటన్నింటిమీద ఎంక్వయిరీ వేస్తే సాధ్యం అవుతుంది అందుచేత వాటిమీద సరైన యాక్షను తీసుకోవాలని చెబుతున్నాను తరువాత పాలకొల్లు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ విషయం ఒకటి ఉన్నది అది ఎక్స్-ఎం పి శ్రీ బలరామ రాజుగారు వ్రాసారు ఈ విషయము గురించి చాలాసార్లు వ్రాసారు ఇప్పుడు ఈ పిటిషను చీఫ్ సెక్రటరీని ఎడ్రస్ చేసి ఉంది ఈ పిటిషను తమద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను (అధ్యక్షులకు అందజేసెను) మేనేజింగు డైరక్టరు మీద కంప్లయింట్సు చేస్తే ఏమీ యాక్షను

తీసుకోకుండా వారికి జిల్లా కలెక్టరు పోస్టు ఇచ్చారు అంటే ఆయనకు ప్రమోషను ఇచ్చారు ఇటువంటి విషయాలలో నిర్మొగమాటంగా ఉండాలని చెబుతున్నాను రైల్వే స్ట్రయిక్‌లో వెయ్యి మందిని అరెస్టు చేసారు గుంతకల్‌లో వాళ్ళు ఇళ్లలో ఉంటే నీవు డ్యూటీకి వెళతావా లేదా అని సి ఆర్ పి వాళ్ళు హెరాస్‌మెంటు చేసారు ఈ విషయాలలో లేబర్ మినిస్టరు ఇంటర్‌ఫియర్ కావాలి పోలీసులను లేబర్ డిస్‌ప్యూట్స్‌లో వినియోగించకూడదు నూజివీడులో కొంతమందిని పోలీసు స్టేషనుకో పెట్టి సూదులు గుచ్చడం జరిగింది ఇలా చేయడం ధర్మం కాదు ఒంగోలులో అద్దంకి తాలూకాలో ఒకతను విత్తనాలకని ధాన్యం పెట్టుకుంటే అవి ఉహసీల్దారుగారు తీసుకొని వెళ్ళి ఇంటిలో వేసుకున్నారు ఇకముందు ఇటువంటివి జరగకుండా వారిపై చర్య తీసుకోవాలి గన్నవరం విషయంలో అక్కడ జరిగినటువంటి విషయంలో—ఆడవాళ్లను కొంగులు లాగిన విషయాలను ఖండిస్తాము వాళ్ళమీద ముఖ్యమంత్రిగారిని మర్డర్ చేసే విషయం గురించి కేసు పెట్టారు పోలీసులు అలా చేయడం సరైనది కాదు గ్రామాలమీద పడి కొట్టడం మాత్రం మంచిదికాదు వారిని రేస్ కుక్కలలాగ వదలకూడదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి హెచ్ కాశయ్య (పాల్వంచ) —అధ్యక్షా మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును నేను బలపరుస్తూ ఈనాడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజల అవసరాల దృష్ట్యా మీద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఆందోళనకు గురై ఒక ఆరు మాసాల క్రితమే తిరిగి ప్రజాస్వామికమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనేటటువంటి అవకాశం దొరికింది. ఈ ఆందోళన వెనుక ఏ ఏ రకమైనటువంటి అభిప్రాయాలు ఉన్నాయో అవి మనకు తెలుసు ప్రధానంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడినతనం, నిరుద్యోగం, ప్రజలు మన ప్రభుత్వంమీద పెట్టుకున్నటువంటి ఆశలు ఆశించినంత వేగంగా అమలు కాకపోవడం, ఆయా పరిస్థితులవల్ల ఆందోళన రావడం జరిగింది ఆందోళన ఫలితంగా మన రాష్ట్రం తీవ్రంగా నష్టపడిందనె విషయం ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు కేంద్ర నాయకులపట్ల విశ్వాసంతో, రాష్ట్రంలో ఉన్నటువంటి నాయకుల మీద కలిగినటువంటి నమ్మకంతో తిరిగి ఈ ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండడానికి అవకాశం లభించింది ఈ రాష్ట్రంలో ఉండేటటువంటి సమస్యల పరిష్కారం కోసం కేంద్రం కనీసం 300 కోట్ల రూపాయలైనా ఇస్తుందనె విశ్వాసాన్ని మనకు మన రాష్ట్ర నాయకులైతేనేమి కేంద్ర నాయకులైతేనేమి కలుగ జేయడం జరిగింది నాయకులయొక్క నమ్మకంతో ప్రజలు ముఖ్యంగా—రాష్ట్రంలోని యువకులు, విద్యార్థులు, మనం తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించారు కాని ఆశించిన 300 కోట్ల రూపాయలు సంపాదించుకోలేక పోయాము. 18 కోట్లు అభివృద్ధి కోసం కేటాయించినట్లు తెలుసుకున్నాము 90 కోట్ల రూపాయలు 6 సంవత్సరాలపాటు ఇవ్వబడతాయని హామి అయితే మనకు వచ్చింది, అది ఇంకా కేంద్రంనుంచి స్పష్టంగా వచ్చినట్లు లేదు అయినా 90 కోట్లు వస్తుందనే విశ్వాసం ఉన్నది మనం ఎంత సమర్థవంతంగా వ్యవహరించినా, ఎంత నీతి నిజాయితీలతో వ్యవహరించినా రాష్ట్రంలో ఉండేటటువంటి సమస్యల పరిష్కారం కోసం ఈ 90 కోట్ల రూపాయలు చాలవనే

భయం ఉన్నది అందువల్ల కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి ప్రణాళికేతరంగా అధిక మొత్తాలు సంపాదించడానికి ప్రభుత్వంవారు పట్టుదలతో కృషిచేయాలని కోరుతున్నాను కేంద్ర విశ్వవిద్యాలయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వంయొక్క పొరపాటు ఏమీ లేకపోయినా కొంత ఆలస్యం జరుగుతూ ఉన్నది ఎందువల్లనని చూస్తే ప్రయోజనం లేదు ఈ సంవత్సరం కేంద్ర విశ్వవిద్యాలయంలో చేరడానికి అవకాశం ఉంటుందని అనేకమంది విద్యార్థులు ఆశించారు వారి తల్లిదండ్రులు అంతాకూడా ఆశతో ఉన్నారు కాబట్టి ఈ విషయంలో మనము ఆలస్యం చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి 12-20 p.m. పరిస్థితులను కేంద్ర నాయకులకు నచ్చచెప్పి వారికి అర్థం అయ్యేటట్లుగా చెప్పి కృషిచేసి ఈ సంవత్సరమే కొన్ని క్యాటగరీస్, కొన్ని సబ్జక్టులలోనైనా కేంద్ర విశ్వవిద్యాలయము ఫంక్షన్ చేసేటట్లుగా చూడవలసిన అవసరం ఉన్నది తరువాత ఈ 'లోకల్' అనేటటువంటి పదము చాలా చికాకుగా ఉన్నది మాకందరికి, రాష్ట్రములో చాలా మందికి చికాకుగా ఉన్నది దాని స్వభావము ఏమిటో స్వరూపము ఏమిటో, దానిని గురించి ఎవరికి తోచినట్లు వారు ఆలోచనలు చేస్తున్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వము ఇంకా నిర్ణయము చేసినట్లు ప్రకటించలేదు అయితే పత్రికలద్వారా తెలుస్తున్నదేమంటే రాష్ట్ర మంత్రివర్గము ఒక నిర్ణయముచేసి కేంద్రానికి పంపించిందని కొద్ది రోజులలో ఆ నిర్ణయము వస్తుందని తెలుస్తున్నది ఈ విషయంలో నా వ్యక్తిగత అభిప్రాయము ఏమిటంటే, ఈ 'లోకల్' అనేది కళాశాలలలోను విద్యాశాలలలోను ప్రవేశమునకుగాని లేకపోతే ఉద్యోగాలలో ప్రవేశమునకుగాని, దీనిని శాసనసభ క్షుణ్ణంగా చర్చించి కేంద్రమునకు మన శాసనసభ ఒక సలహా ఇచ్చినట్లయితే అది కేంద్ర ప్రభుత్వానికి సులభంగా ఉంటుంది. ఈ రాష్ట్ర శాసనసభ చేసినటువంటి నిర్ణయము రాష్ట్రములో ఉండేటటువంటి ప్రజలకుకూడ ఆమోదయోగ్యంగా ఉంటుంది మార్గదర్శకంగాను ఉంటుంది అని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర నాయకులు కృషి జరుపుతున్నారు, కాని దురదృష్టము ఈ బ్యాంకులు లోన్సు రిలీజు చేసే విషయంలో చాలా గడ్డు పరిస్థితి ఏర్పడింది దేశములో రాష్ట్రములో బ్యాంకులలో ఈ పరిస్థితి ఏర్పడడం చాలా దురదృష్టము దీనినుంచి బయటపడేందుకు రాష్ట్ర ప్రభుత్వము పెద్దలు సీరియస్‌గా ఆలోచించాలి ఈ సెల్ఫ్-ఎంప్లాయిమెంటు స్కీము గురించి సెంట్రల్ గవర్నమెంటు కృషిచేశారు వారు రాష్ట్రమంతటా పర్యటన చేసి ఆ యా జిల్లా కేంద్రాలలో సుమారు 200 మందికి, 300 మందికి తక్కువ కాకుండా మీరు ఇండస్ట్రీసు పెట్టుకోవచ్చునని సర్టిఫికెట్సు ఇవ్వడం జరిగింది ఇట్లా రాష్ట్రములో కొన్ని లక్షల యువకులకు సర్టిఫికెట్సు ఉన్నాయి వారు ఈ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, బ్యాంకులచుట్టు తిరిగి తిరిగి ఫలితములేకుండా వేసారిపోయారు వీరిలో మెట్రిక్యులేషన్, బి ఎ మొదలుగునవి పాస్ అయి ఈ సెల్ఫ్ ఎంప్లాయిమెంటు సర్టిఫికెట్సు దొరికిన తరువాత లోన్సు కొరకు బ్యాంకులకు వెళ్లితే, సెక్యూరిటీ ఇవ్వాలని ప్రాపర్టీ ఉండాలని నిర్బంధములు పెట్టడం జరిగింది మొత్తానికి ఈ సెల్ఫ్ - ఎంప్లాయిమెంటు స్కీము అంతా ఒక ఫార్సుగా తయారైంది అది ప్రోగ్రెస్ కాలేదు కాబట్టి దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వము సీరియస్‌గా

ఆలోచించి యువకులకు, నిస్పృహ, నిరాశ కలగకుండా దానికి ఒక పరిష్కారం కనిపెట్టి కొన్ని కొన్ని పరిశ్రమలు స్థాపించడానికి అవకాశము కల్పించితే బాగుంటుంది మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రయత్నిస్తున్నా, ఈ నాడు రాష్ట్రములో విద్యుచ్ఛక్తి పరిస్థితి చూచినట్లయితే మనకు చాలా నిరాశాజనకంగా ఉన్నది ఈ వేళ క్రొత్త పరిశ్రమలు పెట్టుకొన్నవాళ్లకు కనెక్షన్ కావాలంటే యిచ్చేటటువంటి పరిస్థితిలేదు ఎలెక్ట్రిసిటి బోర్డులో దాదాపు 3 4 మాసాలనుంచి ఈ ఎలక్ట్రిసిటీ బోర్డులో పరిపాలన స్తంభించిపోయింది ఎలక్ట్రిసిటీ బోర్డు చెయిర్మన్ ఎప్పుడు వస్తారో తెలియకుండా నిర్ణయాన్ని వాయిదావేసుకొంటూ ఎవరికివారు పనిచేయకుండా ఉండే పరిస్థితి అక్కడ ఉన్నది అట్లాగే ఇండస్ట్రీస్‌తోపాటు అగ్రికల్చరల్ విషయంలో కూడ కనెక్షన్సు ఇవ్వడం లేదు సింగిల్ పోల్ ఉన్నచోట్ల ఆ స్థంభము నుంచి 60 గజాలు, ఒక ఫర్లాంగు దూరములో ఒక మోటారు పెట్టుకొంటే దానికి కనెక్షను ఇచ్చే పరిస్థితి లేదు ఆ విధంగా వ్యవసాయదారులకు ఎలక్ట్రిసిటి సప్లయిలేని పరిస్థితి ఉన్నది. మనకు ఎంత ఉత్సాహమున్నా ఈ రాష్ట్రాన్ని అగ్రికల్చరల్‌గా అభివృద్ధి పరచాలంటె ప్రాక్టికల్ ఇబ్బందులు ఉన్నాయి వీటిని అధిగమించడానికి ప్రయత్నించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను వ్యవసాయరంగములో మనము చాల దురదృష్ట పరిస్థితులలో ఉన్నాము ఎరువుల ధరలు సగానికి సగము పెరిగినాయి ఇది రైతులలో చాల విచారాన్ని నిరాశను కలుగజేస్తున్నది ఈ పరిస్థితిని ఎట్లా అధిగమించడానికి వీలున్నదో ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచించాలి మిగతా రాష్ట్రాలకంటే ఇది ఎక్కువ వ్యవసాయిక రాష్ట్రము ఇతర రాష్ట్రాలకు కూడ మనము ధాన్యము పంపిస్తున్నాము దాదాపు వాళ్లు ఇచ్చిన లిమిట్సుకంటే ఎక్కువ ధాన్యము ప్రొక్యూర్‌చేసి ఇతర రాష్ట్రాలకు పంపకం చేస్తున్నాము ఎరువుల ధరలు చూస్తే చాలా విపరీతంగా పెరిగిపోయినాయి రైతులు కొనలేకపోతున్నారు అందువలన ప్రభుత్వము సబ్సిడి అయినా ఇచ్చి రైతులకు సహాయపడవలసిన అవసరం ఉన్నది ఇకపోతే ఉత్పత్తిమీద దీని ప్రభావము చాలా ఎక్కువగా ఉంటుంది

ముఖ్యంగా ఈ లాండ్ రిఫార్మ్సుకూడ మన రాష్ట్రములో ఒక ఫార్సుగా తయారైంది మరి శాసనసభ్యులు, కాంగ్రెసువాదులు, ప్రజాప్రతినిధులు ప్రజలలో వెళ్ళినప్పుడు ఈ లాండ్ రిఫార్మ్సు గురించి వెక్కిరిస్తున్నారు, హేళన చేస్తున్నారు దీనిని తొందరగా నైన్తు షెడ్యూలులో చేర్పించి అమలుజరపాలి ఇదివరకు గత సంవత్సరము 2 కోట్లు రూపాయలు కాంపెన్సేషన్‌కొరకు చూపించడం జరిగింది కాని వోట్-ఆన్-అకౌంటులో చూపించలేదు అమెండ్‌మెంట్ రూపములో రావాలని అమెండ్‌మెంట్సుకూడ ఈ శాసనసభ ఆమోదించి పంపించడం జరిగింది కనుక ఈ బడ్జెటులోనైనా దానిని చూపించాలి చూపించి ఈ లాండ్ రిఫార్మ్సు అమలు జరిపినట్లయితే ఉపయోగంగా ఉంటుంది ముఖ్యంగా తెలంగాణాలో ఒక సెంటు భూమి కూడ ప్రభుత్వానికి పంచడానికి మిగలదు. ఆ యా సెక్షన్సు క్రింద ఉన్న భూములు పోను మిగిలినవి ఒక సెంటు కూడ భూమి ప్రభుత్వానికి దొరకదు ఆంధ్ర ప్రాంతములో కూడ పరిస్థితి చూస్తే, మైనర్సు మేజర్సు అయి ఉంటారు చివరకు,

1975 లో ఈ భూసంస్కరణలు ఎంత ప్రమాదమైన పరిస్థితికి వస్తాయో మనము అర్థం చేసుకోవచ్చు తరువాత ఈ బలహీనవర్గాల విషయంలో హరిజనులకు హౌసుసైట్సు ఇస్తారనేది అనేక సంవత్సరాలుగా చూస్తున్నాము ఈ కార్యక్రమాన్ని ఇంకా వేగంగా చేయవలసిన అవసరం ఉన్నది దీనికి అధికంగా బడ్జెటులో కేటాయించి 1 2 సంవత్సరాలలో ఈ రాష్ట్రములో ఉండే హరిజనులకు గిరిజనులకు వారికి ఇళ్లు కాకపోయినా, ఇళ్లస్థలాలైనా ఇచ్చినా బాగుంటుంది గిరిజన అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రాంతములో సుగాలీలు, లంబాడీలు షెడ్యూలు ట్రయిబ్సుగా ఉన్నారు తెలంగాణాలో లంబాడీలు వారినికూడ షెడ్యూలు ట్రయిబ్సులో చేర్చాలని అనేక సంవత్సరాలుగా కోరుచున్నారు వారినికూడ ఆ విధంగా తొందరగా చేర్చడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది గిరిజన అభివృద్ధి విషయంలో వారికి ఏమి సదుపాయాలు కలిగించడం లేదు ఆ కొండ ప్రాంతాలలో నక్సలైట్సు కొరకు కావలసినంత పోలీసుపెట్టి ఆ పోలీసుకొరకు కావలసిన డబ్బు ఖర్చుపెడుతున్నారు కాని ఆ గిరిజనులకు ఒక చెరువు త్రవ్వించడంగాని వారికి మంచి నీటి సౌకర్యము కల్పించడంగాని చేసే అధికారాలు ఆ యా జిల్లా అధికారులకు లేవు వారికి ఎక్కువ ఫండ్సు కేటాయించి వారికి తగిన సదుపాయాలు వసతులు కల్పించినట్లయితే వారి అభిమానాన్ని మారగొని అక్కడ నక్సలైట్సుకు అవకాశము లేకుండా చేయడానికి వీలు ఉంటుంది, అంతేగాని పోలీసులద్వారా నక్సలైట్సును అణచివేయడానికి సాధ్యము కాదు కనుక నేను చేసిన ఈ సూచనలన్నిటినీ దృష్టిలో ఉంచుకొని వాటిని పరిశీలించ వలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం తులసీదాస్ (సోంపేట) —అధ్యక్షా ఈ నక్సలైట్సు కార్యకలాపాలు 12-30 p m ఎక్కువగా ఉండిన శ్రీకాకుళం జిల్లాలో నక్సలైటిజమ్ నక్సలైట్ విధానాలు దూరం చేయటానికి ఆనాడు మేము సూచనలు చేశాము కేవలం పోలీసు ద్వారా వారిని అణచటం సాధ్యం కాదని, వారికి జీవితంపై, బ్రతుకుపై ఆశ కల్పించాలని రేపు నాకు జీవితం ఉంది అనే ఆశ కలిగించాలని ఆ దుకు వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చేయాలనేది దృష్టిలో పెట్టుకొన్నాము కాని ఇవాళ బడ్జెట్‌లో అందుకు చేయబోతున్న ప్రయత్నమేమీ కనబడటం లేదు గిరిజన ప్రాంతాలలో శాశ్వతంగా ఈ నక్సలైట్స్ యొక్క ఎక్స్‌ట్రీమిస్ట్సు యాక్టివిటీస్ లేకుండా చేయడానికి కావలసిన ఏర్పాట్లకొరకు యీ బడ్జెట్‌లో ఏమీ కనబడటం లేదు ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వం దానిని పరిశీలించి యీ కొండజాతి ప్రాంతాలలో వారిని పూర్తిగా అభివృద్ధి చేసేటటువంటి ఒక విధానాన్ని చేపట్టాలని నేను కోరుతున్నాను ఈనాడు పోలీసుయొక్క కార్యకలాపాలతో వారిని అణచటం సాధ్యం కాదని అర్థం చేసుకొన్న తర్వాత ఆర్థికంగా వారిని బాగుచేయాలనే దృష్టికి మనం మరలవలసి ఉంది అందుకు మనం చర్యలు తీసుకోవాలి మనది వ్యవసాయక దేశం ఈ వ్యవసాయదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి తిండిపదార్థాలు పుష్కలంగా మనం తయారు చేసుకోవాలనే ఉద్దేశంతో ఇందిరాగాంధిగారు వ్యవసాయాభివృద్ధికోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు వ్యవసాయాభివృద్ధికి ఇరిగేషన్ చాలా ముఖ్యమైనది మొన్ననే ఈ రిపేర్సు విషయంలో 4 రూ ల నుండి 6 రూ లు చేశారు అందుకు ముఖ్యమంత్రి

గారిని అభినందిస్తున్నాను కాని ఆ 6 రూపాయలు చాలదు ఆనాడు ఇంగ్లీషువారు ఉన్నప్పుడు అప్పటిరేట్స్ దృష్టిలో పెట్టుకొని ఎకరానికి 1 రూపాయలు చేశారు ఈనాడు దానిని 6 రూపాయలకుచేస్తే చాలదు దానిని 8 రూపాయలు 10 రూ లు చేస్తే మంచిది చెరువులు, కుంటలు, వాగులు మరమ్మతు చేయవలసిన విషయంలో మనం వెనుకంజ వేయటం సరైనది కాదు వాటి మరమ్మతుకు ఎంత ఖర్చు పెట్టినా తప్పు లేదు అయితే అందుకు అయ్యే ఖర్చు మిస్‌యూజ్ కాకుండా చూడవలసి ఉంది అయితే యీనాడు కొన్ని మరమ్మతులు కానివి మరమ్మతులు అయినట్లు రికార్డులో చూపించి బిల్లులు తీసుకొంటున్నటువంటి సంఘటనలు ఉన్నవి అటువంటివి కట్టుదిట్టంగా పరిశీలన చేసి—ఆ విధంగా తప్పు చేసిన వారిని శిక్షిస్తూ మనం ముందుకు వెళ్లాలి పర్సంటేజ్ ఆఫ్ రిటరన్ అన్నదానిమీద మనం వర్క్స్ రిపేరు చేయటంగాని కొత్త పనులు టేకప్ చేయటం కాని సరైనది కాదు కొత్త పనులకు ఎస్టిమేట్స్ వేసి—అక్కడ ఒకటిన్నర పర్సెంట్ రిటరన్ వస్తుందా 2 పర్సెంట్ రిటరన్ వస్తుందా అని ఆలోచించి ఆ నాడు పెట్టుకొన్న రేట్స్ ప్రకారం ఇపుడు రిటరన్ వస్తుందా అని ఆలోచించి—ఆ రిటరన్ రాకపోతే ఆ వర్క్స్ తీసుకోకుండా పోవటం సరైన పద్ధతి కాదు పర్సంటేజ్ ఆఫ్ రిటరన్ చూసే పద్ధతి తీసివేయుటమో లేక, రిటరన్ యీనాడు ఉన్న రేట్స్ దృష్టిలో పెట్టుకొని ఆ ఎస్టిమేట్స్ దృష్టిలో పెట్టుకొని ఆ పర్సంటేజ్ ఆఫ్ రిటరన్‌ను బాగా తగ్గించాలి అంతేగాని పర్సంటేజ్ ఆఫ్ రిటరన్ అనే పద్ధతిబట్టి నీటివనరులను మరమతు చేయకుండా పోవటం, కొత్త పనులు చేయకుండా వదలిపెట్టటం సరైన పద్ధతి కాదు పర్సంటేజ్ ఆఫ్ రిటరన్ చూసే పద్ధతి తీసివేయటమో లేక ఆ పర్సంటేజ్ తగ్గించటమో చేయాలని కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లాలో వర్షపాతం పర్సంటేజ్ ఎక్కువ ఉంది అక్కడ చిన్నచిన్న నీటివనరులు ఎక్కువ ఉన్నాయి అక్కడ తక్కువ డబ్బు ఖర్చుతో ఎక్కువ ఉపయోగానికి వచ్చే నీటివనరులు ఉన్నవి అక్కడ చాలా మైనర్ ఇరిగేషన్ వర్క్స్ చేయవలసినవి ఉన్నవి ఆ జిల్లాలో యీనాడు——మేము 50 సంవత్సరాల నుండి అడుగుతున్న ఒక్క వంశధార ప్రాజెక్టు కొరకు మాత్రమే కొంత డబ్బు ఇచ్చారు ప్రజలు ఆందోళన చేస్తే ఇవ్వటం కాకుండా తక్కువ డబ్బుతో ఎక్కువ ఉపయోగపడే నీటివనరులను చేపట్టాలని కోరుతున్నాను మొన్న ఒక కోటి రూ లు ఆదనంగా ఇచ్చామని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువ నీటివనరులను చేపట్టాలని కోరుతున్నాను రాయలసీమ అభివృద్ధికి—రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డుకు కొంత డబ్బు ఇచ్చారు అలాగే తెలంగాణా అభివృద్ధికి తెలంగాణా రీజినల్ కమిటీద్వారా కొంత డబ్బు యిచ్చారు కాని కోస్టల్ ఆంధ్ర ప్రాంతానికి ఏమీ డబ్బు ఇవ్వలేదు శ్రీకాకుళం జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా అని గుర్తిస్తూ కూడ ఆ జిల్లా అభివృద్ధికి ఏమీ ఇవ్వలేదు మనకు స్వరాజ్యం వచ్చినప్పటినుండి ఇంతవరకు ఆ జిల్లా అభివృద్ధికి ఏమీ ఇవ్వలేదు ఏదో కొద్ది కొద్దిగా ఇస్తున్నారు తప్పితే, ఆ జిల్లాకు ప్రత్యేకంగా చేసిన అభివృద్ధి లేదు. ఆనాటి నుండి యీనాటి వరకు ప్రభుత్వం ఆయా ప్రాంతాల అభివృద్ధికొరకు వెచ్చించిన డబ్బును లెక్కకట్టితే జనాభా ప్రాతిపదికగా, వెనుకబడినతనం ప్రాతిపదికగా ఇవ్వవలసిన డబ్బులో చాలా తక్కువగా శ్రీకాకుళం జిల్లాకు ఇచ్చినట్లుగా లెక్కలు

తెలుస్తున్నాయి ఈ ఐదవ ప్రణాళిక—ఇదే ఆఖరు ప్రణాళిక అవుతుందేమో ఇంత పెద్ద మొత్తంతో కూడిన అభివృద్ధి ప్రణాళిక ఇంతకుముందు ఎప్పుడూ ఉండలేదు ఇకముందుకూడ ఉండబోదు అట్లాంటి ప్రణాళిక వచ్చినపుడు—మనం ప్రత్యేక దృష్టితో ఆలోచించి గతంలో ఇవ్వకపోయిన డబ్బును లెక్కవేసి గతంలో ఉన్న ఇంబాలెన్సెస్‌ను దృష్టిలో పెట్టుకొని గతంలో ఇవ్వకుండాపోయిన డబ్బుతో కొంతయినా—శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికొరకు ముట్టచెబితే బాగుంటుంది 600 మైళ్ళు దూరంలో ఉన్న శ్రీకాకుళం జిల్లాకు మంత్రులు వెళ్లటం కష్టం ఉద్యోగస్థుయి వెళ్లటం కష్టం కొంతమంది ఉద్యోగస్థులను పనిష్‌మెంటుగా ఆ ప్రాంతం పెస్తున్నారు ఆ ప్రాంతంలో ఉన్న ఉద్యోగస్థులు కరప్టెడ్ ప్రాక్టీసెస్‌తో ఉన్నారు అట్లాంటి జిల్లాను ప్రభుత్వం ప్రత్యే దృష్టితో చూడాలని కోరుతున్నాను వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషము అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను జనాభాలో నూటికి 50 మంది వెనుకబడిన తరగతులవారు ఉన్నారు నూటికి 50 మంది ఉన్నటువంటి వెనుకబడిన తరగతులవారికి ఇపుడు చేస్తున్న సహాయం చాలదు వారికి స్కాలర్‌షిప్స్‌కు 20 లక్షలు రూ॥లు ఇస్తే అది రెన్యువల్స్‌కే చాలడం లేదని చెబుతున్నారు కొత్తగా స్కాలర్‌షిప్స్ ఇవ్వటానికి ఎంత డబ్బు ఇస్తున్నారు? వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి ఏర్పాటుచేసిన కార్పొరేషన్‌కు 20 లక్షల రూ.లు తాత్కాలికంగా ఇచ్చారు అది చాలదు తక్షణమే ఆ కార్పొరేషన్‌కు అధికంగా ఫండ్స్ ఇచ్చి వెనుకబడిన తరగతులవారిని ఆదుకోవాలని కోరుతున్నాను ఇందిరాగాంధి ప్రభుత్వము ఇందిరాగాంధీగారి అభిమానం పొందిన మన ముఖ్యమంత్రిగారి ప్రభుత్వము వెనుకబడిన తరగతులవారి ప్రత్యేక అభివృద్ధికి వారికి ఆర్థిక సహాయం, ఇతర సహాయ సహకారములు కల్పించటానికి ఏర్పాట్లు చేయాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను సెల్ఫ్‌ఎంప్లాయిమెంట్ స్కీము గురించి—ఇపుడు కాశయ్యగారు చెప్పినట్లు—ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయిడ్ పీపుల్ చాలా మంది నిరుత్సాహంగా వున్నారు ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్సు, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్సు బి ఎస్సీ గ్రాడ్యుయేట్సు చాలామంది చాల నిరుత్సాహంగా ఉన్నారు వారిలో కొందరికి ట్రయినింగ్ ఇచ్చారు వారికి ఇంతవరకు ఉపాధి కల్పించలేదు ఎగ్రికల్చర్ గ్రాడుయేట్సుకు ఫర్టిలైజర్స్ డీలర్‌షిప్ ఇస్తామన్నారు అది ఇంతవరకు ఇవ్వలేదు వారికి ట్రాక్టర్స్, పంప్‌సెట్స్ ఇస్తామన్నారు ఇంతవరకు వారికి ఇవ్వలేదు, ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయిడ్ పీపుల్ నిరుత్సాహపడకుండా ఉండటానికి వారిని తక్షణమే ఆదుకోటానికి ప్రయత్నించాలి వారికి బ్యాంకులద్వారా లోన్ ఇప్పించే ఏర్పాట్లు, డిపార్టుమెంటల్ ఇంప్లిమెంట్సు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను ఎంప్లాయిమెంట్ విషయంలో విశాఖపట్నం హైదరాబాద్‌లలో ఉన్న ఇండస్ట్రీస్‌లో, ఇతర సంస్థలలో 500, 600 రూ॥ల లోపు ఉద్యోగాలు ప్రత్యేకంగా స్థానికులకే—మన రాష్ట్రంలోవారి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని ఆనాడు శాసనసభలో చర్చ జరిగినపుడు చెప్పటం జరిగింది కాని ఇంతవరకు అట్లాంటి ఏర్పాట్లు జరగలేదు ఇతర ప్రాంతాలవారుకూడ చిన్నచిన్న ఉద్యోగాలకు ఇక్కడకు వస్తుంటే—ఇక్కడ ఉన్న స్థానికులకు ఉద్యోగాలు దొరకక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి, 500,

600 రూ.ల లోపు ఉద్యోగాలు స్థానికులకు మన రాష్ట్రంవారికి, ఆ చుట్టుప్రక్కల జిల్లాలవారికి ఇచ్చే ఏర్పాటు ఉచితంగా చేయవలసి ఉంది

12-40 p.m. అదేవిధంగా ఎలక్ట్రిసిటి విషయంలో చూచుకుంటే రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా కొన్ని ఎలక్ట్రిఫై చేయబడినాయి అలాగే తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రీజినల్ కమిటీ ద్వారా చేయబడినాయి కాని శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలో ఏ విధమైన అభివృద్ధి లేదు ఒరిస్సాలో ఉండే ఆ బోర్డర్ ప్రాంతంలో వారు ఎలక్ట్రిఫై చేస్తూ తారు రోడ్లు వేస్తూ ఉంటే మన బోర్డర్ ప్రాంతం వారంతా ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు మన రాష్ట్రంలో అవి లేవు నీటి వనరులు తారు రోడ్లు ఉంటాయా అంటే మేము ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము ఆ బోర్డరు ఏరియాలో ఎలక్ట్రిఫికేషన్, తారు రోడ్లు చేస్తున్నారు మనం అలాగే చేస్తే బాగా ఉంటుంది మన రాష్ట్రం తాలూకు మర్యాద కూడ ఎక్కువ అవుతుంది దానిని మనం సరిచేయవలసిన అవసరం ఉన్నదని భావిస్తున్నాను వెనుకబడిన తరగతులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు వారికి నైట్ కాలేజెస్‌లో కొంతమందికి సీట్లు దొరకడం లేదు ఆర్ట్స్ కాలేజిలో, లా కాలేజిలో దొరకడం లేదు విశాఖపట్టణం నుంచి తూర్పు గోదావరి జిల్లా నుంచి కొంతమంది వచ్చి నైట్ కాలేజిలో సీట్స్ యివ్వడం లేదని అంటున్నారు అది కూడ సరి చేసి వారికి సీట్స్ యిచ్చే విషయం ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను నక్సలైట్ ప్రాంతంలో యిచ్చిన హామి ప్రకారం అక్కడ కూడ ప్రత్యేకమైన ఆర్థికాభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను కేంద్ర ప్రభుత్వం 90 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం యిచ్చినా అది చాలినట్లు లేదు దానికి కూడ కృషి చేసి 100 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా చేయవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఎ అప్పన్నదొర (విజయనగరం) —అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను సమర్థిస్తూ వారి దృష్టికి తమద్వారా కొన్ని సమస్యలను తేదలచుకొన్నాను మొట్టమొదట యిప్పుడు యావత్ ప్రపంచాన్ని భారతదేశాన్ని ప్రత్యేకించి వెనుకబడిన మన రాష్ట్రాన్ని వేధిస్తున్నటువంటి డెఫిసిట్ ఫైనాన్సింగ్ అధికధరలు దానిని గురించి ప్రస్తావించి యున్నారు ఈ అధిక ధరలు మనం పుంజుకున్నటువంటి ఫైనాన్సెస్‌ను పీకకు పరుస్తున్నదనేది వాస్తవమైన విషయం ఇది కేవలం మనం సృష్టించిందా, లేకపోతే భారతదేశానికి సంబంధించి, ప్రపంచానికి సంబంధించిన వాతావరణం వల్ల ఈ ధరలు పెరిగినాయా అని మనం ఆలోచించవలసిన విషయం ఫర్టిలైజర్‌ను అధికంగా యిచ్చినట్లయితే పంటలను అభివృద్ధి చేసి దేశానికి మనం ఎక్కువగా తినుబడి పదార్థాలు యివ్వగలుగుతాము దానికి నేను చేసే సూచన ఏమంటే_క్రిందటి సంవత్సరం ఫర్టిలైజర్‌కు ఏ ధర ఉన్నదో, మనం ప్రొక్యూర్ చేసిన ధాన్యం బస్తా ధర ఏది ఉన్నదో, భారత ప్రభుత్వంతో, ఫుడ్ కార్పొరేషన్‌తో మాట్లాడి, దానిని బట్టి ఆ ధాన్యానికి సరిపడిన ఫర్టిలైజర్ యిచ్చేటట్లు బార్టర్ అగ్రిమెంట్ చేసుకునేటట్లయితే బాగా ఉంటుంది సరైన ధరకు ఫర్టిలైజర్ తీసుకురాగలుగుతాము. మిగతా రాష్ట్రాలకన్న మన రాష్ట్రం కొంత మెరుగు అన్నారు అటువంటప్పుడు పాయింట్స్ పెరగడంతో

పాటు, తలసరి ఆదాయం ఎంత? తలసరి పర్‌చేజింగ్ కెపాసిటి దృష్టిలో పెట్టుకొన్నప్పుడు కామన్‌మాన్‌కు గడ్డు పరిస్థితులు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది మిగతా రాష్ట్రాలకన్న మనది కాస్త మెరుగుపడి ఉన్నదని అనుకోవడం చాల ఆశ్చర్యకరం అని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను యావరేజ్ తలసరి ఆదాయం పర్‌చేజింగ్ కెపాసిటి దృష్టిలో పెట్టుకొని చూడాలి అని మనవి చేస్తున్నాను

ప్రతి పక్షాలనుంచి చాల విమర్శలు ఉన్నాయి కొన్ని విషయాలు మనం జ్ఞప్తిలోకి తీసుకోవలసి ఉంటుంది ఫెర్టిలైజర్ గాని, కిరోసిన్‌గాని ఆయిల్స్ గాని ఈ యింపాక్టు అంతా వరల్డులో యున్నది ఫ్రాన్స్ గురించి, అమెరికా, యింగ్లండ్ గురించి చెప్పి ఉన్నారు వాటిని దృష్టిలో పెట్టుకొన్నట్లయితే యావత్ ప్రపంచానికి గడ్డు పరిస్థితి యున్నది ఇంగ్లీష్ ప్రభుత్వం తాలూకు ఫైనాన్‌సెస్ వాల గడ్డు పరిస్థితి ఏర్పడిందని హిందూ పేపరులో యున్నది ఇందాక ప్రతి పక్ష నాయకులు ఒక సలహా యిచ్చారు ఇండస్ట్రియలిస్టులకు కూడ అగ్రికల్చర్ యిన్‌కం ఉన్నప్పుడు ఆ రెండు మిళితం చేసి యిన్‌కం టాక్సు ఏర్పాటు చేయాలని అన్నారు నాకు తెలిసినంతవరకు 73-74 నుంచి ఏ యిండస్ట్రియలిస్టుకు అయితే వ్యవసాయాదాయం యున్నదో, ఆ ఆదాయంకూడ యిన్‌క్లూడ్ చేసి యిన్‌కం టాక్స్ వేశారని తమద్వారా మనవిచేస్తున్నాను

నీటి సాగుకు అభివృద్ధి సంస్థ ఒకటి ఏర్పాటు చేశారు ఆ విషయంలో ప్రభుత్వానికి ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను గోదావరి బరాజ్ గురించికూడ వారి దృష్టికి తీసుకువస్తున్నాను మొన్న పేపరులో వరల్డు బ్యాంక్ లోన్ యిస్తుందని మనవి చేసి యున్నారు అదే వాస్తవం అయితే దాని తాలూకు సహాయం పొంది గోదావరి బరాజ్ పూర్తి చేయాలని హృదయపూర్వకంగా మనవిచేసుకుంటున్నాను ఫైనాన్సింగ్‌లో కొంతవరకు గట్టెక్కాలి అంటే యాజిటేషన్‌గాని ఇంటర్నల్ డిస్‌ప్యూట్స్ వల్లగాని మనం అనుకొన్నవి, సెంటర్‌నుంచి పొందలేకపోయాము ఈ ప్రణాళిక అమలు పరచాలంటే యిప్పుడు వున్న ఆర్థిక స్థోమత చాలదు సెంట్రల్ ప్రభుత్వం కూడ సహాయం చేయవలసి ఉంటుంది అని బడ్జెట్‌లో చెప్పి ఉన్నారు దానికి ముఖ్యమంత్రిగారు తగినంత ప్రాముఖ్యత యిచ్చి తమ పలుకుబడినంతా వినియోగించి అదనంగా సెంటర్ నుంచి ఫైనాన్షియల్ రిసోర్సెస్ సంపాదిస్తారని ఆశిస్తున్నాను ఎలక్ట్రిసిటీకి సంబంధించినంతవరకు తులసీదాసుగారు చెప్పారు గత పది ఏళ్ళబట్టి శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ఒక గ్రామాన్ని కూడ తీసుకోలేదు రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు, తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డు అని వీటిద్వారా కొంతవరకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ చేకూర్చుకున్నారు, మా రెండు జిల్లాలు వెనుకబడిన జిల్లాలు కోస్తా జిల్లాలు ఏవో బాగా ఉన్నాయని మాకు అన్యాయం జరిగింది ఈ విషయంలో సరైన శ్రద్ధ తీసుకొని విచారణ చేయవలసిందని మనవి చేసుకుంటున్నాను విశాఖపట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది యున్నది, శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా కాబట్టి అనేకమైన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కొంత డబ్బు యిస్తున్నారు కాబట్టి ఆ రెండు జిల్లాలకు సంబంధించి

థర్మల్ స్టేషన్ ఒకటి ఈ పంచవర్ష ప్రణాళికలో అయినా ఏర్పాటు చేయాలని తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను పరిశ్రమల విషయంలో ఒక సూచన చేయదలచు కొన్నాను హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యున్నది రెండు వేల టెలివిజన్ సెట్స్ చేస్తున్నాయి 20 వేల సెట్స్ డిమాండ్ యున్నది ప్రభుత్వంతో సంబంధించిన సంస్థను ఏర్పాటు చేస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు అన్నారు అటువంటి సంస్థ విశాఖపట్టణంలో ఏర్పాటు చేసి నట్లయితే స్కిల్ ఐ టి ఐ స్టూడెంట్స్‌కు ఉపాధి దొరుకుతుంది ఐ టి ఐ పాస్ అయిన స్టూడెంట్స్‌కు ఎక్కడికి పోయినాగాని 600 రూపాయలు వేతనం దొరకడానికి అవకాశం వున్నది కనుక ఒక్కొక్క అభ్యర్థిమీద రూ 7 500 లు ఇన్‌వెస్ట్ చేసినట్లయితే వారికి ఉద్యోగం దొరకడాని అవకాశం వున్నది కనుక 40 కోట్ల రూపాయలతో ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ స్టార్ట్ చేయాలి లేకపోయినట్లయితే యిందులో ప్రమాదం యున్నది కేరళ ప్రభుత్వం బొంబాయి ప్రభుత్వం కూడ స్టార్ట్ చేయాలని అంటున్నారు ఇమిడియేట్‌గా ఇంకో యూనిట్ కట్టుకున్నట్లయితే 20 వేల సెట్స్ డిమాండ్‌ను కొంతవరకు మీట్ కాగలము పారిశ్రామికంగా లాభం పొందే అవకాశం యున్నదని మనవి చేసుకుం టున్నాను. మా జిల్లాకు సంబంధించినంతవరకు ధరలు విపరీతంగా ఉన్నాయి 100 రూపాయలు కృష్ణా జిల్లాలో ధాన్యం బస్తా అమ్ముతున్నది అంటే ఆశ్చర్యకరం సివిల్ సప్లయీస్ క్రింద నాలుగు వేల టన్నులు యిస్తున్నారు చౌక డిపోల సంఖ్య పెంచి అదనంగా మాకు బియ్యాన్ని చౌక డిపోలద్వారా పంపిణీ చేయవలసిందని మనవి చేసుకుంటున్నాను

అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ యున్నది అది దండుగ దానిని ఎత్తి వేయాలని మనవి చేసుకుంటున్నాను విశాఖపట్టణం జిల్లాలో సీటి ఎద్దడి ఎంతవరకు పనిచేశారు ? ఇదివరకే ప్రభుత్వానికి తీని చెడ్డపేరు తీసుకువచ్చింది ఈ రోజున ప్రభుత్వంమీద ఏమాత్రం యింపార్టున్సేదు సరైన విచారణచేసి దానిని ఎత్తివేస్తే

12.50 p.m గౌరవం ఉంటుందని మనవిచేస్తున్నాను గత నాలుగేళ్ళబట్టి మాకు అక్కడ వరుసగా డ్రాట్‌కండిషన్స్ వున్నాయి కాబట్టి, భూగర్భ శాస్త్రజ్ఞులద్వారా జలాశయాలకు సంబం ధించి సర్వే చేయించినట్లతే దీనికి కొంతవరకు ప్రాముఖ్యత యిచ్చినట్లు అవుతుంది ఈ సలహాసుకూడా తీసుకోవలసినదిగా కోరుతున్నాను

ఇంక, ఆఖరి విషయం—విజయనగరం గురించి, ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖామంత్రిగారు సూత్రప్రాయంగా ఒప్పుకున్నారు కాబట్టి టోకెన్ గ్రాంటు

శ్రీ జె వెంగళరావు —మేము ఎప్పుడు ఒప్పుకున్నాం ఒప్పుకోలేదు

శ్రీ ఎ అప్పన్నదొర —బైఫర్‌కేషన్ యొక్క సభ ముందుకు వచ్చినప్పుడు అది సమంజసమేనని తమరుకూడా ఒప్పుకున్నారు

శ్రీ జె వెంగళరావు —సమంజసమేనన్నాంగాని, ఎక్కడ ఒప్పుకున్నాం?

శ్రీ ఎ అప్పన్నదొర —న్యాయమైనది ప్రభుత్వం చేయవలసిన ధర్మమని మనవిజేస్తున్నాను అందుచేత, తమరు ఆలోచించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను చౌక డిపోల విషయంలోకూడా మాకు ఎక్కువ చేయాలని కోరుతున్నాను

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) —అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశం సందర్భంలో కొన్ని విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని మీ ద్వారా మనవిజేస్తున్నాను

మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయిక రాష్ట్రం ఇప్పుడు వ్యవసాయదారుల పరిస్థితి చావనూ లేక బ్రతకనూ లేనివిధంగా వుంది అడుగడుగునా పెరిగే నిత్యవసర వస్తువుల ధరలు ప్రభుత్వం పెంచే ఎరువుల ధరలు, ఇవన్నీ యీ నాడు రెండింతలు మూడింతలు పెరిగాయి లూబ్రికేషన్ ఆయిల్ ధర, ఎలక్ట్రిసిటీ ధర, ఇతర అవసరమైన వస్తువుల ధరలన్నీ పెరిగిపోయి వ్యవసాయ వ్యవస్థ ఎలాంటి రూపము లేకుండా వున్నది ఆ పల్లెలలో ప్రభుత్వ దృష్టికి అందని స్థలాలలో వ్యవసాయదారులు ఎన్నో కష్టాలు పడుతున్నారు అందువలన, ప్రభుత్వం గనుక ఆ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే వ్యవసాయదారులు నామరూపాలు లేకుండా పోతారని మాత్రం నేను మనవిజేస్తున్నాను అట్లా నామరూపాలు లేని దినమేవస్తే, మనం యీ స్థానంలో వుండమని కూడా నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను ప్రభుత్వం క్వింటాల్ ధాన్యం ధర రు 65 అని నిర్ణయించింది ఇది ఏ పద్ధతిపైన నిర్ణయించారు? ఏ నిపుణుల అభిప్రాయం తీసుకుని, ఏ పద్ధతి మీద ఆలోచించి ఈ విధంగా నిర్ణయించారు? ఒక ఇండస్ట్రియలిస్టు తన ఇండస్ట్రి ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుయొక్క ధరను రామెటీరియల్, లేబర్ చార్జెస్, కమిషన్ ఇంటరెస్టు మొదలయినవన్నీ లెక్కలో వేసుకుని నిర్ణయించి దానికి ప్రభుత్వం ముద్ర వేయించుకుంటాడు మన వ్యవసాయదారునికి మాత్రం ఆ అదృష్టం లేదు ప్రభుత్వం ఆ దృష్టితో చూడడంలేదు ఇకనైనా ప్రభుత్వం వారికి న్యాయం చేయాలనుకుంటే అట్లాగే హరిజనులకు, పల్లెలలో వున్న యితర ప్రజానీకానికి ప్రభుత్వం సహాయం చేయదలచుకుంటే, ఆర్థికంగా ఏమి సహాయం చేసినా లాభంలేదా, వారివారి వృత్తులకు దోహదం చేయండి వారు ఉత్పత్తిచేస్తున్న వస్తువులకు న్యాయమైన. గిట్టుబాటైన ధర ఏర్పాటు చేయండి వారికి ఆ రూపంలో అన్యాయం జరుగకుండా చూస్తే న్యాయం చేసినట్లు అవుతుందని మనవిజేస్తున్నాను దీనికి సంబంధించి ప్రభుత్వానికి నేనొక సూచన చేయదలచుకున్నాను ప్రభుత్వమే ఒక ప్లాటు తీసుకుని ప్రభుత్వ పక్షాన వ్యవసాయం చేయించండి క్వింటాలుకు ఎంత ధర గిట్టుబాటు అవుతుందో అక్కడ పెట్టిన ఖర్చులు యితరత్రా అన్ని విషయాలూ దృష్టిలోకి తీసుకుని ధర నిర్ణయించండి ఆ ప్రకారం గనుక ప్రొక్యూర్ చేస్తే బాగుంటుంది ప్రస్తుతం గ్రామాలలో అమలుజరుగుతున్న లెవీ ప్రొక్యూర్‌మెంటు సిస్టమ్ సరిగాలేదు దానివలెనే డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కూడా సరిగాలేదు ప్రభుత్వం షావుకారును అండగా తీసుకుని వారి ద్వారా ప్రొక్యూర్‌మెంటు, డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నది, అట్లా చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయడమనేది జరగదు అందుకుగాను యీ కోఆపరేటివ్ వ్యవస్థను బలపరచి, చట్టంలో అవసరమైన విధంగా సవరించి, స్ట్రెంతెన్ చేస్తే

కొంతవరకు న్యాయం చేయడానికి అవకాశం వుంటుందని మనవిజేస్తున్నాను 1973 వ సంవత్సరంలో మద్రాసులో అగ్రికల్చరల్ ఎక్స్‌పర్ట్సు మీటింగు ఒకటి జరిగింది ఆ సమావేశంలో, మన రాష్ట్రంలో దీనికి సంబంధించి ఏర్పాటు చేయవలసిన వాటి గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది వాటిని అమలు జరపవలసిన అవసరమున్నదని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను దానికి సంబంధించి బడ్జెటులో ఏమీ ప్రొవిజన్ లేదు కారణం తెలియజేయవలసినదిగా కోరుతున్నాను అలాగే అగ్రికల్చర్‌కు సంబంధించి-యానిమల్ హజ్బెండ్రి, డెయిరీ వీటికి సంబంధించి ఒక డిప్లొమా కోర్సు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది

ఇంకొక విషయం ఫెర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి. మేలో రిలీజ్ అయిన దానికి పాత రేటు ప్రకారం యివ్వమని నిర్ణయం చేస్తున్నాం మేలో అని కాకుండా, కనీసం యీ లెవీ ప్రొక్యూర్‌మెంటు యీ రేట్సు మార్చేంతవరకు బిల్సుపై రేట్సు మార్చేంతవరకు ఏ విధముగానైనాసరే, సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్ తీసుకుని అయినాసరే ఫెర్టిలైజర్ అదే ధరకు యిప్పించినట్లయితే రైతుకు న్యాయం చేసినవారమవుతామని మనవిజేస్తున్నాము ఇంక, ఫారెస్టు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన విషయమొకటి వున్నది పల్లె ప్రాంతంలో మేకలు ఉంటాయి అవి రిజర్వు ఫారెస్టులో మేస్తూవుంటాయి గొర్రెలు, యితర పశువులకు ఏ విధంగానయితే బంచరాయి తీసుకుంటున్నామో, అదేవిధంగా మేకలకు సంబంధించికూడా తీసుకోవడం సముచితమని మనవిజేస్తున్నాను ఆ విధంగా చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది ప్రజలకు బాధ తొలగుతుంది కనుక ఆ యాక్టులో అవసరమైన అమెండుమెంటు తీసుకురావలసినదిగా కోరుతున్నాను అట్లాగే, ఎక్సయిజ్ విషయంలోకూడా వేలం వేస్తారు, కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది, అది దేనివలన వస్తున్నది? ఈతచెట్లవలన కాని వాటిని సక్రమంగా అభివృద్ధిచేసే విషయంలో మాత్రం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం లేదు వేలంలో కొంత ఎక్కువ భాగం హక్కు-మాలిఖానా రైతుకు సరియైన పద్ధతిలో యివ్వాలి అప్పుడు రైతు ఈతచెట్లను కాపాడుకునేందుకు అవకాశముంటుంది లేకపోతే, ఈతచెట్లు తగ్గిపోవడం, కల్తీసారా తయారుచేయడం ఎక్కువకావడం, ప్రజల ప్రాణాలు పోవడం యిదంతా జరుగుతుంది అప్పుడు గందరగోళపడి ప్రయోజనంలేదని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను

తరువాత, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్‌కు స్వామి. రాఘవేంద్రరావు గార్లు యిద్దరు డైరెక్టర్లుగా ఉన్నారు వారికి సబ్జెక్ట్సు డివైడ్ చేశారు అట్లా గాకుండా, రాష్ట్రంలోని పది జిల్లాలు ఒకరికి, పదకొండు జిల్లాలు మరొకరికి యిచ్చి చేయమంటే కొంతవరకు పని సవ్యంగా జరుగుతుందని మనవిజేస్తున్నాను

తరువాత, 1956 లో ఈనాం ఎబాలిషన్ యాక్టు వచ్చింది అది ఇప్పుడు ఇంప్లిమెంట్ చేయబోతున్నట్లు వింటున్నాం ఏమీ తీసుకోకుండా పట్టా యివ్వడం జరిగింది ఈ యీనాందార్లు వారిపైన కొంత రెమ్యూనరేషన్ తీసుకోడానికి

ప్రభుత్వం నిర్ణయం చేసినట్లుగా వుంది అందుకుగాను, యీనాము ఎబాలిషన్ యాక్టులో అవసరమైన సవరణలు చేయవలసినదిగా మనవిజేస్తూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ టి చిట్టినాయుడు (పాడేరు) — అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకు రాదలచుకున్నాను

ప్రస్తుతం ప్రభుత్వ పరిపాలనా విధానం ప్రకారంగా, దేశవ్యాప్తంగా ఐతేనేమి, రాష్ట్రవ్యాప్తంగా అయితేనేమి ముఖ్యంగా హరిజనులు గిరిజనులు వీరి అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేకమైన కొన్ని సదుపాయాలు కల్పించుటకు కృషి చేసే విధంగా పరిపాలనా విధానం జరుగుతున్నదనేది మనకందరకూ తెలిసినదే విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు అన్ని విధాలా వెనుకబడిన జిల్లాలని నేను 1 00 p.m ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు ఆ జిల్లాలలో మరీ వెనుకబడిన ప్రాంతం గిరిజన ప్రాంతమని ప్రభుత్వానికి తెలుసు విశాఖపట్టణం జిల్లాకు సంబంధించి గిరిజన ప్రాంతం విషయంలో అనేక లోపాలు జరుగుతున్నాయి ప్రభుత్వం హరిజనులకు, గిరిజనులకు ప్రత్యేకమైన స్కీముల ద్వారా, గ్రాంటుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను సంకల్పించుతున్నది కానీ అవి ప్రజలకు అందుబాటులో లేకుండాపోవడం జరుగుతోంది విశాఖపట్టణం జిల్లాలో 8 పంచాయతి సమితులు ఉన్నాయి ఇంతవరకూ మూడు పంచాయతీ సమితులకు మాత్రమే బస్ కన్వేయన్సు ఏర్పాటు చేశారు కనీసం సమితి హెడ్ క్వార్టర్సులో అయినా బస్సు సౌకర్యం— కమ్యూనికేషన్సు సరిగా లేవు ఈ మధ్య ఏడెనిమిది రోజుల క్రితమే ఇంకొక సమితికి బస్సు సౌకర్యం వచ్చింది ప్రస్తుత పరిస్థితి ఏమంటే— రెండు పంచాయతీ సమితులలోకి బస్సు రూట్సు కూడా వెళ్ళని పరిస్థితి ఉంది అభివృద్ధి కార్యక్రమాల కోసం యీ సమితుల ద్వారా వేలు లక్షల కొలదీ గ్రాంటులు శాంక్షను చేసి, ఖర్చు చేయడం జరుగుతోంది కానీ సరైన కమ్యూనికేషన్సు లేకపోవడం మూలంగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడడం జరుగుతోంది ప్రభుత్వం సరైన దృష్టితో గిరిజన ప్రాంతాలలో రహదారీ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను గిరిజన ప్రాంతమైన పాడేరులో ఆర్ అండ్ బి డివిజను ఉన్నది సిబ్బందికి ఖర్చు అవుతోంది కానీ పనులు చేయడానికి గ్రాంట్సు లేవు నేను మొన్న ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీరుగారితో మాట్లాడినప్పుడు ట్రైబల్ డెవలప్‌మెంటు తాలూక గ్రాంటు వస్తే తప్ప మీ ఏరియాలో పనులు చేయడానికి వీలులేదని వారు చెప్పారు నేను ట్రైబల్ వెల్ఫేరు డైరెక్టరుగారితో కూడా చెప్పడం జరిగింది గిరిజన ప్రాంతాలలో రహదారీ—రవాణా సౌకర్యాల కోసం ఎక్కువ గ్రాంట్లు కేటాయింపు చేసి ఆ సదుపాయం కలుగజేయాలని కోరుతున్నాను

గిరిజన ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన విషయమున్నది ప్లెయిన్సు, ఏజన్సీ ప్రాంతం అనే వ్యత్యాసం ఉన్నది మా గిరిజన ప్రాంతములో రెండు మూడు గడ్డలు ప్రవహిస్తున్నాయి తప్ప అంతకంటే వేరే ఏమీ ఆధారము లేదు.

కేవలం వర్షాధారం అందువల్ల గిరిజన ప్రాంతానికి సంబంధించినంతవరకు అక్కడ నీటి వాగులను పరిశీలించి నీటి వనరులను కాలవల ద్వారా కలిగించడానికి గాను ఒక యిన్వెస్టిగేషను డిపార్టుమెంటును పెట్టినట్లయితే తక్కువ ఖర్చులో ఎక్కువ ఫలితాన్ని పొందే అవకాశం ఉంటుంది ప్రభుత్వం వెంటనే గిరిజన ప్రాంతములో ప్రత్యేకంగా ఒక యిన్వెస్టిగేషను డిపార్టుమెంటును పెట్టినట్లయితే నీటి సదుపాయం ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది దానివల్ల వ్యవసాయం అభివృద్ధి అవుతుందని మనవిచేస్తున్నాను

గిరిజనులైనా, హరిజనులైనా—ఎవరికైనా ఆరోగ్యం చాలా ముఖ్యమైనది పాడేరు తాలూకా హెడ్ క్వార్టరు, సమితి హెడ్ క్వార్టరు అయినప్పటికీ కూడా—అక్కడ ఒక్క మెడికల్ డిస్పెన్సరీ తప్ప యింకేమీ లేదు మొత్తం ఏజన్సీ ప్రాంతంలో ఒక్క డిస్పెన్సరీ మాత్రమే ఉన్నదని చెప్పడానికి చింతిస్తున్నాను శ్రీ అన్సారీగారు హెల్తు వినిస్టరుగా వున్నప్పుడు వారికి చెప్పాము, స్వయంగా వారిని తీసుకువెళ్ళి ఒకటి రెండు సార్లు చూపించాము అయినా, ఇంతవరకూ ఏమీ అభివృద్ధి జరగలేదు ఈ విషయంలో కొంత అభివృద్ధి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

గిరిజన ప్రాంతం వారికి ఫారెస్టు డిపార్టుమెంటుతో ఎక్కువ పని ఉంటుంది ఫారెస్టు డిపార్టుమెంటులో రెగ్యులరు సెక్షను, సాయిల్ కన్సర్వేషను, ప్లాంటేషను అని రెండు మూడు సెక్షనులు ఉన్నాయి అందులోని ప్లాంటేషను సెక్షనువల్ల అక్కడి ప్రజలకు అనేక కష్టనష్టాలు కలుగుతున్నాయి దానివల్ల ప్రజలకు గానీ, ప్రభుత్వానికి గాని ఎటువంటి ఉపకారమూ, ఉపయోగమూ లేదు అక్కడ పోడు కట్టివేసను ఉన్నది ప్లాంటేషను ద్వారా అడవులను పెంపొందించాలని ప్రభుత్వ ఉద్దేశం వారికి గ్రాంటులు ఎక్కువగా ఉండడంవల్ల అక్కడ నాచురల్‌గా కొండలు, గుట్టలు వున్న చోట్లలో అడవిని నాశనం చేసి కొత్తగా ప్లాంటేషను వేయడానికి వేల లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారు దానివల్ల అక్కడి ప్రజలకు గానీ యీ ప్రభుత్వానికి గానీ ఉపయోగం లేదు ప్రజలకు పశువులను మేపుకోడానికి కూడా యిబ్బందిగా ఉన్నది ఈ ప్లాంటేషను శాఖవల్ల ఉపకారం లేకపోగా అపకారం మాత్రం జరుగుతోందని మనవిచేస్తున్నాను దీనికి నా సూచన ఏమంటే—రెగ్యులర్ ఫారెస్టు డిపార్టుమెంటు ద్వారా—క్రొత్తగా పోడు కట్టివేసను చేయకుండా—వున్న అడవులను కాపాడే విధంగా చేసి వాటిని పెంపొందింప చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

గిరిజన కార్పొరేషను ఉన్నది దానిని గురించి చెప్పాలంటే నాకే విచారంగా ఉన్నది అక్కడ పారిశ్రామికాభివృద్ధికి ఎక్కువ అవకాశం లేని విషయం ప్రభుత్వానికి తెలుసు అక్కడ ఫారెస్టు ప్రొడ్యూస్—చింతపండు, షికాయి, కొండ చీపురు, అడ్డ ఆకులు—ఉన్నాయి వీటి అమ్మకం విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది గత సీజనులో చింతపండు, యీ సీజనులో అడ్డ ఆకులు విషయంలో చాలా అన్యాయం జరిగింది చింతపండు 50 పైసలకూ, 75 పైసలకూ ఒక

కిలో చొప్పున వారి దగ్గర కొని దానికి 24 మైళ్ళ దూరంలో వున్న మాడుగుల, చోడవరం మున్నగు చోట్ల కిలో ఒకటిన్నరకూ, రెండు రూపాయలవరకూ అమ్మడం జరుగుతున్నది మేనేజింగు డైరెక్టరుగారితో మేము ఓరల్‌గా చెప్పడం జరిగింది వారు ఆ ఎక్స్‌పెండిచరు, యీ ఎక్స్‌పెండిచరు అని చెప్పడం జరుగుతోంది తప్ప అర్థ రూపాయికి కొని రూపాయిన్నరకు అమ్ముతోంటే ఏమి చెప్పాలి? ఈ సీజనులో అడ్డాకుల ధర కె జి 25 పైసలు, 30 పైసలకంటే ఎక్కువ లేదు అవే అడ్డాంకులను ప్లెయిన్స్ ఏరియాలో రూపాయి, రూపాయి ముప్పావలా అమ్ము 1 10 p m
తున్నారు అక్కడ ఉండే గిరిజనులకు ఏమీ ఉపయోగము ఉండడంలేదు అక్కడ ప్రజలందరూ చాలా గోలపెడుతున్నారు గిరిజన ప్రజలకు ఉపకారంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ మొనాపలీని పెట్టారు అక్కడ ఉండే కార్పొరేషను ఉద్యోగులు ఇట్లా చేస్తున్నారో, లేక ఇది పాలసీ మాటరో తెలియదు కాని అక్కడ ప్రజలకు సక్రమంగా ఉపయోగపడడం లేదు ఈ మొనాపలీని రద్దు చేసి పబ్లిక్ మార్కెటులో అమ్ముకుంటే చాలా డబ్బు వస్తుందనే అపోహ అక్కడ ప్రజలలో ఉంది ప్రభుత్వం దీనిని సాధ్యమైనంత త్వరలో పరిశీలించి వారికి ఎక్కువ రేట్లు వచ్చేటట్లు చేయాలి అధికారులకు అప్పగించినట్లయితే వారి ఇష్టం వచ్చిన రేట్లు పెడుతున్నారు సీజనల్‌గా ఏఏ రేట్లు ఇస్తే బాగుంటుందనేది నిర్ణయించడానికి స్థానికంగా ఉండే అనధికారులతో కూడిన ఒక కమిటీని వేసినట్లయితే బాగుంటుందని వారు నిర్ణయించిన రేట్ల ప్రకారం ఇస్తే న్యాయం చేకూరుతుందని నమ్మకం అక్కడ వారికి నాకూ ఉంది మా విశాఖ పట్టణం జిల్లాలో 25 పంచాయతీ సమితులున్నాయి. పాడేరు ఒకటే ఏజెన్సీ ఏరియాకు చెందిన సమితి, మిగతావి ప్లెయిన్స్‌లో ఉన్నాయి మా ప్రాంతం చాలా వెనుక బడినది మమ్మల్ని నెగ్లెక్టు చేస్తున్నారు ఈ సంవత్సరం ప్లెయిన్స్‌లో ఉండే సమితులలో డ్రౌట్ ఏరియాల క్రింద చాలా కార్యక్రమాలు చేసారు మా ట్రైబల్ ఏరియాను డ్రౌట్ ఏరియాలో చేర్చలేదు మొన్న వేసవిలో మాకు మంచి నీళ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది వెంటనే ఆర్ డి వోకు కలెక్టరుకు చెప్పడం జరిగింది వారు గ్రాంట్లు లేవని అన్నారు నీటిసదుపాయం కూడా చేయలేని పరిస్థితి ఏర్పడింది వెనుకబడిన ప్రాంతాలయినా గిరిజనప్రాంతాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని జిల్లా అధికారులకు ప్రత్యేకమైన ఆదేశాలు ఇచ్చి వారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను మా గిరిజన ప్రాంతాలలో కొన్ని సంవత్సరాల క్రితం అక్కడకు వచ్చి వ్యాపారం చేసుకుంటూ అక్కడ ఉండిన నాన్ ట్రైబల్స్ ఉన్నారు చట్టం ప్రకారంగా వారు చేసుకుంటున్న భూములను తీసుకుని తిరిగి గిరిజనులకు అప్పగించడం జరిగింది దానితో గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య ఉండే నమ్మకాలు చెడిపోయాయి వ్యవసాయానికి కావలసిన ఋణ సౌకర్యాలు వారికి లభించడంలేదు, అక్కడ ప్రజలకు ఏదో విధంగా సహాయం అందే అవకాశం ప్రభుత్వం చూడాలి పాడేరులో యూనియన్ బ్యాంకు పెట్టారు దానివల్ల ఏ విధమైన సౌకర్యం ప్రజలకు కలగడంలేదు వ్యవసాయానికి సీజన్‌లో ఏదోరూపేణా వారికి సౌకర్యం కలిగించవలసి ఉంది మేము చెప్పుకున్నా వినిపించుకోని పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం నుంచి మాకు సహకారం రావడం లేదు

శ్రీ పి శ్రీరామమూర్తి (నాగరికటకం) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బడ్జెటును ప్రవేశపెడుతూ చేసిన ఉపన్యాసంపై కొన్ని విషయాలు తమ ద్వారా వారి దృష్టికి తీసుకురాదలచున్నాను కెంద్రప్రభుత్వం నుంచి రూ 100 కోట్ల వరకు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం వస్తాయని ప్రజలు ఆశించారు కాని ఈ సంవత్సరం 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రిగారి కృషివల్ల వచ్చినందుకు వారిని అభినంది స్తున్నాను ప్లానింగ్ కమిషను వారి ఆదేశంపై ఈ డబ్బును 5 3 2 నిష్పత్తిలో ఖర్చు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు మన రాష్ట్రంలో మూడు అభివృద్ధి బోర్డులను స్థాపించారు డ్రౌట్ ప్రోన్ ఏరియాలు, కంటిన్యుయస్‌గా డ్రౌట్ ఉండేవి వెనుకబడిన ప్రాంతాలు మనకు ఉన్నాయి ఆ ప్రాతిపదికపై ఈ డబ్బును ఖర్చుచేస్తే బాగుంటుంది కాని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పిన నిష్పత్తి ప్రకారం ఖర్చు చేస్తే బాగుండదని మనవిచేస్తున్నాను

శ్రీ జె వెంగళరావు —ఆ ప్రాతిపదిక మీద అయితే మీకే నష్టం వస్తుంది

శ్రీ పి శ్రీరామమూర్తి —వారు సూచించిన ప్రకారం, మిగులు నిధుల కేటాయింపులో తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు రూ 3 2 కోట్లు, రాయలసీమకు 1 38 కోట్లు ఇస్తూ కోస్తా జిల్లాలకు 6 లక్షలు మాత్రమే ఇచ్చారు డెవలప్‌మెంట్ బోర్డుల ద్వారా ముఖ్యమంత్రిగారికి అన్ని విషయాలు తెలుసును, కాబట్టి పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను. లెవీ విషయంలో 6 లక్షల టన్నుల స్థానే 7 లక్షల టన్నులు సేకరించగలగడం సంతోషించవలసిన విషయమే రూ 100 లకు వచ్చే బస్తా ఎఫ్ సి.ఐ ద్వారా వచ్చేసరికి రూ 140-150 లు అవుతున్నది రైతుకు ఇచ్చే డబ్బు కంటె ప్రజలకు సబ్సిడైజ్డు రేట్లలో కాకుండా ముతక బియ్యం కూడా రూ 145 ల వరకు అమ్మవలసి వస్తున్నది ఇంత తేడాను మనమే ఎంకరేజి చేస్తున్నాం అనే పరిస్థితి ఉంది ప్రభుత్వం మరొక రకంగా చేసి ఎఫ్ సి ఐని తప్పించినట్లయితే ఇంత ధర ఉండదని అనుకుంటున్నాను. జనవరిలో నైనా డిసెంబరులోనైనా లెవీ చేసినప్పుడు ఒకే రేటు ఇస్తున్నాం ఎఫ్ సి ఐ గొడౌన్స్‌లో ఉండడంవల్ల బస్తా ఒక్కింటికి రూ 10 లు అధికంగా ఇస్తున్నాం ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు పరిశీలించి డైరక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను చౌక ధరల దుకాణాలకు గత రెండు మాసాలుగా మా జిల్లాలో నెలకు 1000 టన్నులు ఇస్తున్నారు ఇందులో హరిజనులకు గిరిజనులకు ఎన్ జి వోలకు ఇస్తున్నారు తప్ప మిగతా ప్రజలకు అందడం లేదు ఇచ్చేది చాలడం లేదు. కలెక్టరు గారిని అడిగితే స్టాకు తక్కువ వస్తున్నది అంటున్నారు 20 లక్షల జనాభా ఉన్న జిల్లా, అక్కడ భూస్వాములు తక్కువ అంతా కూలి ప్రజానీకం, వ్యవసాయం పై ఆధారపడిన వారు ఈ మధ్య జిల్లా కలెక్టరుగారు పేపరులో కూడా ప్రకటన చేసారు శ్రీకాకుళం జిల్లాలో మగ వారికంటె ఆడవారు ఎక్కువగా ఉన్నారని అందుకు కారణం ఏమిటంటే మగ వారు చాలా మంది తిండి గింజలు లేక ఇబ్బందులు పడలేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడమే కారణం ఆ జిల్లాకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో చేపట్టాలని కోరుతున్నాను విద్యుచ్ఛక్తి విషయం తీసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా ఒక్క గ్రామానికి కూడా పవర్ ఇవ్వలేదు

వాలంటర్ లోన్ కడితే ఇస్తాం అంటున్నారు గ్రామాలలో వర్షాధారం ఉన్న చోట
పంప్ సెట్స్ పెట్టుకుందాం అనుకున్నా వాలంటరీ లోన్ అంటున్నారు రూ 30_40
వేలు కట్టాలంటే గ్రామ పంచాయతీలు కట్టే పరిస్థితిలో లేవు బ్యాంకుకు గారంటీ
ఇచ్చి పంచాయతీ నుంచి ప్రజలనుంచి వడ్డీ తీసుకుని ఎలక్ట్రిఫై చేస్తే బాగుంటుంది.
దీనిని పరిశీలించాలని కోరుతున్నాను ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న
ప్రాజెక్టు వంశధారా ప్రాజెక్టు ఐదు లక్షల ఎకరాలు సాగుకు వచ్చే ప్రాజెక్టు
1969 లో ప్రారంభమై ఇప్పుడు 1974 లోనికి వచ్చినప్పటికి మూడున్నర కోట్లు
మాత్రమే దానిపై ఖర్చు చేసారు మొదటి ఫేజ్ రూ 10 కోట్లు అయితే రెండవ
ఫేజ్ కూడా 10 కోట్లు ఉంది ఈ పంచవర్ష ప్రణాళికలో తప్పకుండా పూర్తి
చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు అందుకు వారికి ధన్యవాదాలు
చెబుతున్నాను వారిచేతులతోనే కుడి కాలువ రిజర్వాయరు గురించి కూడా ఇన్వెస్టి
గేషన్ చేయించాలని కోరుతున్నాను ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు
ఓపెన్ హెడ్ ఛానెల్స్ వల్ల ప్రక్క గ్రామాలకు నష్టం కలుగుతున్నది మేము
ఇంజనీర్లకు రిప్రెజెంట్ చేసినప్పుడు మా వద్ద గ్రాంటు లెదు ఫ్లడ్ బాంక్‌కు
అవకాశం లేదని చెబుతున్నారు ఇరిగేషన్ విషయంలో ఈ ప్రాజెక్టు ఆశించినంత 1-20 p m
వేగంగా రావడంలేదని లిఫ్టు యిరిగేషన్ ప్రాపోజల్సు జరిగినవి ఉదాహరణకు
1972 లో కోఆపరేషన్ ద్వారా స్మాల్ ఫార్మర్స్ శ్రీకాకుళం తాలూకా గజ్జెలగడ్డ
లిఫ్టు యిరిగేషన్ స్కీముకి రూ 12 లక్షలు గాను 6 లక్షలు లోను యిస్తే 6 లక్షలు
కంట్రిబ్యూటుచేశారు 1048 రైతులు 1400 ఎకరాలు సాగు చేస్తున్నారు,
సన్నకారు రైతులు కాని కొన్ని రాజకీయ ప్రమేయాలవల్ల ఆ స్కీమును
యింప్లిమెంటు చేయకుండా రెపేరియన్ రైట్సు అంటూ 1972 లో శాంక్షను
అయినది 1974 వరకు కూడా ప్రస్తాపన తీసుకుని రావడం లేదు దీనిని
సద్వినియోగం చేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద ఉంది దీని గురించి
శ్రద్ధ తీసుకోవాలి వాటరు వర్క్సు గురించి 1961 లో సంజీవయ్యగారు ఫౌండేషన్
స్టోను వేశారు తరువాత పి వి నరసింహారావు గారి హయాంలో పంచాయత్‌రాజ్
మంత్రి హయగ్రీవాచారిగారు కూడ ఫౌండేషన్ స్టోను వేయడం జరిగింది
కాలయాపన జరగడంవల్ల 6 లక్షల స్కీము 18 లక్షలకు వచ్చింది ఎల్ ఐ సి
వారు 50 శాతము గవర్నమెంటు కంట్రిబ్యూషను 25 శాతము, రైతుల
కంట్రిబ్యూషను 25 శాతము కావాలంటున్నారు చిన్న గ్రామాల రైతులు
కంట్రిబ్యూషను యిచ్చే స్థితిలో లేరు అందుచేత మొత్తం అంతా లోను శాంక్షను
చేయించి ప్రొటెక్టెడు వాటర్ యివ్వవలసినదిగా మనవిచేస్తున్నాను శ్రీకాకుళం
డివిజను స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్నది ఇంతవరకు అది పర్మనెంటు
కాలేదు ప్రతిసంవత్సరం గవర్నమెంటు శాంక్షను చేస్తున్నది ఇంతవరకు
పర్మనెంటు కాకపోవడం శోచనీయం ముఖ్యమంత్రిగారిని ఆ డివిజనును పర్మనెంటు
చేయవలసినదిగా కోరుతున్నాను ఆంధ్రరాష్ట్రంలో ఎడ్యుకేషను విషయంలో
జూనియరు కాలేజీలు ఎక్కువగా స్థాపించడం జరిగింది. ఏ సబ్‌జెక్టుకు కూడా
లెక్చరర్సు లేక వేకెన్సీలున్నాయి. లెక్చరర్సు జీతాలను కూడా స్టూడెంట్సునుండి

డొనేషన్ల రూపంలో వసూలు చేస్తున్నారు దానిగురించి హెరాస్ చేస్తున్నారు ఇది మంచిది కాదు ముఖ్యమంత్రిగారు గ్రాంట్సు ఇచ్చి లెక్చరర్సును ప్రతి సబ్జెక్టుకు నియామకం చేసి డొనేషన్ల పద్ధతిని విరమించాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను

* Sri G V Anjaneya Sarma (Sathenapalli) —Sir, while supporting the Budget I would like to bring to notice of the Government certain matters I represent a constituency which has been characterised by the State Government as backward and our minimum needs have been brought to the notice of the government for the last twenty years and no need has been met so for Those needs are mor provision for water supply for the two major panchayats in my constituency-Sattenapalli and Phirangipuram and upgrading of the hospital at Sathenapalli There is only one hospital in Sattenapalli which serves the entire taluk which has a big population and the strength is only 8, which is unheard of Every taluk headquarters hospital will be equipped with atleast 25 beds or 30 and this minimum need of raising it to 25 o 30 is being repeatedly requested for but no action has been taken so for It is a busy centre and there is no R T C Bus depot The passengers and the public are suffering a lot and we have been requesting for it There was some proposal sometime back and nothing has been done till to day A small bus depot, a tolerable hospital and proper water supply-these are the needs of the constituency I would request the Hon Chief Minister to take some special interest in the matter and see that these minimum needs are met

Then Sir, about the general aspect of the situation I feel that the future of the democracy or the political party to which I belong depends upon two issues in the State i e , food and provision of house sites to the houseless people Apart from all other things, these two are the major issues None can deny that complete anarchy prevails on the food front There is no use of denying it. Inspite of all the good intentions of the Government, the administrative mechinery, more often works at cross-purposes and whatever policies the Government has decided to implement, it is very difficult to get them implemented with the present administrative structure, constituted as it is For example, in my district the target for food levy seems to have been for the season 45,000 tonnes and till now it has been recorded that 1,5000 tonnes has been recovered In the month of January-February or March this paddy levy should have been collected Now, not even 35% or 40% has been collected and how are they going to fill up the gap? I will tell you a big story, Sir The officials are going to the ryots, that too small ryots and demanding because you have not given the levy at the time, you pay the difference in prices as it existed So, they are collecting cash instead of paddy and what is being done with the cash and how it is being apportioned is a matter beyond my information I request the Chief Minister to make a note of this and find out why this kind of strange procedure is being followed

(Sri M Yellappa in the Chair)

Then Sir, I have received a report from the village officers of my taluk that they are just unable to perform their functions because the law and order machinery is not able to give them protection while performing their duties officially enjoined upon them That is, if they report that such and such paddy is with such and such a person that ryot will beat them and there is no protection from the police The position appears to be like that They have sent a resolution They have sent a telegram also and I think the Hon Chief Minister has received the telegram I wish that he will institute an immediate enquiry and do the needful in the matter

Then Sir regarding food, what I would like to suggest to the Chief Minister is that in such matter generation of popular enthusiasm and provision for popular participation in the distribution machinery is absolutely essential Mere bureaucracy will not be able to make a dynamic change For that the constitution of Food Committees on either statutory or semi-statutory basis throughout the State village wise may help the situation to some extent and the officials also would be kept in check and there will be checks and cross-checks Probably this method should be seriously thought of by the Government

Nationalisation of rice milling industry will put an end to all these things Ofcourse it is a policy matter Whether it is possible or feasible, this matter should be decided by the Government But that is also a step that could be contemplated

Regarding house-sites, Sir, I feel that this procedure of acquisition of land Requisition Act and subsequent grant to these people will take a minimum period of two years to dispose of a single application That is an erratic method and we need not follow all those procedures From the budget I find that the Government is really contemplating a high degree of crash programme for the provision of house-sites to the houseless people I am glad about it But with all the good intentions, and with all the determination the Government possesses, it will not be able to bring about any result unless this procedure is changed So, it is absolutely essential that the Chief Minister should go into this question and change the procedure As soon as an application is received and land is identified and the consent of the land-holder is obtained, immediately the houseless people should be put in possession of the site and then the legal details and the question of compensation settled The quantum of payment of compensation can be gone into later on On the spot when an applition comes and land is identified and the land owners consent is obtained, immediate action has to be taken

The provision for Labour in the Budget is very meagre The importance of Industrial relations are not adequately recognised even today Normally, that was charactorised as Miscellaneous 36 departments in the Secretariat Division and even today, the same system is going on There is enough of Labour legislation But there is no

machinery to implement The implementation part is most important and there is no machinery to implement The revenue machinery is totally unconcerned The police machinery also is unconcerned The Awards of Labour Courts were not implemented There is no machinery There is no staff Therefore, I request the hon Chief Minister to make a liberal allotment to the Labour Department so that it may be strengthened and and the Labour laws are implemented very well With these few words, I will take leave, Sir

Mr Chairman —The House stands adjourned till 8 30 a m tomorrow

1 33 p m The House then adjourned at 1 33 p m to meet again at 8 30 a m Tuesday, the 25th June, 1974